జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | సోమవారం 26 జనవరి 2026 | సంపుటి: 18 | సంచిక: 321 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , పుష్య మాసము , ఉత్తరాయణము , హేమంత ఋతువు , సూర్యోదయం : 06:44 AM , సూర్యాస్తమయం : 06:15 PM. దిన ఆనందాది యోగము : శుభ యోగము, ఫలితము: కార్య జయము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## అమెరికా ప్రకటనలో వాస్తవికత లేదు

### డబ్ల్యూహెచ్ఓ డైరెక్టర్ జనరల్ టెడ్రోస్

ప్రపంచ ఆరోగ్య సంస్థ నుంచి అమెరికా నిష్క్రమణపై డబ్ల్యూహెచ్ఓ డైరెక్టర్ జనరల్ టెడ్రోస్ అధనోమ్ ఘెబ్రెయెసస్ కీలక ప్రకటన చేశారు. తమ సంస్థ నుంచి వైదొలగడానికి

మిగతా1 2లో..

## ఇరాన్‌పై యుద్ధ మేఘాలు..

### భారీ దాడికి రెడీ అవుతున్న అమెరికా

అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌కి ఒక అలవాటు ఉంది. ఆయన ప్రతీ క్షణం మీడియా అటెన్షన్ కోరుకుంటారు. మీడియాలో కనిపించకపోతే ఆయన భరించలేరు. అలా జరగాలంటే ఏం చెయ్యాలి.. రోజూ ఏదో ఒక రచ్చ చెయ్యాలి. అందుకోసం రకరకాల టారిఫ్‌లు వెయ్యాలి,

మిగతా 2లో..

# విరిసిన పద్మాలు

- ధర్మేంద్రకు పద్మవిభూషణ్, మమ్ముట్టికి పద్మభూషణ్
- మురళీమోహన్, రాజేంద్ర ప్రసాద్‌లకు పద్మశ్రీ
- పద్మ పురస్కారాలను ప్రకటించిన కేంద్రం..
- ఐదుగురిని వరించిన పద్మవిభూషణ్
- 45 మందికి పద్మశ్రీ, తెలంగాణ నుంచి ఇద్దరికి..!



కేంద్ర ప్రభుత్వం 2026 సంవత్సరానికి గాను ప్రతిష్ఠాత్మక పద్మ పురస్కారాలను ప్రకటించింది. ఈ ఏడాది సినీ రంగానికి చెందిన ఇద్దరు దిగ్గజ నటులకు అరుదైన గౌరవం దక్కింది. దివంగత బాలీవుడ్ నటుడు ధర్మేంద్రకు దేశ రెండో అత్యున్నత పౌర పురస్కారమైన పద్మ విభూషణ్ (మరణానంతరం) లభించగా, మలయాళ సూపర్ స్టార్ మమ్ముట్టి పద్మ భూషణ్‌కు ఎంపికయ్యారు. వివిధ రంగాల్లో విశేష సేవలు అందించిన ప్రముఖులను గౌరవిస్తూ కేంద్రం ఈ జాబితాను విడుదల చేసింది.

బాలీవుడ్ దిగ్గజ నటుడు ధర్మేంద్ర, కేరళ మాజీ సీఎం అచ్యుతానందన్‌కు మరణానంతరం పద్మవిభూషణ్ ప్రకటించింది. కేరళకే చెందిన కె.టి.థామస్, సాహితీవేత్త పి.నారాయణన్‌కు కూడా పద్మవిభూషణ్ ఇవ్వనున్నట్లు వెల్లడించింది. కళల విభాగంలో ఉత్తరప్రదేశ్‌కు ఎన్.రాజాంకు పద్మవిభూషణ్ ప్రకటించింది. 77వ గణతంత్ర దినోత్సవం వేళ కేంద్రం పద్మ పురస్కారాలను ప్రకటించింది. వివిధ రంగాల్లో విశేష సేవలు అందించిన 45 మంది ప్రముఖులకు పద్మశ్రీ అవార్డులు ప్రకటించింది. వీరిలో తెలంగాణకు చెందిన మామిడి రామరెడ్డికి పద్మశ్రీ అవార్డు వరించింది. పాడి, పశుసంవర్ధక విభాగాల్లో మామిడి రామరెడ్డి చేసిన సేవలను గుర్తిస్తూ ఈ పురస్కారం ప్రకటించింది. ఇక తమిళనాడుకు చెందిన నటేశన్, హైదరాబాద్‌లోని సీసీఎంబీలో పని చేస్తున్న డాక్టర్ కుమారస్వామి తంగరాజ్‌కు జన్యు సంబంధ పరిశోధనలకు గాను పద్మశ్రీ అవార్డు వరించింది.ఈ ఏడాది పద్మ అవార్డులు దేశం నలుమూలల ఉన్న వెనుకబడిన వర్గాలు, దళిత సముదాయాలు, ఆదివాసీ గిరిజన తెగలు, వసతులు లేని ప్రాంతాల వారికి ప్రకటించారు. దివ్యాంగులు,

మిగతా 2లో..

## దేశ సర్వతోముఖాభివృద్ధికి నారీమణుల తోడ్పాటు

- ప్రతి రంగంలోనూ మహిళలు తమదైన ముద్ర
- పంచాయతీ రాజ్ సంస్థల్లో 46 శాతంతో ముందుకు
- రాజ్యాంగమే జాతీయ స్ఫూర్తి, దేశ ఐక్యతకు పునాది
- భారత రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము కీలక వ్యాఖ్యలు
- 77వ రిపబ్లిక్ డే వేళ జాతినుద్దేశించి ప్రసంగం




రాజ్యాంగ నిర్మాతలు రాజ్యాంగ నిబంధనల ద్వారా జాతీయ స్ఫూర్తికి, దేశ ఐక్యతకు బలమైన పునాదిని వేశారని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము తెలిపారు. దేశ ప్రజలమైన మనం స్వదేశంలో, విదేశాల్లో గణతంత్ర దినోత్సవాన్ని ఉత్సాహంగా జరుపుకోబోతున్నామని స్పష్టం చేశారు. సోమవారం దేశం 77వ గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకోనున్న నేపథ్యంలో ద్రౌపదీ ముర్ము ఆదివారం జాతినుద్దేశించి

మిగతా 2లో..

## ఓటర్లు ప్రజాస్వామ్యానికి ఆత్మ

- యువ ఓటర్లను ప్రోత్సహించాలి
- అతిపెద్ద స్టార్టప్ వ్యవస్థగా భారత్
- మన్‌కీ బాత్ లో ప్రధాని మోదీ

జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా జనవరి 25 కూడా చాలా ముఖ్యమైన రోజు అని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఓటర్లు ప్రజాస్వామ్యానికి ఆత్మ లాంటివారు. ఒక యువకుడు మొదటిసారి ఓటరుగా మారినప్పుడల్లా, మొత్తం పొరుగు ప్రాంతం, గ్రామం లేదా

మిగతా 12లో..

## నైనీ సమస్యను పరిష్కరిస్తాం

### సింగరేణి ప్రయోజనాల కోసం పని చేస్తా

### కేంద్ర బొగ్గు, గనుల శాఖమంత్రి కిషన్‌రెడ్డి

రాజకీయాలను పక్కన పెట్టి నైనీ విషయంలో సింగరేణి ప్రయోజనాల కోసం పని చేస్తామని కేంద్ర బొగ్గు, గనుల శాఖమంత్రి కిషన్‌రెడ్డి చెప్పారు. నైనీ టెండర్లకు సంబంధించి ఇప్పటికే దర్యాప్తు కమిటీ వేయగా.. ఢిల్లీకి వెళ్లిన అనంతరం ఆ నివేదికను పరిశీలిస్తామన్నారు. ఆదివారం ఆయన కొత్తగూడెం కోల్‌బెల్ట్‌లో పర్యటించారు. రుద్రంపూర్‌లోని పీవీకే–5 ఇంక్లైన్ గనిని సందర్శించి కార్మికులతో మాట్లాడారు. కొత్తగూడెంలోని సింగరేణి ఇల్లెందు అతిథి గృహంలో కార్మిక సంఘాల

మిగతా 12లో..

## సాక్షాత్తు దొంగే రేవంత్ రెడ్డి

- సింగరేణి కుంభకోణం సూత్రధారి రేవంత్ రెడ్డి
- ఈ కుంభకోణంలో ఆయన అల్లుడు పాత్రధారి
- భట్టి విక్రమార్క మసిపూసి మారేడు కాయ చేశారు
- ఓబీ కాంట్రాక్టులకు ముడిపెట్టడం హాస్యాస్పదం
- ఇది ముమ్మాటికి ప్రజలను తప్పుదోవ పట్టించడమే
- మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్ర విమర్శలు




'సింగరేణి కుంభకోణం సూత్రధారి రేవంత్ రెడ్డి.. పాత్రధారి ఆయన బావమరిది సృజన్ రెడ్డి. సాక్షాత్తు దొంగే రేవంత్ రెడ్డి అయినప్పుడు ఇక ఆయనతో మాట్లాడితే న్యాయం జరుగుతుందా?' అని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి హరీశ్ రావు ప్రశ్నించారు. 'భట్టి విక్రమార్క ప్రెస్‌మీట్ ఉల్టా చోర్ కొత్వాల్ కో డాంటే అనే సామెతను తలపించింది.

మిగతా 12లో..



## నాంపల్లి అగ్నిప్రమాదంలో ఐదుగురు మృతి

- 22 గంటలపాటు శ్రమించిన రెస్క్యూ బృందాలు
- భవనంలో చిక్కుకున్న ఐదు మృతదేహాల వెలికితీత

నాంపల్లిలోని ఫర్నిచర్ దుకాణంలో జరిగిన అగ్నిప్రమాద ఘటనలో సహాయక చర్యలు కొలిక్కి వచ్చాయి. సుమారు 22 గంటల పాటు శ్రమించి భవనంలో చిక్కుకున్న ఐదు మృతదేహాలను రెస్క్యూ బృందాలు వెలికితీశాయి. చిన్నారులు ప్రణీత్, అఖిల్‌తో పాటు బీబీ, ఇంతియాజ్, హబీబ్ మృతదేహాలను ఉస్మానియా ఆస్పత్రి

మిగతా 12లో..

## జన సంద్రమైన మేడారం

### గిరిజన జాతరకు పోటెత్తిన భక్తులు

మేడారం మహాజాతరకు భక్తుల రద్దీ కొనసాగుతోంది. ఈ నెల 28 నుంచి జాతర ఘనంగా ప్రారంభం అవుతుండటంతో గద్దెలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. ఆదివారం కావడంతో ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం సమ్మక్క–సారలమ్మ జాతరకు లక్షలాది మంది భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుంటున్నారు. తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా పక్క రాష్ట్రాల నుంచి ఆర్టీసీ బస్సులు, ప్రైవేట్ వాహనాల్లో భక్తులు భారీగా తరలి వస్తున్నారు.

మిగతా 12లో..





# సంపాదకీయం

## అతిపెద్ద గిరిజన పండుగ

భారతదేశ పురాణేతిహాసాల్లో విగ్రహాలు, దేవుళ్లు, పూజలు కూడా అంతా నమ్మకం, విశ్వాసం, భక్తిపైనే ఆధారపడి ఉన్నాయి. అందుకే చెట్టు, పుట్టా, గాలీ,నీరు, రాయిరప్పా అన్నీ మనకు దైవాలే. మనకు మేలుచేస్తున్న ప్రకృతిని దైవంగా కొలవడం ఒక్క భారతీయ సంస్కృతిలోనే చూస్తున్నాం. నమ్మకంతో పూజించడం మన ఆచారం. అది దేవత కావచ్చు..మైసమ్మ, మారెమ్మ ఇలా ఏ రూపంలో అయినా గ్రామదేవతనలు కొలవడం ఆచారంగా వస్తోంది. అలాంటి ఓ అద్భుతమైన ఆచారంతో కోట్లాదిమంది ఆరాధ్యదైవాలుగా వెలిసిన వారే సమ్మక్క- సారలమ్మలు. సామాన్యమైన గిరిజన కుటుంబానికి చెందిన వీరు అసామాన్యంగా భక్తులు మనస్సులో నిలిచిపోయారు. కేవలం గిరిజనుల నమ్మకం ఇప్పుడు సమస్త జనజాతికి నమ్మకంగా, ఆరాధ్యంగా ఆ దేవతలు వెలిశారు. రెండేళ్లకోమారు జరిగే మేడారాం గిరిజన జాతర చూస్తే..ఆ అమ్మలు జనహృదయంలో ఎంతగా గూడుకట్టుకున్నారో చెప్పలేం. ఇదంతా అమ్మల మీద ఉన్న గౌరవం కావచ్చు..నమ్మకం కావచ్చు.. విశ్వాసం కావచ్చు...కొలిచి మొక్కిన వారికి కొండంత వేల్పులుగా వారు నిలిచి పోయారు. గుడిలేదు.. గంటలు లేవు...కట్టుబాట్లు లేవు..పూజలు, ఆరాధనలు,,హారతులు వంటివి ఏవీ లేకుండా నేరుగా అమ్మలను తలచుకుని మొకకకుని రావడం అన్న ఆధ్యాతిక జాతర బహుశా ప్రపంచంలో ఎక్కడా కానరాదు. ప్రపంచం లోనే అతిపెద్ద గిరిజన జాతర అయిన మేడారం సమ్మక్క-సారక్క జాతర ప్రారంభం కాబోతున్నది. ప్రారంభానికి ముందే వేలాదిగా భక్తులు తరలివచ్చి గద్దెల వద్ద మొక్కులు తీర్చుకుంటున్నారు. మేడారం అంటే గొప్ప జాతర .. రెండేళ్ల కొకసారి వన దేవతలు భక్తులకు దర్శనమిచ్చి ఆశీర్వదిస్తారు. ఇది కేవలం జాతర మాత్రమే కాదు.. ప్రపంచంలోనే అతిపెద్ద గిరిజన పండుగగా ప్రసిద్దికెక్కింది. జాతర వచ్చిదంటే తెలుగు రాష్ట్రాలతో పాటు.. భారతదేశం.. ప్రపంచవ్యాప్తంగా భక్తులు మేడారంలో సమ్మక్క సారలమ్మ అమ్మవార్లను దర్శించుకుంటారు. కుంభమేళా తర్వాత కోట్ల సంఖ్యలో భక్తులను ఆకర్షించే అతిపెద్ద ఉత్సవంగా నిలిచింది. నాలుగు రోజుల జాతరలో పాల్గొనేందుకు ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివస్తారు. ఈ ఏడాది జనవరి 28వ తేదీ నుంచి 31వ తేదీ వరకు నాలుగు రోజులపాటు అంగరంగ వైభవంగా జాతర నిర్వహించేందుకు ప్రభుత్వం అన్ని రకాల ఏర్పాట్లు చేసింది. ఈ ఏడాది గద్దెలను అభివృద్ధి చేశారు. జాతరకు నెల ముందు నుంచే లక్షలాది మంది మేడారానికి పోటెత్తారు. నిజానికి వనదేవతలైన సమ్మక్క, సారలమ్మ తల్లి-కూతుర్లు... తెలంగాణ ప్రాంతాన్ని కాకతీయ రాజులు సుమారు 700 సంవత్సరాలు పరిపాలించారు. సమ్మక్క సారలమ్మలు జగిత్యాల జిల్లా ప్రాంతానికి చెందిన గిరిజన జాతికి చెందినవారు. గిరిజనుల దొర మేడరాజు అడవిలో వేటాడుతుండగా.. ఒక పుట్టపై పులులు, సింహాలు కాపలాగా ఉన్న పసిపాప సమ్మక్కను చూసి.. ఆ పాపను తీసుకెళ్లి పెంచుకున్నాడని చరిత్ర ద్వారా తెలుస్తుంది. అప్పటి వరకు కరువు.. కాటకాలతో ఇబ్బంది పడుతున్న ప్రజలు... సమ్మక్క రాకతో సమస్యలు తగ్గిపోయాయి. అంతేకాదు.. ఎలాంటి జబ్బునైనా ఆమె చేతి పసరుతో రోగాలు నయమయ్యా యని చెబుతుంటారు. యుక్తవయస్సు వచ్చిన తర్వాత సమ్మక్కను మేడారం పాలకుడు.... గిరిజన దొర...తన మేనల్లుడు అయిన పగిడిద్ద రాజుకు ఇచ్చి వివాహం చేశారు. వీరి దాంపత్య జీవనంలో సారలమ్మ, నాగులమ్మ అనే ఇద్దరు కుమార్తెలు, జంపన్న అనే కుమారుడు కలిగారు. మేడరాజు పొలవాస ప్రాంతానికి కోయ రాజు కాగా... పగిడిద్ద రాజు మేడారాన్ని పాలించాడని చరిత్ర చెబుతోంది. కాకతీయ సామ్రాజ్యం విస్తరణలో భాగంగా, కాకతీయ మొదటి ప్రభువు మేడరాజు పాలించిన ప్రాంతాన్ని ఆక్రమించేందుకు దండెత్తాడు. ఈ దాడిని తట్టుకోలేక మేడరాజు తన కుమార్తె సమ్మక్క దగ్గర మేడారంలో ఆశ్రయం పొందుతాడు. పగిడిద్ద రాజు కాకతీయుల సామంతుడిగా ఉంటూ, వారికి ప్రతి నెలా కప్పం కట్టేవాడు. మూడు సంవత్సరాలుగా ఏర్పడిన కరువుల వల్ల కప్పం కట్టలేకపోవడం... మేడరాజుకు ఆశ్రయం ఇవ్వడం వంటి కారణాలతో కాకతీయులు ఆగ్రహించి మేడారంపై దండెత్తారు. కాకతీయ సైన్యాన్ని ఎదుర్కొనేంత బలం లేకపోయినా.. పగిడిద్ద రాజు, సమ్మక్క, సారక్క, వారి పిల్లలు సారలమ్మ, నాగులమ్మ, జంపన్నతో సహా కోయ ప్రజలంతా యుద్ధానికి సిద్ధమయ్యారు. బలమైన ఆయుధాలు, గుర్రాలు, ఏనుగులతో వచ్చిన కాకతీయ సైన్యంతో వందల సంఖ్యలో ఉన్న కోయ ప్రజలు బాణాలు, మొండి కత్తులతో భీకరంగా పోరాడారు. ఈ యుద్ధంలో పగిడిద్ద రాజు, సారలమ్మ, నాగులమ్మ వీరమరణం పొందారు. కుటుంబ సభ్యుల మరణాలను చూసిన జంపన్న.. అవమానాన్ని భరించలేక పక్కనే ఉన్న సంపెంగ వాగులోకి దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. అప్పటి నుంచి ఆ వాగును జంపన్న వాగుగా పిలుస్తున్నారు. తన కుటుంబ సభ్యులందరూ మరణించారని తెలిసిన సమ్మక్క, ఏమాత్రం వెనుకాడకుండా కాళీమాతలా విజృంభించి శత్రువులను ఎదుర్కొంది. అయితే, వెనుక నుంచి ఒక సైనికుడు దొంగచాటున పొడిచి సమ్మక్కను తీవ్రంగా గాయపరిచాడు. రక్తం కారుతుండగానే ఆమె చిలుకల గుట్ట వైపు వెళ్లి, నెమలినార చెట్టు కింద ఉన్న పుట్ట దగ్గర కుంకుమ భరిణెగా మారి అదృశ్యమైందని చెబుతుంటారు. సమ్మక్క అదృశ్యమైన తర్వాత, గిరిజన ప్రజలకు ఆకాశం నుంచి కొన్ని మాటలు వినిపించాయి. 'ఈ గడ్డమీద పుట్టిన ప్రతి ఒక్కరూ వీరుడిలా రాజ్యాన్ని పాలించాలని, ఇక్కడ రెండు గద్దెలు కట్టి రెండేళ్లకొకసారి ఉత్సవం జరిపిస్తే వారి కోరికలు నెరవేరుస్తాను' అని ఆ మాటల సారాంశం. ఈ మాటలను అమ్మ ఆదేశంగా భావించిన గిరిజనులు.. అప్పటి నుంచి అమ్మలకు జాతర నిర్వహిస్తున్నారు. ప్రతి రెండేళ్లకోసారి మాఘ శుద్ధ పౌర్ణమి రోజున మేడారంలో ఈ మహా జాతర జరుగుతుంది. నాలుగు రోజుల పాటు జరిగే ఈ జాతరలో అనేక సంప్రదాయాలు పాటిస్తారు. మొదటిరోజు కన్నెపల్లి నుంచి సారలమ్మను గద్దెకు తీసుకొస్తారు. రెండవ రోజు చిలుకల గుట్టలోని కుంకుమ భరిణె రూపంలో ఉన్న సమ్మక్కను తీసుకొచ్చి గద్దెపై ప్రతిష్ఠిస్తారు. ఈ దేవతలను గద్దెలపై ప్రతిష్ఠించే సమయంలో భక్తులు పూనకంతో ఊగిపోతారు. మూడవ రోజు అమ్మవార్లు సమ్మక్క, సారక్క ఇద్దరూ గద్దెలపై కొలువుతీరి భక్తులకు దర్శనమిస్తారు. నాలుగవ రోజు సాయంత్రం వారికి ఆవాహన పలికి తిరిగి వనప్రవేశం చేయిస్తారు. దీంతో మేడారం జాతర ముగుస్తుంది. ఈ పూజలను వంశపారంపర్యంగా గిరిజన పూజారులే నిర్వహిస్తారు. అమ్మవార్లకు బంగారంగా బెల్లాన్ని సమర్పించు కోవడం ఇక్కడి ప్రత్యేక ఆచారం.

# విరిసిన పద్మాలు

మొదటిపేజీ తరువాయి..

మహిళలు, పిల్లలు, దళితులు, గిరిజనుల సేవకే జీవితాన్ని అంకితం చేసిన వీరిని ఈ అవార్డులతో కేంద్ర సర్కారు గౌరవించింది. ఆరోగ్యం, విద్య, జీవనోపాధి, పారిశుద్ధ్యం, స్థిర అభివృద్ధి వంటి రంగాల్లో వీరు చేసిన సేవలకు ఈ గుర్తింపు లభించింది. ఇక పద్మశ్రీ అవార్డుకు ఎంపికైన వారిలో ఎస్ జీ సుశీలమ్మ, మామిడి రామారెడ్డి, శ్యామ్ సుందర్, చిరంజి లాల్ యాదవ్, ఇంద్రజీత్ సింగ్, రఘువత్ సింగ్, ఆర్. కృష్ణన్, పద్మ గుర్మిత్, అంకె గౌడ, ఆర్మిడ ఫెర్నాండెజ్, బ్రిజ్ లాల్ భట్, భగవాన్ దాస్ రైకర్,టెక్కీ గుబిన్, సురేష్ హనగవాడి, సిమాంచల్ పాత్రో, విశ్వ బంధు, శ్రీరంగ్ దేవబ లాడ్, కాలియప్ప గౌండర్,పోఖిల లేఖేపి, నూరుద్దీన్ అహ్మద్, నరేష్ చంద్ర దేవ్ వర్మ తదితరులు ఉన్నారు. అన్‌సంగ్ హీరోస్ విభాగంలో మధ్యప్రదేశ్‌కు చెందిన భగవదాస్ రైక్వార్, జమ్మూకశ్మీర్‌కు చెందిన బ్రిజ్ లాల్ భట్, ఛత్తీస్‌గఢ్‌కు చెందిన బుద్రీ థాటి, ఒడిశాకు చెందిన చరణ్ హెంబ్రామ్‌కు పద్మశ్రీ అవార్డు దక్కింది. ఉత్తరప్రదేశ్‌కు చెందిన చిరంజీ లాల్ యాదవ్, గుజరాత్‌కు చెందిన ధార్మిక్లాల్ చునీలాల్ పాండ్యాకు కూడా ఈ విభాగంలో పద్మశ్రీ అవార్డు లభించింది. తమ సేవలు, త్యాగాలు ఎంతో గొప్పవైనప్పటికీ పెద్దగా ప్రచారం పొందకుండా, గుర్తింపు లేకుండా సమాజానికి మేలు చేసిన వ్యక్తులను అన్‌సంగ్ హీరోస్ అంటారు. వీరిని గుర్తించి కేంద్ర సర్కారు ఈ పురస్కారంతో గౌరవించింది. మరోవైపు, కర్ణాటకకు చెందిన అంకె గౌడను సాహిత్యం, విద్య రంగాల్లో పద్మశ్రీ-2026 అవార్డు వరించింది. కాగా పద్మ పురస్కారాలకు ఎంపికైన వారికి సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక అభినందనలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు, ప్రముఖ క్యాన్సర్ వ్యాధి నిపుణులు నోరి దత్తాత్రేయుడు పద్మ భూషణ్, సైన్స్ అండ్ టెక్నాలజీ రంగం నుంచి గడ్డమనుగు చంద్రమౌళి, కృష్ణమూర్తి బాలసుబ్రహ్మణ్యన్, కుమారస్వామి తంగరాజ్, వైద్య రంగంలో గూడూరు వెంకట్రావు, పాల్కొండ విజయా నంద్ రెడ్డి, పశుసంవర్ధక రంగంలో మామిడి రామా రెడ్డి, కళా రంగం నుంచి దీపికా రెడ్డి, మురళీ మోహన్, రాజేంద్ర ప్రసాద్, గరిమెళ్ల బాలకృష్ణ ప్రసాద్‌లకు పద్మ శ్రీ పురస్కారాలు రావడం పట్ల ముఖ్యమంత్రి హర్షం వ్యక్తం చేశారు. సేవా, కళా, ఇతర రంగాల్లో వారు చూపిన అంకితభావం, సేవలతోనే ప్రతిష్టాత్మక పురస్కారాలకు ఎంపికయ్యారని సీఎం పేర్కొన్నారు.

# దేశ సర్వతోముఖాభివృద్ధికి నారీమణుల తోడ్పాటు

మొదటిపేజీ తరువాయి..

ప్రసంగించారు. భారతీయ మహిళలు సంప్రదాయ మూస పద్ధతులను బద్దలు కొట్టి ముందుకు సాగుతున్నారని ద్రౌపదీ ముర్ము కొనియాడారు. నారీమణులు దేశ సర్వతోముఖాభివృద్ధికి చురుకుగా తోడ్పడుతున్నారని వెల్లడించారు. వ్యవసాయం నుంచి అంతరిక్షం వరకు, స్వయం ఉపాధి నుంచి సాయుధ దళాల వరకు ప్రతి రంగంలోనూ మహిళలు తమదైన ముద్ర వేస్తున్నారని తెలిపారు. క్రీడా రంగంలోనూ టీమ్ ఇండియా ఒమెన్ క్రికెటర్లు ప్రపంచవ్యాప్తంగా కొత్త ప్రమాణాలను నెలకొల్పారని గుర్తు చేసుకున్నారు. "గతేడాది నవంబర్‌లో టీమ్ ఇండియా మహిళా క్రికెటర్లు ఐసీసీ మహిళల క్రికెట్ ప్రపంచ కప్‌ను, ఆ తర్వాత బ్లైండ్ మహిళల టీ20 వరల్డ్‌కప్‌ను గెలుచుకుని క్రీడా చరిత్రలో ఒక సువర్ణ అధ్యాయాన్ని లిఖించారు. గత సంవత్సరం చెస్ ప్రపంచ కప్ ఫైనల్ మ్యాచ్ ఇద్దరు భారతీయ మహిళల మధ్య జరిగింది. ఈ ఉదాహరణలు క్రీడా ప్రపంచంలో భారత్‌కు చెందిన నారీమణుల ఆధిపత్యానికి నిదర్శనం. దేశ ప్రజలు వారిని చూసి గర్విస్తున్నారు. పంచాయతీ రాజ్ సంస్థల్లో మహిళా ప్రతినిధుల సంఖ్య దాదాపు 46 శాతంగా ఉంది. మహిళల రాజకీయ సాధికారతను మరింత ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లేందుకు 'నారీ శక్తి వందన్ అధినియం' మరింత బలాన్ని ఇస్తుంది. వికసిత భారత్ నిర్మాణంలో నారీ శక్తి పాత్ర కీలకమైనది" అని ముర్ము అన్నారు. పలు ఖండాల్లో భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు పెరుగుతున్న నేపథ్యంలో మానవాళి భవిష్యత్తును సురక్షితం చేయడానికి అత్యంత కీలకమైన శాంతి సందేశాన్ని భారత్ ప్రపంచానికి



అందిస్తోందని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము తెలిపారు. ఈ క్రమంలో శాంతికి దూతగా భారత్‌ను అభివర్ణించారు. ప్రపంచమంతటా శాంతి ఉంటేనే మానవాళి భవిష్యత్తు సురక్షితంగా ఉంటుందని అభిప్రాయపడ్డారు. అలాగే ఆపరేషన్ సిందూర్, మహిళా సాధికారత, వందేమాతరం, బలపడుతున్న దేశ ఆర్థిక వ్యవస్థ వంటి అంశాలను తన ప్రసంగంలో ముర్ము ప్రస్తావించారు.అంత్యోదయ స్ఫూర్తిని ప్రతిబింబిస్తూ దేశ పౌరులు తిరిగి పేదరికంలో జారిపోకుండా చూసుకోవడంపై కేంద్ర ప్రభుత్వం దృష్టి సారించిందని ద్రౌపదీ ముర్ము పేర్కొన్నారు. ప్రస్తుతం దాదాపు 81 కోట్ల మంది లబ్ధిదారులకు వివిధ కేంద్ర ప్రభుత్వ పథకాలు కీలకమైన మద్దతును అందిస్తున్నాయని వెల్లడించారు. వికసిత్ భారత్ ప్రయాణంలో గిరిజన, అణగారిన వర్గాలను కలుపుని వెళ్లాలని అభిప్రాయపడ్డారు. పేదల సంక్షేమం కోసం చేసే ఇటువంటి ప్రయత్నాలు మహాత్మా గాంధీ సర్వోదయ (అందరికీ పురోగతి) అనే ఆదర్శానికి నిర్దిష్ట రూపాన్ని ఇస్తాయని అన్నారు. భారత రాజ్యాంగం ఇప్పుడు ఎనిమిదవ షెడ్యూల్‌లో జాబితా చేసిన 22 భాషల్లో అందుబాటులో ఉందని స్పష్టం చేశారు. ఇది పౌరులు వారి మాతృభాషలో రాజ్యాంగం చదవడానికి వీలు కల్పిస్తుందని వివరించారు.ప్రస్తుతం ప్రపంచంలోని డిజిటల్ లావాదేవీల్లో సగానికి పైగా భారత్‌లోనే జరుగుతున్నాయని ద్రౌపదీ ముర్ము పేర్కొన్నారు. ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థగా భారత్ ఎదుగుదలను ముర్ము ప్రశంసించారు. ఈ పటిష్ఠతకు లోతైన నిర్మాణాత్మక సంస్కరణలు, ఆత్మనిర్భరత పట్ల నిబద్ధతే కారణమని పేర్కొన్నారు. ప్రపంచ దేశాల్లో ఆర్థిక అనిశ్చితి నెలకొన్నప్పటికీ, సమీప భవిష్యత్తులో ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించే దిశగా భారత్ దూసుకెళ్తోందన్నారు. తన ప్రసంగంలో జాతీయ గేయం వందేమాతరం గురించి కూడా ముర్ము ప్రస్తావించారు. స్వాతంత్ర్య పోరాట సమయంలో వందేమాతరం భాషా హద్దులను దాటి ప్రజలను ఏకం చేసిందని తెలిపారు. వివిధ భారతీయ భాషల్లోకి ఈ గేయం అనువాదం అయ్యి ప్రాచుర్యం పొందిందని గుర్తు చేసుకున్నారు.

# ప్రజాస్వామ్యాన్ని నాశనం చేస్తున్న ఈసీ

## ఈ వ్యవహారమంతా బీజేపీ ప్రయోజనాల కోసమే
## బంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తీవ్ర ఆగ్రహం

జాతీయ ఓటర్ల దినోత్సవం వేళ ఎన్నికల కమిషన్ తీరుపై బంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతిపక్షాలను బుల్డోజ్ చేస్తూ, భారత ప్రజాస్వామ్యానికి పునాదులే ధ్వంసం చేస్తున్న ప్రశ్నించారు. ఎన్నికల కమిషన్ ప్రస్తుతం హిస్ మాస్టర్స్ వాయిస్ లా వ్యవహరిస్తోందని, ప్రజల ఓటు హక్కులను లాక్కునే పనిలో బిజీగా ఉందని మమతా ఆరోపించారు. "ప్రజల ఓటు హక్కులను హరిస్తూనే, ఓటర్ల కొత్త కొత్త కారణాలు వెతుక్కుంటూ ప్రజలను వేధిస్తున్నారు. వారి ఎన్నికల హక్కులను హరించడమే లక్ష్యంగా ఈ చర్యలు సాగుతున్నాయి" అని ఆమె ఎక్స్‌లో చేసిన పోస్టులో



సంస్థగా ఎన్నికల కమిషన్ మారిందని ఆమె ఆరోపించారు. ఈ వ్యవహారమంతా బీజేపీ ప్రయోజనాల కోసమే జరుగుతోందని మమతా బెనర్జీ తీవ్ర వ్యాఖ్యలు చేశారు.జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఎన్నికల కమిషన్ నిర్వహిస్తున్న కార్యక్రమాలను 'దారుణమైన నాటకంగా అభివర్ణించిన ఆమె, ఈ సందర్భంలోనే ఎక్స్ వేదికగా ఘాటు వ్యాఖ్యలు చేశారు. "బీజేపీ అనే తమ మాస్టర్ తరపున ప్రతిపక్షాలను నలిపేస్తూ, భారత ప్రజాస్వామ్యానికి పునాదులే కూల్చేస్తున్న ఎన్నికల కమిషన్, ఇంకా ఓటర్ల దినోత్సవం జరుపుకోవడానికి ధైర్యం చేస్తోందా?" అంటూ దినోత్సవం అంటూ వేడుకలు జరపడం నిజంగా బాధాకరం. ఈ సంస్థ ప్రవర్తన నాకు తీవ్రంగా కలిచివేస్తోంది" అని ఆమె పేర్కొన్నారు.ప్రత్యేకంగా బంగాల్‌లో జరుగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియపై ఆమె అభ్యంతరం వ్యక్తం చేశారు. ఎన్నికల జాబితాల సవరణను అత్యంత తొందరపాటు చర్యగా చేపడుతున్నారని, దీని వెనుక రాజకీయ ఉద్దేశాలున్నాయని మమతా ఆరోపించారు. ప్రజల పేర్లు తొలగించడం, అనవసరమైన సాంకేతిక కారణాలు చూపిస్తూ ఓటు హక్కును నిరాకరించేందుకు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. "లోపాల పేరుతో పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో అత్యంత పవిత్రమైన ఓటు హక్కును కాపాడాల్సిన సంస్థే, అదే హక్కును కాలరాస్తోందని ఆమె విమర్శించారు. ఇటీవల కాలంలో ఎన్నికల కమిషన్ నిర్ణయాలపై తృణమూల్ కాంగ్రెస్ పార్టీ పలుమార్లు అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. ముఖ్యంగా బెంగాల్‌లో ఓటర్ల జాబితాల సవరణ ప్రక్రియపై అధికార పార్టీతో పాటు ప్రతిపక్షాల మధ్య తీవ్ర రాజకీయ దుమారం కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో మమతా చేసిన తాజా వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. ఎన్నికల కమిషన్ స్వతంత్ర సంస్థగా పనిచేయాల్సిన అవసరం ఉందని, కానీ ప్రస్తుతం అది కేంద్రంలోని అధికార పార్టీ ప్రభావానికి లోనైందన్న ఆరోపణలను మమతా మరింత బలంగా వినిపించారు. ప్రజాస్వామ్య వ్యవస్థపై ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీసేలా కమిషన్ వ్యవహరిస్తోందని ఆమె అభిప్రాయపడ్డారు.

జాతీయ ఓటర్ల దినోత్సవం అనేది ప్రజల్లో ఓటు హక్కుపై అవగాహన పెంచేందుకు, ప్రజాస్వామ్య విలువలను బలోపేతం చేయడానికి నిర్వహించే కార్యక్రమమని గుర్తు చేశారు. అలాంటి రోజునే ఓటు హక్కులను కాలరాస్తున్న సంస్థగా ఎన్నికల కమిషన్ మారిందని ఆమె వ్యాఖ్యానించారు. మమతా వ్యాఖ్యలపై ఎన్నికల కమిషన్ నుంచి ఇప్పటివరకు అధికారిక స్పందన రాలేదు. అయితే ఈ వ్యవహారం రాజకీయంగా మరింత వేడెక్కే అవకాశాలు కనిపిస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం, ఎన్నికల కమిషన్, అలాగే ప్రతిపక్షాల మధ్య ఈ అంశంపై వాదనలు కొనసాగనున్నట్లు రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. ఒకవైపు దేశవ్యాప్తంగా ఎన్నికల ఏర్పాట్లపై దృష్టి పెట్టాల్సిన సమయంలో, ఎన్నికల కమిషన్ నిష్పాక్షికతపై ప్రశ్నలు లేవనెత్తడం ప్రజాస్వామ్యానికి ప్రమాదకర సంకేతమని పలువురు విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. మమతా చేసిన ఆరోపణలు రాబోయే ఎన్నికల ముందు రాజకీయ వాతావరణాన్ని మరింత ఉద్రిక్తం చేసే అవకాశం ఉందని అంటున్నారు.

# అమెరికా ప్రకటనలో వాస్తవికత లేదు

మొదటిపేజీ తరువాయి..

దారితీసిన కారణాలపై అమెరికా చేసిన ప్రకటనలో వాస్తవికత లేదని ఆయన స్పష్టం చేశారు. మొత్తం మీద ఈ పరిణామం అమెరికాకు, ప్రపంచ దేశాలకు సురక్షితమైంది కాదన్నారు. భవిష్యత్తులో మళ్లీ డబ్ల్యూహెచ్ఓలో అమెరికా చేరి క్రియాశీల పాత్రను పోషిస్తుందనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆదివారం ఎక్స్ వేదికగా టెడ్రోస్ అధనోమ్ ఓ ట్వీట్ చేశారు. అమెరికా సర్కారు ప్రకటనపై డబ్ల్యూహెచ్ఓ అధికారిక స్పందనతో కూడిన నోటిఫికేషన్‌ను కూడా ఈ పోస్ట్‌లో ఆయన జతపరిచారు. కరోనా మహమ్మారి వ్యాప్తిపై డబ్ల్యూహెచ్ఓ సకాలంలో తమకు సమాచారాన్ని అందించలేదని గత గురువారం అమెరికా ప్రభుత్వం ఆరోపించింది. ఈ జాప్యం వల్ల అమెరికాలో ఎంతోమంది ప్రాణాలు కోల్పోయారని పేర్కొంది. పలు అమెరికా శత్రుదేశాల ప్రభావానికిలోనై డబ్ల్యూహెచ్ఓ పనిచేస్తోందని అగ్రరాజ్యం తెలిపింది. ఈ మేరకు జనవరి 22న అమెరికా ఆరోగ్య మంత్రి కెనడీ జూనియర్, విదేశాంగ మంత్రి మార్కో రూబియో సంయుక్త ప్రకటనను విడుదల చేశారు. తాజాగా దీనికి డబ్ల్యూహెచ్ఓ డైరెక్టర్ జనరల్ కౌంటర్ ఇచ్చారు. "డబ్ల్యూహెచ్ఓ వ్యవస్థాపక దేశాల్లో అమెరికా ఒకటి. సంస్థలో ఉన్నన్ని నాళ్లు అమెరికా ఏటా భారీగా నిధులను సమకూర్చింది. సంస్థ సాధించిన ఎన్నో ఘన విజయాల్లో అమెరికా కీలక పాత్ర పోషించింది. ప్రత్యేకించి ప్రపంచ దేశాల్లో మశూచి (స్మాల్ పాక్స్) నిర్మూలనలో అమెరికాకు ముఖ్య పాత్ర ఉంది. డబ్ల్యూహెచ్ఓ అన్ని ప్రపంచ దేశాల సార్వభౌమత్వాన్ని గౌరవిస్తుంది. మేం ఇప్పటిదాకా అత్యుత్తమ సమగ్రతతో పనిచేశాం. ఇకపై కూడా ప్రపంచ దేశాలతో కలిసి ముందుకు సాగుతాం. కీలకమైన ఆరోగ్య మిషన్లను అమలు చేస్తాం. అత్యుత్తమ ఆరోగ్య ప్రమాణాలను పొందే ప్రాథమిక హక్కు ప్రపంచ ప్రజలకు ఉందని డబ్ల్యూహెచ్ఓ సంస్థాగత రాజ్యాంగం చెబుతోంది. దీన్ని ప్రపంచ దేశాల్లో అమలు చేయించే దిశగా ఇకపైనా సేవలు అందిస్తాం" అని డబ్ల్యూహెచ్ఓ డైరెక్టర్ జనరల్ టెడ్రోస్ అధనోమ్ తెలిపారు.

# ఇరాన్‌పై యుద్ధ మేఘాలు..

మొదటిపేజీ తరువాయి..

ఇతర దేశాల వ్యవహారాల్లో తల దూర్చాలి, యుద్ధాలు చెయ్యాలి, ఇలా ఏదో ఒక వివాదాన్ని తెరపైకి తెస్తూనే ఉండాలి. ట్రంప్ చేస్తున్నది ఇదే. తెల్లారితే ఆయన ఇవాళ ఎలాంటి కాంట్రవర్సీ తేవాలి ఆనే ఆలోచిస్తున్నారు. తన సొంత దేశంలో.. ఆయనకు గ్రాఫ్ పడిపోతోంది. త్వరలో మధ్యంతర ఎన్నికలు రాబోతున్నాయి. వాటిలో తన పార్టీని నెగ్గించుకోవాలంటే.. నిరంతరం మీడియా అటెన్షన్ క్రియేట్ చేస్తూ.. మాగా (మేక్ అమెరికా గ్రేట్ ఎగైన్) నినాదాన్ని వినిపిస్తూ.. స్థానికతను రెచ్చగొడుతూ.. పబ్బం గడుపుకోవాలని ప్లాన్ చేస్తున్నారు. ఇటీవలే వెనెజులా వెన్ను విరిచేసిన ట్రంప్.. ఇప్పుడు ఇరాన్ ఇరుసును లాగేస్తానంటున్నారు. అంటే.. ఏ క్షణమైనా వార్ మొదలవ్వడం ఖాయం. ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ ఇప్పటికే బంకర్ లోకి వెళ్లిపోయినట్లు సమాచారం. ఆయన వయస్సు 86 సంవత్సరాలు. ట్రంప్‌తో పెట్టుకునే పరిస్థితిలో ఆయన లేరు. అలాగే ఇరాన్ ఆర్థిక పరిస్థితి కూడా ఏడ్చినట్లు ఉంది. అమెరికా వార్ మొదలుపెడితే.. ఇరాన్ పని అయిపోయినట్లే. పైపై గాంభీరమే తప్ప.. ఇరాన్ యుద్ధం చేసే స్థితిలో లేదు. నిజానికి ఇరాన్ ఒకప్పుడు పవర్‌ఫుల్ దేశమే. కానీ ఇదే ట్రంప్.. ఇరాన్‌పై ఆంక్షలు పెట్టి.. ప్రపంచ దేశాలు.. ఇరాన్ నుంచి చమురు కొనకుండా చేశారు. ఇండియా కూడా మానేసింది. దాంతో ఇరాన్ ఆర్థికంగా చితికిపోయింది. ఇప్పుడు అంతర్గత కల్లోలం మామూలుగా లేదు. ప్రజలు ప్రాణాలు పోయినా పర్లేదంటూ.. ఆందోళనలు చేస్తూ.. ఖమేనీపై తిరగబడుతున్నారు. ఇదే సరైన టైమ్ అని భావిస్తున్న అమెరికా.. యుద్ధానికి భారీ ప్లాన్ చేసుకొంది. అమెరికా నావికాదళం భారీ ఆర్మడా మిడిల్ ఈస్ట్ వైపు వెళ్తోంది. ఈ విషయాన్ని స్వయంగా ట్రంపే ప్రకటించారు. ఈ నావికా దళంలో అబ్రహం లింకన్ అనే పెద్ద యుద్ధ నౌక ఉంది. దానిపై నుంచి యుద్ధ విమానాలు ఎగురుతూ వెళ్లి.. ఇరాన్‌పై దాడి చెయ్యగలవు. అలాగే.. ఆ యుద్ధ నౌకపై గైడెడ్ మిస్సైల్ డిస్ట్రాయర్స్ కూడా ఉన్నాయి. అంటే.. సముద్రం నుంచి ఇరాన్‌పై అమెరికా దాడి చెయ్యగలదు. ఆ ఒక్క యుద్ధ నౌక చాలు.. ఇరాన్ పని అయిపోవడానికి. అంత పవర్‌ఫుల్ అది.ఖమేనీ మూడో కొడుకు మసూద్ ఖమేనీ.. ఇప్పుడు తండ్రి ఆఫీసు రోజువారీ పనులు చూసుకుంటున్నాడు. ఆయన ఏం చేసినా.. ఇరాన్‌పై పెద్ద పులిలా దాడి చేయడానికి అమెరికా రెడీగా ఉంది. ఇందుకోసం అమెరికా ఈ మధ్య ఒక వ్యూహం కూడా రచించింది. ఇరాన్ చుట్టుపక్కల దేశాల్లో అమెరికా సైనికులు కొన్నిచోట్ల ఉన్నారు. తమపై దాడి చేస్తే, తాము వారిపై దాడి చేస్తాం అని ఇరాన్ ప్రకటించింది. దాంతో ట్రంప్.. ఆ సైనికుల్ని ఆ ప్రదేశాల నుంచి తరలించేశారు. అందువల్ల ఇప్పుడు ఇరాన్‌పై యుద్ధానికి పూర్తి పిపరేషన్ అయిపోయినట్లే.ఇక అమెరికాకి మిగిలింది.. ఇరాన్‌ని హస్తగతం చేసుకొని.. ఖమేనీని అరెస్టు చేసి.. అక్కడి ప్రజలకు స్వేచ్ఛను ఇచ్చి.. ఇరాన్ చమురును ఆక్రమించుకోవడమే.

# అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్

– వాగ్దారి గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తా



**నేరడిగొండ జనవరి, 25 (ప్రజా జ్యోతి) :** నెరడిగొండ మండలంలోని వాగ్దారి గ్రామంలో ఈరోజు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలో కమిటిహల్ నిర్మాణానికి రూ.5 లక్షలతో భూమి పూజ చేశారు. అనంతరం నూతనంగా ఏర్పాటు చేసిన గుస్పాడీ దండోరా షెడ్డును ప్రారంభించారు. అదేవిధంగా గ్రామంలోగల మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో కాంపౌండ్ వాల్ నిర్మాణానికి భూమిపూజ చేశారు. గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యేకి గ్రామస్తులు హారతులతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ.వాగ్దారి గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని, ఐక్యమత్యంతో అన్ని సాధించుకోవచ్చన్నారు. గ్రామానికి అవసరమైన సూది నుంచి షెడ్డు వరకు అన్ని అందిస్తానని అన్నారు. అర్హులైన పేదలకు కచ్చితంగా ఇల్లు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ జాదవ్ విజయ్, ఉప సర్పంచ్ సోయం లక్ష్మణ్ తో పాటు మండల కన్వీనర్ శివారెడ్డి, మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్, దేవేందర్ రెడ్డి, మోట్టే కిరణ్, అబ్దుల్లా, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి - తాసిల్దార్ కవిత




**వామకిడి,జనవరి 25(ప్రజాజ్యోతి) :** వాంకిడి ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినిగించుకోవాలని వాంకిడి తహసీల్దార్ కవిత అన్నారు. ఆదివారం 16వ నేషనల్ ఓటర్స్ డే సందర్భంగా తాసిల్దార్ కార్యాలయం నుండి కస్తూరిబా విద్యార్థులతో, సిబ్బందితో ర్యాలీ నిర్వహించారు, తరంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో తాసిల్దార్ కవిత మాట్లాడుతూ ప్రతి భారతీయ పౌరుడు ఓటు వినియోగించుకోవాలని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పాటేల్ జోత్స్నా, వాంకిడి గ్రామ సర్పంచ్ చునర్కర్ సతీష్, ఉప సర్పంచ్ దీపక్ ముందే, డిప్యూటీ తాసిల్దార్ ఊర్మిళ, ఆర్ఐలు ప్రవీణ్, శైలజ, కస్తూరిబా స్పెషల్ ఆఫీసర్ రిజ్వానా మరియు రెవే న్యూ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రయాణికులకు చేరువలో వైద్యశిబిరం ప్రారంభం



**మంచిర్యాలరూరల్, జనవరి 25 (ప్రజాజ్యోతి) :** సమ్మక్క--సారక్క మహాజాతరను పురస్కరించుకొని జిల్లా ప్రాంతం నుండి జాతరకు బయలుదేరే భక్తుల ఆరోగ్య భద్రత దృష్ట్యా బస్టాండ్‌లో 24 గంటల పాటు అందుబాటులో ఉండే వైద్య శిబిరాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఇంచార్జి అధికారి డా.ఎస్.అనిత ప్రారంభించారు. సమ్మక్క-సారక్క జాతరకు వెళ్లే భక్తులు ప్రయాణ సమయంలో ఎదుర్కొనే ఆరోగ్య సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు ఈ వైద్య శిబిరాన్ని బస్టాండ్ లోని జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేశారు.జ్వరం, రక్తపోటు, అలసట, చిన్నపాటి గాయాలు తదితర సాధారణ ఆరోగ్య సమస్యలకు తక్షణ చికిత్స అందించేలా అవసరమైన మందులు,వైద్య సదుపాయాలు శిబిరంలో అందుబాటులో ఉంచారు.ఈ వైద్య శిబిరం 24 గంటల పాటు నిరంతరంగా సేవలు అందిస్తారని, సమ్మక్క-సారక్క జాతరకు వెళ్లే భక్తులు, ప్రయాణికులు ఈ సౌకర్యాన్ని పూర్తిగా ఉపయోగించుకోవాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులు కోరారు. ప్రజల ఆరోగ్యమే ముఖ్య లక్ష్యంగా ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డిపో మేనేజర్ శ్రీలతతో పాటు వైద్యులు డా.రమ్య,డా.అమన్, వైద్య సిబ్బంది, ఆశా ఆరోగ్య కార్యకర్తలతో పాటు డిపిఓ ప్రశాంతి,సిహెచ్ఓ వెంకటేశ్వర్లు, డెమో బుక్క వెంకటేశ్వర్ పాల్గొన్నారు.

# ఆసిఫాబాద్ మున్సిపాలిటీ వార్డు 3 కౌన్సిలర్ వైరిగాడె సాయి పోటీ



**ఆసిఫాబాద్ టౌన్ జనవరి 25 ప్రజా జ్యోతి :** ఆసిఫాబాద్ మున్సిపాలిటీ వార్డు నెం. 3 నుంచి వైరిగాడె సాయి కౌన్సిలర్ పదవికి పోటీ చేయనున్నట్టు ప్రకటించారు. స్థానిక ప్రజలతో తన పరిచయం గురించి మాట్లాడుతూ వైరిగాడె సాయి తెలిపారు, నేను ఈ ప్రాంతంలోనే పుట్టి పెరిగాను. మీ కష్టాలు, సుఖాలు నాకు బాగా తెలుసు. ఈ వార్డుకు అభివృద్ధి తీసుకురావడం, ప్రజల సమస్యలను పరిష్కరించడం కోసం ఎల్లప్పుడూ మీకోసం పని చేస్తాను" అని చెప్పారు. ప్రజల సేవని తన లక్ష్యంగా పెట్టుకున్న వైరిగాడె సాయి, మీ నమ్మకమే నా బలం. అందువల్ల నా మీద నమ్మకం ఉంచి, మీ అమూల్య ఓటు మరియు ఆశీర్వాదాన్ని అందించాలని వినమ్రంగా కోరుకుంటున్నాను అని అభ్యర్థన చేశారు.

# ఘనంగా జాతీయ ఓటరు దినోత్సవం

– పౌరులందరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి – జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్







**నిర్మల్, జనవరి 25 (ప్రజా జ్యోతి) :** నిర్మల్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో 16వ జాతీయ ఓటరు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులందరూ సమాజంలో ప్రజలకు ఓటు హక్కు పై అవగాహన కల్పించాలన్నారు. ఓటు హక్కు అనేది ప్రజాస్వామ్యానికి సూచిక అని తెలిపారు. భారతదేశంలో ఓటు హక్కు అమలైన తీరును వివరించారు. విద్యాసంస్థల్లో ఉపాధ్యాయులు, పిల్లలందరికీ చిన్ననాటి నుంచే ఓటు హక్కు ప్రాముఖ్యతను తెలపాలన్నారు. సమావేశానికి హాజరైన వారితో కలిసి ఓటరు ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమాలలో పాలుపంచుకున్న విద్యార్థులకు, అధికారులకు, క్రమం తప్పకుండా పలు ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకుంటున్న ఓటర్లను, కలెక్టర్ సన్మానించి, ప్రశంసా పత్రాలు అందజేశారు. వీరంతా సమాజానికి ఆదర్శమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన సైకిల్ ర్యాలీని కలెక్టరేట్ ప్రాంగణంలో జెండాను ఊపి కలెక్టర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పాత ఎల్లాపూర్‌లో ప్రజలకు ఉచిత ప్రమాద బీమా లేబర్ కార్డుల జారీ







**సర్పంచ్ ఏలేటి ప్రశాంత్ రెడ్డి**

**ఖానాపూర్ జనవరి 25 (ప్రజా జ్యోతి) :** నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలంలోని పాత ఎల్లాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో గల పేద ప్రజలకు ఉచిత ప్రమాద బీమా లేబర్, రైతు గుర్తింపు కార్డులను గ్రామ సర్పంచ్ ఏలేటి ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేశారుఈ మేరకు గ్రామ ప్రజలు తమ తమ ఆధార్ కార్డు జిరాక్స్ పట్టా పాస్ బుక్ జిరాక్స్ రేషన్ కార్డు జిరాక్స్ బ్యాంకు పాస్ బుక్ రెండు పాస్పోర్ట్ సైజ్ ఫొటోస్ తీసుకొని గ్రామపంచాయతీలో ఏర్పాటుచేసిన మీసేవ సెంటర్ సిబ్బందిని సంప్రదించలని కోరారు ఇటీవల గ్రామంలో నిరుపేద మరణించడం ఆయనకు ఎలాంటి ప్రమాద బీమా గుర్తింపు కార్డు లేకపోవడం వల్ల ఆ కుటుంబం ఇన్సూరెన్స్ రాక నష్టపోయిన వైనం తనను కలచి వేసిందని అందుకే మీసేవ సెంటర్ ను గ్రామపంచాయతీ లో ఏర్పాటుచేసి సౌకర్యం కల్పిస్తున్న దాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ ఏలేటి ప్రశాంత్ రెడ్డి కోరారు.

# తిర్యానిలో ఘనంగా జాతీయ ఓటరు దినోత్సవం





**2 కే రన్, అవగాహన ర్యాలీ**

**తిర్యాని, జనవరి 25 (ప్రజా జ్యోతి) :** ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయడంలో ప్రతి ఓటరు పాత్ర అత్యంత కీలకమని, ముఖ్యంగా దేశ భవిష్యత్తు యువ ఓటర్ల చేతుల్లోనే ఉందని తిర్యాని సర్పంచ్ మడావి రాజేష్ పేర్కొన్నారు. జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం మండల కేంద్రంలో రెవెన్యూ విభాగం ఆధ్వర్యంలో ఆర్ ఐ శ్రీనివాస్ పర్యవేక్షణలో నిర్వహించిన '2కే రన్' విద్యార్థుల కేరింతల మధ్య ఉత్సాహంగా సాగింది. అనంతరం తహసీల్దార్ కార్యాలయం నుండి కొమరం భీం చౌరస్తా వరకు విద్యార్థులు, యువతతో కలిసి భారీ అవగాహన ర్యాలీ చేపట్టారు. ఓటు హక్కును వినియోగించుకుందాం ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం అంటూ చేసిన నినాదాలు చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన వ్యాస రచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు, 2కే రన్ విజేతలకు, సర్పంచ్ మాడవి రాజేష్, ఉప సర్పంచ్ చేని కుమార్, ఏఎస్ఐ రాథోడ్ నారాయణ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. అదేవిధంగా, కొత్తగా ఓటు హక్కు పొందిన యువ ఓటర్లను మరియు సీనియర్ సిటిజన్లను అధికారులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు ఓటు హక్కును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ రాథోడ్ రామ్ సింగ్, సీనియర్ అసిస్టెంట్ విజయ్ కుమార్, పీటీ నాగేష్, రెవెన్యూ సిబ్బంది గణేష్, సాయి, వినోద్, రాములు తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో ఘనంగా జాతీయ ఓటర్ దినోత్సవం



**జైపూర్, జనవరి 25 (ప్రజా జ్యోతి) :** జైపూర్ మండలంలో జాతీయ ఓటర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం ఘనంగా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రం లో విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించి నా భారతదేశం నా ఓటు అనే నినాదాలతో పురవీధుల్లో నినదించారు. అనంతరం మానవ హారం ఏర్పాటు చేసి ఓటు హక్కుపై అవగాహన కల్పించారు.ఈ మేరకు మండల తహసీల్దార్ వనజా రెడ్డి పాల్గొని ప్రసంగించారు. భారత ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత పవిత్రమైనదిగా, విలువైనదిగా భావించబడుతుందని తెలిపారు. ప్రతి పౌరుడి ఓటే దేశ భవిష్యత్తును నిర్ణయించే శక్తివంతమైన ఆయుధమని పేర్కొన్నారు. ప్రజల చేతుల్లో ఉన్న ఈ శక్తిని సద్వినియోగం చేసుకోవడమే నిజమైన ప్రజాస్వామ్య లక్ష్యమని వివరించారు. ప్రతి సంవత్సరం జనవరి 25న జాతీయ ఓటర్ దినోత్సవాన్ని జరుపుకోవడం ద్వారా యువతలో ఓటు హక్కుపై అవగాహన పెంపొందించడం, ప్రజలందరూ ఎన్నికల్లో చురుకుగా పాల్గొనేలా ప్రోత్సహించడమే ప్రధాన ఉద్దేశమని తెలిపారు. "ఓటు హక్కు ఒక హక్కు మాత్రమే కాదు–అది ఒక బాధ్యత కూడా" అని ఈ సందర్భంగా గుర్తు చేశారు. మన ఓటు ద్వారా గ్రామం నుంచి దేశ స్థాయి వరకు సరైన నాయకత్వాన్ని ఎన్నుకునే అవకాశం మనకు లభిస్తుందని, కాబట్టి ప్రతి పౌరుడు తప్పనిసరిగా ఓటు వేయాలని పిలుపునిచ్చారు. యువత ముందుకు వచ్చి ఓటర్లుగా నమోదు చేసుకొని స్వచ్ఛమైన, నిష్పక్షపాత ఎన్నికల్లో పాల్గొనాలని కోరారు. భయంలేకుండా, ఎటువంటి ప్రలోభాలకు లోనుకాకుండా ఓటు హక్కును వినియోగించడమే ప్రజాస్వామ్యానికి పునాదిగా నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులను తహసీల్దార్ అభినం దించారు. ఎంఈఓ శ్రీనివాస్, ఎంపీఓ శ్రీపతి బాపూరావు, డిప్యూటీ తహసిల్దార్ సంతోష్, మండల గిర్దావర్లు–డి.తిరుపతి, పీ.అపర్ణ జి.పి.ఓలు ఉషారాణి, నవీన్ రాజ్, ప్రవీణ్, భారతి, శ్రీదేవి, రాజ్ కుమార్, చంద్రమౌళి, శ్రీనివాస్,ఉత్తమబి.ఎల్.ఓలు ఎం. విజయలక్ష్మి, డి.శిరీషలు తదితరులు పాల్గొన్నారు.

# గణతంత్ర వేడుకల్లో అంబేడ్కర్ చిత్రపటాన్ని పెట్టని వారిపై చర్యలు తీసుకోవాలి - దళిత, గిరిజన సంఘాలు



**ఆసిఫాబాద్ టౌన్ జనవరి 25 ప్రజా జ్యోతి :** గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భారత రాజ్యాంగ నిర్మాతా డా. బాబాసాహెబ్ అంబేడ్కర్ చిత్రపటాన్ని ఉంచకుండా జాతీయ జెండా ఎగురవేస్తే, జెండా వందనలో పాల్గొనే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్సీ–ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు, దళిత, గిరిజన సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని గిరిజన భవనం ఆవరణలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎమ్మార్పీఎస్–ఎంఎస్పీ జాతీయ నాయకులు, అంబేడ్కర్ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు రేగుంట్ కేశవ్ రామ్ మాదిగ, అంబేడ్కర్ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్, భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్, ఇతర దళిత నాయకులు పాల్గొన్నారు. వారితో మాట్లాడుతూ, కొంతమంది ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో గణతంత్ర వేడుకల్లో అంబేడ్కర్ చిత్రపటాన్ని పెట్టకపోవడం పై తమ ఆందోళన వ్యక్తం చేశారు. పాఠశాలల్లో, ప్రజా ప్రతినిధులు మాత్మ గాంధీ, ఇతర నేతల చిత్రపటాలు పెట్టి, డా. బి.ఆర్. అంబేడ్కర్ చిత్రాన్ని ఉంచడంలో విఫలమవుతున్నారని పేర్కొన్నారు. వారు అన్నారు, "రెండు సంవత్సరాల 18 నెల 11 రోజులు కష్టపడి, తన కుటుంబాన్ని త్యాగం చేసి, భారతదేశానికి రాజ్యాంగాన్ని అందించిన మహనీయుని అవమానించడం సహించలేము. ఈసారి కూడా అంబేడ్కర్ చిత్రపటానికి అవమానం జరిగితే నిరసన కార్యక్రమాలు చేయడం తప్పదు, మరియు సంబంధిత వారిపై చర్యలు తీసుకుంటాము." ఈ కార్యక్రమంలో బంజారా యువన సంఘం జిల్లా అధ్యక్షులు గోపాల్ నాయక్, బీఎస్పీ జిల్లా నాయకులు శ్యామ్ రావు దొండుజి దుర్గే, అంబేడ్కర్ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు విజయ్ ఉగ్రే, కోశాధికారి నాగ్ సేన్ ఉగ్రే పాల్గొన్నారు.

# చలి బోనాలు సమర్పించుకున్న కుంటాల ఆడ పడుచులు



**కుంటాల, జనవరి 25(ప్రజా జ్యోతి) :** కుంటాల మండల కేంద్రంలో ఈ రోజు ఉదయం గజ్జలమ్మ ఆలయ ప్రాంగణంలో ముత్యాలమ్మ దేవికి దీపదూప నైవేద్యములతో ప్రతి ఇంటి ఆడపడుచు ఆ దేవి యొక్క చల్లని దీవెనలు తమ పై ఉండాలని మరియు పాడి పంటలు సమృద్ధిగా పండాలని నిష్ట తో ఉదయాన్నే తలంటు స్నానం చేసి అమ్మవారికి ఇష్టమైన నైవేద్యం మరియు ప్రసాదాలను అమ్మవారికి సమర్పించారు.

# ఓటు వజ్రాయుధం

- ఘనంగా 16వ జాతీయ ఓటరు దినోత్సవం



**నేరడిగొండ జనవరి 25 (ప్రజాజ్యోతి) :** అదిలాబాద్ జిల్లా నేరడిగొండ మండలం కుమారి గ్రామంలో ఈరోజు 16 వ జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా కుమారి గ్రామంలో ర్యాలీ మరియు మానవహారం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ అగ్గిమల్ల గోదావరి–లస్మన్న, మాట్లాడుతూ, దేశ భవిష్యత్తును మార్చే వజ్రాయుధం ఓటు అని నచ్చని ప్రభుత్వాన్ని ఐదేళ్లకోసారి మార్చేందుకు నమ్మిన పాలకులను నిలబెట్టేందుకు రాజ్యాంగం ప్రజలకు ఇచ్చిన అధికారమిది. కానీ ఓటు వేసేందుకు చాలామంది ఆసక్తి చూపడం లేదు. నేనొక్కడిని వేయకుంటే ఏమవుతుంది. అనుకుంటే అసమర్థులు రాజమేలుతారు. అని 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావాలి. అని తెలియజేశారు. అనంతరం గ్రామ ఉప సర్పంచ్ లిఆడెపు రవి మాట్లాడుతూ, ఓటరు ప్రతిజ్ఞ ఓటున జన్మహక్కు నా ఓటు నా బాధ్యత అని 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు కూడా ఓటర్ నమోదు జాబితాలో నమోదు చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, అగ్గిమల్ల గోదావరి–లస్మన్న, ఉప సర్పంచ్ ఆడెపు రవి, వార్డు సభ్యులు, గ్రామస్తులు దొరికి మురళి గౌడ్, పోతరెడ్డి, లస్మన్న,సీతన్న.కారోబార్ రాజు, ఉషాన్న, తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఖానాపూర్ లోజాతీయ ఓటు హక్కు దినోత్సవ ర్యాలీ



**ఖానాపూర్ జనవరి 25 (ప్రజా జ్యోతి) :** జాతీయ హోటకు దినోత్సవ సందర్భంగా జిల్లా ఖానాపూర్ మండల కేంద్రంలో ఆదివారం ఉదయం రాలి నిర్వహించారు ఈ సందర్భంగా ర్యాలీలో పాల్గొన్న ఎమ్మార్వో సుజాత రెడ్డి మాట్లాడుతూ 16 ఓటు దినోత్సవాన్ని ప్రతి ఒక్క పౌరుడు తమ ఓటు హక్కు వినియోగా క్రమాన్ని తెలుసుకొని ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు ప్రతి ఒక్కరికి ఓటు హక్కుపై అవగాహన కల్పించాల్సిన బాధ్యత ప్రజాస్వామ్యంలో అందరికీ ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో ఖానాపూర్ మండల పరిషత్ అధికారి చిక్యాల రత్నాకర్ రావు తహసిల్ ఆర్ఐలు నగేష్, సత్యనారాయణ అంగన్వాడి ఉపాధ్యాయులు విద్యార్థులు పట్టణ పౌరులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల ఆర్థికాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

- సర్పంచ్ మడావి రాజేష్





**తిర్యాణి, జనవరి 25 (ప్రజాజ్యోతి) :** మహిళల ఆర్థికాభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని తిర్యాణి సర్పంచ్ మడావి రాజేష్ పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో డ్వాక్రా మహిళా సంఘాల సభ్యులకు 'ఇందిరా మహిళా శక్తి' పథకం కింద మంజూరైన చీరలను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించి, ఆర్థిక స్వావలంబన సాధించాలన్నదే ప్రభుత్వ ప్రధాన ఆశయమని తెలిపారు. ప్రభుత్వ పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చేని కుమార్, వెలుగు సీసీ తిరుపతి, వీఓ సభ్యులు మరియు డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ రూల్స్ పాటించడం వాహన దారుల సామాజిక బాధ్యత

వేములవాడ, జనవరి 24 (ప్రజా జ్యోతి):
జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల సందర్భంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో వేములవాడలో అరైవ్.. అలైవ్.. అలర్ట్ కార్యక్రమంలో భాగంగా రన్ ఫర్ రోడ్ సేఫ్టీ 2కే వాకథాన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ



మహేష్ బి. గితే ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ట్రాఫిక్ రూల్స్ పాటించడం ప్రతి వాహనదారుడి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. హెల్మెట్, సీట్‌బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని, డ్రంక్ అండ్ డ్రైవ్‌కు దూరంగా ఉండాలని సూచించారు. చిన్న తప్పిదాలే పెద్ద ప్రమాదాలకు కారణమవుతున్నాయని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. విద్యార్థుల రోడ్డు భద్రతా డ్యాన్స్ ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. నో హెల్మెట్.. నో పెట్రోల్ కార్యక్రమాన్ని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ వివరించారు. రోడ్డు సేఫ్టీ అంటే లైఫ్ సేఫ్టీ అని ఎస్పీ మహేష్ బి. గితే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజలు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎన్నికల సామాగ్రి తనిఖీ

కరీంనగర్ బ్యూరో, జనవరి 24( ప్రజాజ్యోతి)
కరీంనగర్ నగరపాలక సంస్థ కార్యాలయంలో శుక్రవారం రోజు కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ ఎన్నికల నిర్వహణ సామాగ్రిని తనిఖీ చేసి పరిశీలించారు. జరగబోయే మున్సిపల్ కార్పోరేషన్ ఎన్నికల నిర్వహణ లో ఉపయోగించే రిటర్నింగ్ ఆఫీసర్లు, అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్లు, ప్రెసిడెంట్ ఆఫీసర్లు, అసిస్టెంట్ ప్రెసిడెంట్ ఆఫీసర్లు, మైక్రో అబ్జర్వర్ లకు



సంబంధించిన నియమ నిబంధనల పేర్లతో పాటు ఎన్నికల నిర్వహణ చట్టం మ్యన్వల్ హాండ్ బుక్కులు, ఎన్నికల నిబంధనల హాండ్ బుక్కులు, ఆర్వో, ఏఆర్వో, పివో ఏపిఓ హాండ్ బుక్కులు, కంటెస్టింగ్ క్యాండెట్స్ నిబంధనల బుక్కులు, అబ్జర్వర్ గైడ్ లైన్స్, ఎన్నికల ఖర్చు మానిటరింగ్ బుక్కులను చెక్ లిస్టు ఆధారంగా కమీషనర్ తనిఖీ చేశారు. అధికారులకు పలు సూచనలు చేస్తూ.ఎన్నికల నిర్వహణ కు మెటిరియల్ సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమీషనర్ వేణు మాధవ్, అధికారులు పాల్గొన్నారు.

## వేములవాడలో మహాశివరాత్రి జాతరకు విస్తృత ఏర్పాట్లు

వేములవాడ,జనవరి,24:( ప్రజాజ్యోతి).
వేములవాడలో రాబోయే మహాశివరాత్రి జాతరనుపురస్కరించుకుని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం విస్తృతఏర్పాట్లుకొనసాగుతున్నాయి... భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ పరిసరాల్లో అవసరమైన అన్ని చర్యలు చేపడుతున్నారు... ఈ క్రమంలో ఎలక్ట్రికల్ ట్రాన్స్‌ఫార్



మర్లకు ఆయిల్ మార్పు పనులు చేపట్టి, నిరంతర విద్యుత్ సరఫరాకు ఏర్పాట్లు చేస్తున్నారు. అదేవిధంగా భక్తుల సౌకర్యార్థం చలువ పందిర్లు ఏర్పాటు చేయడంతో పాటు, ఆలయం మరియు పరిసర ప్రాంతాల్లో అవసరమైన చోట్ల విద్యుత్ దీపాలు ఏర్పాటు చేస్తున్నారు... మహాశివరాత్రి జాతర సందర్భంగా భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో అన్ని శాఖల సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు అధికారులు తెలిపారు...

## రోడ్డు భద్రతా నియమాలు పాటించి ప్రాణాలు కాపాడుకోవాలి

కరీంనగర్ బ్యూరో,జనవరి 24 (ప్రజా జ్యోతి):
37వ జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా ARRIVE – ALIVE అవగాహనా కార్యక్రమంలో భాగంగా కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో శనివారం నగరంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, డీజీపీ ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ARRIVE – ALIVE కార్యక్రమం జిల్లాలో సమర్థవంతంగా అమలవుతోందన్నారు. దేశంలో భారీ సంఖ్యలో ద్విచక్ర వాహనాలు ఉన్న నేపథ్యంలో రోడ్డు ప్రమాదాల్లో తల గాయాలు కాకుండా హెల్మెట్ ధరించడం ద్వారా ప్రాణాలు రక్షించుకోవచ్చని చెప్పారు. వాహనదారులు తమ భద్రతకే కాకుండా ఇతరుల భద్రత పట్ల కూడా బాధ్యత వహించాలని పిలుపునిచ్చారు. ర్యాలీలో పాల్గొన్న వారికి పోలీస్ శాఖ తరపున హెల్మెట్లు పంపిణీ చేశారు. కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం మాట్లాడుతూ, గత ఏడాది కమిషనరేట్ పరిధిలో జరిగిన రోడ్డు ప్రమాదాల్లో 200 మంది మృతి చెందారని, అందులో 40 శాతం మంది ద్విచక్ర వాహనదారులేనని తెలిపారు. మరణించిన వారిలో 90 శాతం మంది హెల్మెట్ ధరించకపోవడమే కారణమని పేర్కొంటూ, రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తే 90 శాతం ప్రమాదాలను నివారించవచ్చని అన్నారు.పోలీస్ పరేడ్ గ్రౌండ్ నుంచి ప్రారంభమైన ఈ బైక్ ర్యాలీ నగరంలోని ప్రధాన కూడళ్ల మీదుగా సాగి తిరిగి పరేడ్ గ్రౌండ్‌లో ముగిసింది. ఈ కార్యక్రమంలో ట్రైనీ ఐపీఎస్ సోహం, అడిషనల్ డీసీపీలు వెంకటరమణ, భీంరావు, ఏసీపీలు వెంకటస్వామి, యాదగిరిస్వామి, ఇన్స్పెక్టర్లు, పోలీస్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాల సాధనకు చర్యలు

సుల్తానాబాద్ జనవరి 24 (ప్రజా జ్యోతి)
జిల్లాలోని ప్రతి విద్యార్థికి కనీస విద్యా ప్రమాణాలు అందేలా పటిష్ఠ కార్యాచరణ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష స్పష్టం చేశారు. పబ్లిక్ పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించే దిశగా ప్రత్యేక తరగతులు నిర్వహిస్తూ విద్యార్థులను సమగ్రంగా సిద్ధం చేయాలని అధికారులకు, ఉపాధ్యాయులకు ఆదేశించారు.
శనివారం సుల్తానాబాద్ మండలంలో విస్తృతంగా పర్యటించిన కలెక్టర్ పూసాల గ్రామంలోని ఎంపీపీఎస్ పాఠశాల, పల్లె దవాఖానా, భూపతిపూర్ లోని కేజీబీవీ, బీసీ బాలుర గురుకుల పాఠశాల, సుల్తానాబాద్ అంబేద్కర్ చౌరస్తా, గర్రెపల్లి లోని ఎస్సీ రెసిడెన్షియల్ కళాశాలను సందర్శించి విద్య, వసతులు, అభివృద్ధి పనుల పురోగతిని పరిశీలించారు.
భూపతిపూర్ కేజీబీవీలో 10వ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి ప్రతి విద్యార్థి కనీసం 90 శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించేలా కార్యాచరణ రూపొందించాలని కలెక్టర్ సూచించారు. పాఠశాల కాంపౌండ్ వాల్ మరమ్మత్తు పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పూసాల ఎంపీపీఎస్ పాఠశాలలో ప్రాథమిక విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్సులు పంపిణీ చేసిన కలెక్టర్,



చిన్న తరగతుల నుంచే పటిష్ఠ విద్యాబేస్ ఏర్పడేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని పేర్కొన్నారు. ఎఫ్.ఆర్.ఎస్ విధానం ద్వారా హాజరు నమోదు తప్పనిసరిగా అమలు చేయాలని స్పష్టం చేశారు. పాఠశాలలో ఎఫ్.ఎల్.ఎన్ అమలు తీరుపై కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు.గర్రెపల్లి ఎస్సీ రెసిడెన్షియల్ కళాశాలలో నిర్వహిస్తున్న పర్యావరణ పరీక్షలను కలెక్టర్ పరిశీలించారు. కళాశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. రాబోయే పబ్లిక్ పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించేందుకు రెగ్యులర్ స్టడీ అవర్స్‌ను కచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు.
అదేవిధంగా సుల్తానాబాద్ అంబేద్కర్ చౌరస్తా నుంచి గర్రెపల్లి వరకు బీటీ రోడ్డు నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలని కలెక్టర్ ఆదేశించారు. రోడ్డు విస్తరణ పనులు ఎలాంటి ఆటంకాలు లేకుండా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని, విస్తరణలో భాగంగా ఇండ్లు కోల్పోయిన బాధితులను తరలించి పాత ఇండ్ల కూల్చివేత పనులు రెండు రోజుల్లో పూర్తి చేయాలని స్పష్టం చేశారు. సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి కాంపౌండ్ వాల్ నిర్మాణానికి అవసరమైన నిధుల కోసం ప్రతిపాదనలు పంపాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ తహసీల్దార్ బషీరుద్దీన్, మున్సిపల్ కమిషనర్ రమేష్, ఎంపీడీవో సమ్మిరెడ్డి, ఆర్&బీ డీఈ రవి కిరణ్, ఏఈ గుణశేఖర్ రెడ్డి, కేజీబీవీ ఎస్‌వో స్వప్న, ఏఈపీఆర్, బీసీ రెసిడెన్షియల్ పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్‌తో పాటు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ గర్ల్స్ ఇ-టెక్నో పాఠశాల 'తరంగ్' వార్షికోత్సవ వేడుకలు ఘనంగా

కరీంనగర్ టౌన్, జనవరి 24 (ప్రజా జ్యోతి):
అల్ఫోర్స్ గర్ల్స్ ఇ-టెక్నో పాఠశాల వార్షికోత్సవ వేడుకలు 'తరంగ్' పేరుతో కరీంనగర్ నగరంలోని




రేకుర్తి రోడ్డులో గల ఒక ప్రైవేట్ వేడుక మందిరంలో ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎల్ఆర్ఏటీ చైర్‌పర్సన్, అడిషనల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జ్ శ్రీమతి డి. సాధన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.విద్యార్థులకు ప్రాథమిక దశ నుంచే నైతిక విలువల పట్ల అవగాహన కల్పించాలని, సమాజాభివృద్ధికి దోహదపడేలా వారిని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని ఆమె అన్నారు. నేటి పోటీ ప్రపంచంలో సమాజంపై అవగాహనతో పాటు చక్కటి ప్రణాళికలు రూపొందించుకుని ముందుకు సాగితే విద్యార్థులు సుస్థిరమైన స్థాయిని సాధించగలరని తెలిపారు. తల్లిదండ్రులు కూడా పిల్లలకు అవసరమైన వనరులు సమకూర్చుతూ నిరంతరం ప్రోత్సహించాలని సూచించారు. సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో వినోదంతో పాటు చదువుపట్ల ఆసక్తి పెరుగుతుందని, క్రమశిక్షణతో పాటు అంకితభావం కలిగిన విద్యార్థులకు అద్భుతమైన భవిష్యత్తు ఉంటుందని పేర్కొన్నారు. తల్లిదండ్రుల మాటలను పాటిస్తూ, ఉపాధ్యాయులు బోధించిన విషయాలను సాధన చేస్తే ఘన విజయాలు సాధించవచ్చని ఆమె అన్నారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో డాక్టర్ వి. నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నాణ్యమైన విద్య అందుతోందని ప్రశంసించారు.ఈ సందర్భంగా అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులకు అన్ని విధాలా ప్రోత్సాహం అందించడంతో పాటు తరగతి గదిలో బోధించిన విషయాలను పునశ్చరణ చేసుకోవడం ఎంతో అవసరమన్నారు. విద్యార్థులు మొబైల్ ఫోన్లకు దూరంగా ఉండి పుస్తక పఠనాన్ని అలవాటు చేసుకోవాలని సూచించారు.



తల్లిదండ్రులు పిల్లల ప్రతిభను గుర్తించి నైతిక విలువలు పెంపొందించేందుకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. జాతీయ బాలికల దినోత్సవం పురస్కరించుకుని నిర్వహించిన అవగాహన కార్యక్రమాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. వార్షిక ప్రణాళికలో భాగంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కెల్విన్ ఆసుపత్రిలో అరుదైన 'మెడ నరాల' సర్జరీ విజయవంతం

### తొలిసారిగా అత్యంత క్లిష్టమైన బ్రేకియల్ ప్లెక్సస్ ప్లాస్టిక్ సర్జరీ
### 8 గంటల పాటు శ్రమించి సూక్ష్మ శస్త్రచికిత్స చేసిన నిపుణుల




కరీంనగర్ టౌన్, జనవరి 24( ప్రజాజ్యోతి)
కరీంనగర్ జిల్లా వైద్య రంగంలో ఒక అరుదైన మైలురాయి నమోదైంది. నగరంలోని కెల్విన్ ఆసుపత్రి వైద్యులు అత్యంత క్లిష్టమైన, అరుదైన మెడ నరాల (బ్రేకియల్ ప్లెక్సస్) ప్లాస్టిక్ సర్జరీని విజయవంతంగా నిర్వహించి, ఒక సామాన్య వ్యక్తికి పునర్జన్మ ప్రసాదించారు. రాజధానిలోని కార్పొరేట్ ఆసుపత్రులకు మాత్రమే పరిమితమైన ఈ అత్యాధునిక చికిత్సను స్థానికంగా అందుబాటులోకి తెచ్చి కరీంనగర్ వైద్యులు తమ ప్రతిభను చాటారు.
నర్సింహులకు పునర్జన్మ.. రాజన్న సిరిసిల్ల జిల్లా బొప్పాపూర్ గ్రామానికి చెందిన నర్సింహులు గతంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. ఈ ప్రమాదంలో మెడ నుంచి చేతికి వెళ్లే ప్రధాన నరాలు తెగిపోవడంతో, ఆయన కుడి చేయి పూర్తిగా స్పర్శ కోల్పోయి నిర్జీవంగా మారింది. సాధారణంగా ఇటువంటి సంక్లిష్ట సమస్యలకు చికిత్స పొందాలంటే హైదరాబాద్ లోని నిమ్స్ వంటి అగ్రశ్రేణి సంస్థలపైనే ఆధారపడాల్సి వచ్చేది. కానీ, బాధితుడి ఆర్థిక స్థితిగతులు, అవసరాన్ని గుర్తించిన కెల్విన్ ఆసుపత్రి వైద్యులు ఈ సవాలును స్వీకరించారు. ఎనిమిది గంటల సుదీర్ఘ పోరాటం.. ప్రముఖ ప్లాస్టిక్ సర్జన్ డాక్టర్ అశోక్ రెడ్డి సారథ్యంలో డాక్టర్ రామ్ ప్రభు, డాక్టర్ సురేష్ కుమార్ చింత, డాక్టర్ త్రివిక్రమ్ బందం సుమారు ఎనిమిది గంటల పాటు నిరంతరాయంగా శ్రమించిఈ మైక్రో సర్జరీని పూర్తి చేశారు. దెబ్బతిన్న నరాలను సూక్ష్మ పద్ధతిలో పునర్నిర్మించడం ద్వారా, చేయి మళ్లీ సాధారణ స్థితికి వచ్చేలా చేశారు. ప్రస్తుతం రోగి కోలుకుంటున్నారని, ఫిజియోథెరపీ ద్వారా త్వరలోనే పూర్తిస్థాయిలో చేతిని ఉపయోగించగలుగుతారని వైద్యులు ధీమా వ్యక్తం చేశారు.జిల్లా వాసులకు వరప్రదాయిని ఖరీదైన, సంక్లిష్టమైన ఈ శస్త్రచికిత్సను అతి తక్కువ ఖర్చుతో జిల్లా కేంద్రంలోనే అందుబాటులోకి తీసుకురావడం పట్ల సర్వత్రా ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి. "హైదరాబాద్ వెళ్లాల్సిన అవసరం లేకుండానే మాకు మెరుగైన వైద్యం అందించారు" అని రోగి కుటుంబ సభ్యులు కతజ్ఞతలు తెలిపారు. ఈ ఘనతతో కరీంనగర్ జిల్లా వైద్య రంగం మరో మెట్టు ఎక్కినట్లయింది. ఈ విజయం భవిష్యత్తులో మరిన్ని సూపర్ స్పెషాలిటీ సేవలు జిల్లా కేంద్రంలోనే అందుబాటులోకి వచ్చేందుకు మార్గం సుగమమైంది. వైద్య రంగంలో ఇది ఒక కీలకమైన ముందడుగు డా. సురేష్ కుమార్ చింత చైర్మెన్, కెల్విన్ హాస్పిటల్, కరీంనగర్ "కరీంనగర్ జిల్లాలోనే కాకుండా ఉత్తర తెలంగాణ వైద్య రంగంలో ఇది ఒక కీలకమైన ముందడుగు. ఇప్పటివరకు హైదరాబాద్లోని నిమ్స్ వంటి సంస్థలకే పరిమితమైన బ్రేకియల్ ప్లెక్సస్ వంటి అత్యంత క్లిష్టమైన మెడ నరముల శస్త్ర చికిత్సను మా కెల్విన్ హాస్పిటల్లో విజయవంతంగా నిర్వహించడం గర్వకారణం. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, అనుభవజ్ఞులైన వైద్య బందం, రోగి కేంద్రిత సేవలే మా విజయానికి మూలం. సామాన్య ప్రజలకు భారంగా మారకుండా, తక్కువ వ్యయంతో సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలను జిల్లా కేంద్రంలోనే అందించడమే మా లక్ష్యం. భవిష్యత్తులో కూడా ఇలాంటి అరుదైన, క్లిష్టమైన శస్త్ర చికిత్సలను కరీంనగర్లోనే అందుబాటులోకి తీసుకొచ్చి, ప్రజలు మెరుగైన వైద్యం కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా చేస్తాం."

## అన్నదాతలను కడుపులో పెట్టుకొని కాపాడుకుంటాం.

- చొప్పదండి నియోజకవర్గం వాటర్ హబ్ గా తీర్చిదిద్దుతాను.
- చివరి మడి వరకు సాగునీరు అందించి పంటలు కాపాడుకుంటాం.
- జనవరి మాసంలోనే పంటలకు సాగునీరు విడుదల
- నారాయణపూర్ రిజర్వాయర్ నిర్వాసితులను అన్ని రకాలుగా ఆదుకుంటాం.

గంగాధర జనవరి 24(ప్రజా జ్యోతి)

చొప్పదండి నియోజకవర్గం లోని రైతులకు ఏ కష్టం రాకుండా కడుపులో పెట్టి కాపాడుకుంటామని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. ఎల్లంపల్లి ప్రాజెక్టు నుండి గంగాధర మండలం నారాయణపూర్ రిజర్వాయర్ కు శనివారం నీటిని విడుదల చేయడంతో కాంగ్రెస్ నాయకులతో కలిసి రిజర్వాయర్ పంపుల వద్ద ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రత్యేక పూజలు చేసి గోదావరి జలాలకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యం మాట్లాడుతూ.. చొప్పదండి నియోజకవర్గంలో చివరి మడి వరకు సాగునీరు అందించి పంటలు ఎండిపోకుండా కాపాడుకుంటామని భరోసా ఇచ్చారు. రైతులు కోరకముందే వారి అవసరాన్ని దృష్టిలో పెట్టుకొని జనవరి మాసంలోనే సాగు నీటిని విడుదల చేయించినట్లు తెలిపారు. గత బిఆర్ఎస్ పాలనలో పంటలకు నీళ్లు అందించాలని ధర్నాలు, రాస్తారోకాలు చేస్తే అక్రమ కేసులు పెట్టి, అర్ధరాత్రి అరెస్టులు చేశారని గుర్తు చేశారు. రైతులకు నీళ్లు ఇవ్వకుండా అరిగోస పెట్టారని





గుర్తు చేశారు. మార్చి నెల కంటే ముందు నీళ్లు విడుదల చేసిన పరిస్థితి ఆనాడు లేదని ఎద్దేవా చేశారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత రెండేళ్లలో జనవరి మాసంలోనే ముందస్తుగా సాగునీటిని విడుదల చేయించినట్లు తెలిపారు. చొప్పదండి నియోజకవర్గాన్ని వాటర్ హబ్ గా మార్చుతామని స్పష్టం చేశారు. నారాయణపూర్ రిజర్వాయర్ నిర్వాసితులను అన్ని రకాలుగా ఆదుకుంటామన్నారు. ఇప్పటికే రూ లో. 23.50 కోట్లు మంజూరు చేయించినట్లు. రానున్న రోజుల్లో 20 కోట్లు మంజూరు చేయించనున్నట్లు తెలిపారు. సంబంధిత భూసేకరణ పనులను వేగవంతం చేయించి నిర్వాసితులకు పరిహారం అందించడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. తాను కోరగానే ఎల్లంపల్లి ప్రాజెక్టు నుండి నారాయణపూర్ రిజర్వాయర్కు వారి జలాలను విడుదల చేయించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో మాజీ చైర్మన్ వెలిచాల తీర్మల్ రావు , సర్పంచ్లు సంఘం మండల అధ్యక్షుడు ముద్దం నగేష్, సర్పంచ్లు దీకొండ బాబ లక్ష్మి మధు,ఎడవెల్లి శశిధర్ రెడ్డి, వేముల భాస్కర్, పడాల రాజన్న, రేండ్ల శ్రీనివాస్,బారరాజు ప్రభాకర్ రెడ్డి, బాస వేణి శ్రీనివాస్, బిర్ల ఆనంద్, తిరుపతి, నాయకులు దుబ్బాసి బుచ్చయ్య,సాగి అజయ్ రావు, బుర్గు గంగన్న రోమాల రమేష్ మరియు రైతులు పాల్గొన్నారు.

## పేదవారి ఆత్మగౌరవ ప్రతీక ఇందిరమ్మ ఇల్లు


- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
- మోడల్ ఇందిరమ్మ ఇల్లు ప్రారంభించిన రాష్ట ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

కోనరావుపేట:జనవరి.24(ప్రజాజ్యోతి)
పేదవారి ఆత్మగౌరవ ప్రతీక ఇందిరమ్మ ఇల్లు అని రాష్ట్ర ప్రభుత్వ విప్



ఆది శ్రీనివాస్ అన్నారు..శనివారం కోనరావుపేట మండలం కనగర్తి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లు గృహ ప్రవేశంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొని లబ్ధిదారులకు నూతన వస్త్రాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో ప్రజా సంక్షేమం ధ్యేయంగా ముందుకు పోతుందని అన్నారు.. ఇప్పటికే నిర్మాణలు శరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు.. ఇందిరమ్మ ఇల్లు కట్టుకున్న వారు సంతోషంగా తాము పదిలంగా అల్లుకున్న ఇందిరమ్మ ఇల్లు అనీ ఆనందంతో అంటున్నారని విప్ పేర్కొన్నారు.ప్రజా ప్రభుత్వంలో పేద ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని, ఆనాడు చేసినట్లుగా నేడూ గృహ ప్రవేశ సమయంలొ నూతన వస్త్రాలు పెట్టడం జరిగిందని గుర్తు చేశారు కొనరావుపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య , కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు కేతిరెడ్డి జగన్మోహన్ రెడ్డి , మండల అధ్యక్షులు ఫిరోజ్ పాషా ,సర్పంచ్ మల్యాల స్వామి దాస్ , ఉపసర్పంచ్ శేఖర్ , తహసిల్దార్ వరలక్ష్మి ,ఎంపీడీవో స్నిగ్ధ , తదితరులు పాల్గొన్నారు

## ఐపీఎస్ అధికారిణి శేషాద్రిని రెడ్డి ఆదర్శ వివాహం



వేములవాడ, జనవరి, 24:(ప్రజాజ్యోతి).
వేములవాడ లో పనిచేసి బదిలీ పై,హైదరాబాద్,వెళ్లిన ఏ.ఎస్పీ, శేషాద్రినిరెడ్డి, వివాహం,ఎలాంటి ఆడంబరం లేకుండాయాదా ద్రిభువనగిరి, జిల్లాచౌటుప్పల్,సబ్,రిజిస్టర్,కార్యాలయంలోవివాహంచేసుకొన్నారు... చౌటుప్పల్ మండలం లింగారెడ్డి గూడెంకి చెందిన యువ ఐపీఎస్ అధికారినిశేషాద్రినిరెడ్డి,కడపజిల్లాకుచెందినఐఏఎస్అధికారిశ్రీకాంత్ రెడ్డి.కుత్బుల్లాపూర్,డీ.సీ.పీ.,గాఉన్న,శేషాద్రినిరెడ్డి,ఐ.ఏ.ఎస్,ట్రైనింగ్,లోఉన్న శ్రీకాంత్ రెడ్డి,వివాహాని హాజరై,పలువురు,ఉన్నతాధికారులు,కుటుంబసభ్యులు,శేషాద్రినిరెడ్డిదంపతులనుఆశీర్వాదించారు...

## నూతన దంపతులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే నాయిని దంపతులు



**హనుమకొండ జిల్లా ప్రతినిధి, జనవరి 25, (ప్రజా జ్యోతి):** హనుమకొండకు చెందిన ప్రముఖ వైద్యులు మధుకర్ రెడ్డి–శాలిని దంపతుల కుమార్తె నిశ్చితార్థ వేడుక అంబాలా పట్టణంలోని పీఎస్?ఆర్ గార్డెన్స్?లో శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి కుటుంబ సమేతంగా హాజరై కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## 16వ జాతీయ ఓటర్ల దినోత్సవం





**పరకాల, జనవరి 25, (ప్రజా జ్యోతి) :** 16వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని పరకాల పట్టణంలోని గవర్నమెంట్ జూనియర్ కాలేజ్?లో శనివారం ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డా.కన్నం నారాయణ, రెవెన్యూ డివిజన్ అధికారి పరకాల ఒ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది జాతీయ ఓటర్ల దినోత్సవం ముఖ్య భావన "మై ఇండియా – మై ఓట్" అని తెలిపారు. భారత రాజ్యాంగం ప్రకారం 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరునికి ఓటు హక్కు కల్పించబడిందని, ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. ఓటు వినియోగం ద్వారా దేశ అభివృద్ధి, సామాజిక మార్పు సాధ్యమవుతుందని యువత అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమం తహసిల్దార్ టీ. విజయలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఆమె అసిస్టెంట్ ఎలక్టోరల్ ఆఫీసర్?గా వ్యవహరించారు. అనంతరం 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులకు ఎపిక్ కార్డులను పంపిణీ చేశారు. అలాగే నిరంతరం ఓటు హక్కును వినియోగించుకుంటున్న సీనియర్ సిటిజన్ ఓటర్లను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సూర్య ప్రకాష్ (ఎలక్షన్ డిప్యూటీ తహసిల్దార్), భద్రయ్య (ఎలక్షన్ సీనియర్ అసిస్టెంట్), రాంబాబు (ఎలక్షన్ ఆపరేటర్), ఆర్?డీఓ కార్యాలయ సిబ్బంది, తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది, బూత్ లెవల్ ఆఫీసర్లు మరియు పరకాల పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీ మేడారం మహా జాతర కోసం కేంద్ర ప్రభుత్వం తాజాగా 3 కోట్ల 70 లక్షల నిధులను విడుదల

బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి



**నర్సంపేట జనవరి 25(ప్రజా జ్యోతి) :** నర్సంపేట భారతీయ జనతా పార్టీ నర్సంపేట పట్టణ అధ్యక్షుడు గూడూరు సందీప్ ఆధ్వర్యంలో వరంగల్ రోడ్ సర్కిల్ లో భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన బిజెపి శ్రేణులు ఈ సందర్భంగా వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర పర్యాటక గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖలు సంయుక్తంగా రూ. 3.70 కోట్లను 2026 జనవరి 23న విడుదల చేశాయి.కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి, కేంద్ర మంత్రి బండి సంజయ్,చొరవతో ఈ నిధులు మంజూరయ్యాయి. ఈ నిధులను జాతరలో భక్తులకు అవసరమైన కనీస వసతులు,తాత్కాలిక ఏర్పాట్లు పారిశుధ్య పనుల కోసం వినియోగించనున్నారు.కేంద్ర పర్యాటక శాఖ ఇప్పటికే 'గిరిజన సర్క్యూట్' పథకం కింద మేడారం దాని పరిసర ప్రాంతాల(ములుగు,లక్నవరం, బొగత జలపాతం మొదలైనవి) అభివృద్ధికి సుమారు రూ. 80 కోట్లు వెచ్చించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో.. కాంటెస్ట్ అభ్యర్థి కంభంపాటి పుల్లారావు,రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వడ్డేపల్లి నరసింహారాములు, సీనియర్ నాయకులు కూనమల్ల పృధ్విరాజ్,కుంభం కోమల్ రెడ్డి,బాల్నే జగన్, పంజాల శ్రీరామ్,జూలూరి మనీష్ గౌడ్,దుగ్యాల సమ్మయ్య,మాజీ కౌన్సిలర్ వీరన్న,మల్యాల సాంబమూర్తి, భాషబోయిన రాజు,యువమోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్,పట్టణ ప్రధాన కార్యదర్శి సూత్రపు సరిత, తాళ్ల పెల్లి రాము, మహిళా మోర్చా నాయకురాలు మార్గ సంధ్యారాణి, ప్రత్యక్ష సింగ్,ఉపాధ్యక్షులు ఠాకూర్ విజయ్ సింగ్,కందగట్ల నాగరాజు, వరంగంటి రాజ్ కుమర్, బట్టు మదన్,గంధం రాజు,ముత్యాల శ్రీనివాస్,మాస్ శివ, బానోతు రాజేందర్, దొంతరబోయిన రమేష్, చిలువేర్ అన్వేష్,సామల ప్రవీణ్ కుమార్, పురాని దేవేందర్,పురాని రాజు,కార్యకర్తలు పాల్గొన్నారు.



## మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కృషితో మండల తహసిల్దార్ కార్యాలయ భవనానికి 3.25 కోట్లు మంజూరు

హర్షం వ్యక్తం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు మండల ప్రజలు



**ఎల్కతుర్తి జనవరి 25 (ప్రజా జ్యోతి) :** హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలో నూతన తహసిల్దార్ కార్యాలయ భవన నిర్మాణానికి రాష్ట్ర ప్రభు త్వం రూ.3.25 కోట్ల నిధులు మంజూరు చేసింది. ఈ నిధుల మంజూరుకు తెలంగాణ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ప్రత్యేక కృషి,చొరవ ఫలితంగా సాధ్యమైందని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ ఈ అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ముఖ్యమంత్రి కార్యాలయం, రెవెన్యూ శాఖ అధికారులతో సమన్వయం చేసి నిధులు మంజూరు చేయించడంలో కీలక పాత్ర పోషించారు. భూ సేవల కమిషనర్ జిల్లా కలెక్టర్ హన్మకొండ నివేదికల ఆధారంగా ఈ ప్రాజెక్టుకు పరిపాలన అనుమతి మంజూరు చేయబడినట్లు ప్రభుత్వ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని లక్ష్యంతో ఈ నూతన భవన నిర్మాణం చేపట్టనున్నారు. ఇది పూర్తయితే ఎల్కతుర్తి మండల ప్రజలకు రెవెన్యూ సేవలు మరింత సులభంగా అందుబాటులోకి రానున్నాయి ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత దగ్గరగా చేరాలనే ఉద్దేశంతో ఈ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయించాము. ఎల్కతుర్తి అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మంత్రి పొన్నం ప్రభాకర్ కి కృతజ్ఞతలు తెలిపారు.

## ఉపాధి హామీ చట్టంపై కేంద్రం కక్ష పేదల పొట్ట కొట్టడమే బిజెపి లక్ష్యం

యువజన కాంగ్రెస్ హుస్నాబాద్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల చైతన్య కుమార్



**ఎల్కతుర్తి జనవరి 25 (ప్రజా జ్యోతి) :** ఎల్కతుర్తి మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం గాంధీ పేరుతో వచ్చిన ఉపాధి హామీ చట్టాన్ని చెరిపేయాలని ప్రయత్నం చేస్తుందని ఎర్రోళ్ల చైతన్య మండల కేంద్రంలో మాట్లాడుతూ, విబిజి రామ్ జి, చట్టంతో కూలీలకు కష్టాలు తప్పవని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. నిరుపేదల సంక్షేమం కోసం యూపీఏ ప్రభుత్వం 2005లో రూపొందించిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పై కేంద్రంలోని మోదీ ప్రభుత్వం కక్ష ఘటిస్తుందని చైతన్య ఆగ్రహం వ్యక్తం చేశారు. గత యూపీఏ సర్కార్ గ్రామీణ నిరుపేదల సంక్షేమం కోసం పగడ్బందీగా ఉపాధి హామీ చట్టం అమలు చేసిందని పేర్కొన్నారు. గాంధీ పేరును చెరిపేయాలని కుట్రతో బిజెపి ప్రభుత్వం ఇప్పుడు దానిని రద్దు చేసిందని విమర్శించారు. ఎం జి నరిగా పథకం గ్రామీణ జీవనోపాధి భద్రతకు మూల స్తంభం గా ఉందని అభివర్ణించారు. ఈ పథకంలో ఏటా దేశవ్యాప్తంగా 5 కోట్ల కుటుంబాల ఉపాధి పొందుతాయని గుర్తు చేశారు. దీనివల్ల గ్రామాల్లో వలసలను తగ్గించడంతోపాటు పేదలు బలహీన వర్గాల జీవన ప్రయాణాలు పెంచే వెసులుబాటు కలిగిందని తెలిపారు. గతంలో ఈ పథకం కింద నిధులను కేంద్రమే భరించిందని, కానీ కొత్త చట్టం ద్వారా 40 శాతం బడ్జెట్ కోతపెట్టే రాష్ట్రాల మీద భారం మోపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామ పంచాయితీల హక్కులను తీసేశారని ఆరోపించారు. వి,బిజి, రామ్ జి చట్టం వల్ల ప్రజలు అనేక ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. ఈ చట్టం వల్ల కేంద్రం నోటిపై చేసే బడ్జెట్ కేటాయిస్తేనే ప్రజలకు పని లభిస్తుందని తెలిపారు. గతంలో ఏ గ్రామంలోనైనా పని కోరే వీలు ఉండేదని ప్రస్తుతం చట్టం వల్ల కేంద్రం ఎంపిక చేసిన పంచాయతీలలో మాత్రమే పనిచేయవలసి ఉంటుందని అన్నారు. గతంలో ఏడాది పొడవున పని కల్పించే వారికి ఇప్పుడు వ్యవసాయ సీజన్లో 60 రోజుల పనులపై నిషేధం విధించారని తెలిపారు. దీనివల్ల కూలీలకు పనులు తగ్గే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో పనులు గ్రామసభలో నిర్ణయించగా ప్రస్తుతం ఢిల్లీ నిర్ణయం పై ఆధారపడి ఉంటాయని వివరించారు పాత చట్టంలో గ్రామసభలు పంచాయతీలు ఉపాధి పనుల కోసం ఖర్చులను నిర్ణయిస్తే ఇకపై పనులను నిధులను కేంద్ర ప్రభుత్వమే నిర్ణయిస్తుందని చెప్పారు. గతంలో పనులు గ్రామ ఆస్తులుగా ఉండగా లేడు కాంట్రాక్టర్ ఆధారిత ప్రాజెక్టులుగా మారబోతున్నాయని వారు దీయబట్టారు దీనివల్ల కనీస వేతనాల కన్నా తక్కువ చెల్లించే కూలీలను దోపిడీకి గురి చేసే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. కొత్త చట్టముతో మహిళల ఉపాధి అవకాశాలు తగ్గడం దళిత ఆదివాసి కుటుంబాలు తీవ్రంగా నష్టపోతాయని వెల్లడించారు. కొత్త చట్టం వల్ల పంచాయతీలు కేవలం నిర్ణయాలు అమలుపరిచే సంస్థలుగా మారి స్థానిక పనులపై నిర్ణయాధికారులను కోల్పోతాయన్నారు. విబి, జిరామ్ జి,చట్టాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని చైతన్య డిమాండ్ చేశారు.

## అగ్రంపహాడ్ సమ్మక్క సారలమ్మ కమిటీ ప్రమాణ స్వీకారం

జాతరను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే ఆదేశాలు







**ఆత్మకూరు, జనవరి 25 (ప్రజాజ్యోతి) :** అగ్రంపహాడ్ సమ్మక్క సారలమ్మ కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే మాట్లాడుతూ.. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. జాతర పరిసర ప్రాంతాలను అధికారులతో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు. అనంతరం శ్రీ సమ్మక్క సారలమ్మ తల్లులను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర చైర్మన్‌గా వంచ రంగారెడ్డి, మరియు డైరెక్టర్లు, అభివృద్ధి కమిటీ సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు. జాతర పాలకవర్గం మరియు అధికారులు సమన్వయంతో జాతరని విజయవంతం చేయాలని కోరారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. జాతర పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలని కోరారు. భక్తుల రాకపోకలు, తాగునీరు, వైద్య సదుపాయాలు, పారిశుధ్యం, విద్యుత్ వంటి అన్ని ఏర్పాట్లు సమర్థవంతంగా చేపట్టాలని సూచించారు. జాతరను శాంతియుతంగా, విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా జాతర ప్రాధాన్యత పెంచేలా కృషి చేద్దామని, మనందరి బాధ్యత అని అన్నారు. పాలక వర్గ సభ్యులు సేవకుల పనిచేయాలని, ప్రతి ఒక్కరు టీం వర్క్ చేద్దామని అన్నారు.

## దేశ ప్రధాని నరేంద్ర మోడీ ప్రజల మనిషి ప్రజల కోసమే నిరంతరం పనిచేసే గొప్ప మహనీయులు

డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి





**నర్సంపేట జనవరి 25 (ప్రజా జ్యోతి) :** నర్సంపేట భారతీయ జనతా పార్టీ నర్సంపేట పట్టణ మన్ కీ బాత్ ఇంచార్జ్ కాసుల నాగేంద్రబాబు ఆధ్వర్యంలో సరోజినీ దేవి రోడ్డులోని బూత్ 167 లో ప్రధాని నరేంద్ర మోడీ మనసులోని మాట 130 ఎపిసోడ్ ను పట్టణ బిజెపి నాయకులతో వీక్షించిన డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి నరేంద్ర మోడీ తన మాటలను వివరించిన డాక్టర్ గోగుల ప్రతాప్ రెడ్డి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన రేడియో కార్యక్రమం 'మన్ కీ బాత్' 130వ ఎపిసోడ్ ద్వారా 2026 జనవరి 25న దేశ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు అన్నారు.

**ఈ ఎపిసోడ్ లోని ముఖ్యాంశాలు దేశ ప్రజలకు వివరించారు:**

గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు: జనవరి 26న జరగనున్న గణతంత్ర దినోత్సవ వేడుకల గురించి ప్రస్తావిస్తూ దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.జాతీయ ఓటర్ల దినోత్సవం: 18 ఏళ్లు నిండిన యువత ఓటు హక్కు నమోదు చేసుకోవాలని, ఇది ప్రజాస్వామ్యంలో కీలకమైన మైలురాయి అని పేర్కొన్నారు.

**నాణ్యతకు ప్రాధాన్యం (క్వాలిటీ ఫస్ట్):** భారతీయ ఉత్పత్తులు ప్రపంచ స్థాయి నాణ్యతతో ఉండాలని, "జీరో డిఫెక్ట్" మంత్రాన్ని పాటించాలని పిలుపునిచ్చారు.

స్టార్టప్ ఎకోసిస్టమ్: భారతదేశం ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద స్టార్టప్ హబ్?గా ఎదిగిందని, స్పేస్, సెమీకండక్టర్స్ వంటి వినూత్న రంగాల్లో యువత రాణిస్తున్నారని ప్రశంసించారు.రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం: హిమాచల్ ప్రదేశ్ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అక్కడి ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు.

**ఈ కార్యక్రమంలో....**సీనియర్ నాయకులు కూనమల్ల పృధ్విరాజ్, కుంభం కోమల్ రెడ్డి, జూలూరి మనీష్ గౌడ్,మల్యాల సాంబమూర్తి,ఎక్స ఎంపీటీసీ భాషబోయిన రాజు,యువమోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్,పట్టణ ప్రధాన కార్యదర్శి సూత్రపు సరిత, తాళ్ల పెల్లి రాము, మహిళా మోర్చా నాయకురాలు మార్గ సంధ్యారాణి, ప్రత్యక్ష సింగ్, ఉపాధ్యక్షులు ఠాకూర్ విజయ్ సింగ్, కందగట్ల నాగరాజు, వరంగంటి రాజ్ కుమర్, బట్టు మదన్,గంధం రాజు,ముత్యాల శ్రీనివాస్,మాస్ శివ, బానోతు రాజేందర్, దొంతరబోయిన రమేష్, చిలువేర్ అన్వేష్, సామల ప్రవీణ్ కుమార్, పురాని దేవేందర్, పురాని రాజు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి పరామర్శ

కాంగ్రెస్ పార్టీ మండల ఇన్చార్జి పొన్నం అనూప్





**ఎల్కతుర్తి జనవరి 25 (ప్రజా జ్యోతి) :** ఎల్కతుర్తి మండల యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అంబాల శ్రీకాంత్ వారి తండ్రి అంబాల రాజమౌళి ఇటీవల మరణించగా విషయం తెలుసుకున్న ఎల్కతుర్తి మండల కాంగ్రెస్ పార్టీ మండల ఇన్చార్జి పొన్నం అనూప్ ఆదివారం వారి నివాసానికి వెళ్లి మృతుని పటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించడం జరిగింది. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కష్ట సమయంలో వారికి భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సుకినే సంతాజీ, టిపిసిసి సభ్యులు బొమ్మనపల్లి అశోక్ రెడ్డి, సర్పంచులు కాంగ్రెస్ పార్టీ నాయకులు సీనియర్ కార్యకర్తలు యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## క్యాలెండర్ ఆవిష్కరణ



**పరకాల, జనవరి 25, (ప్రజాజ్యోతి) :** తెలంగాణ రైతు రక్షణ సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా క్యాలెండర్?ను పరకాల ఫర్టిలైజర్స్ పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ డిలర్స్ వెల్ఫర్ అసోసియేషన్ అధ్యక్షులు గందె వెంకటేశ్వర్లు చేతుల మీదుగా ఆదివారం పరకాల అరుణ ఫర్టిలైజర్స్ పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ షాప్ నందు ఘనంగా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు రక్షణ సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు వరికెల కిషన్ రావు ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించుకోగా ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల సమస్యల పరిష్కారానికి తెలంగాణ రైతు రక్షణ సమితి నిరంతరం కృషి చేస్తుందని, రైతుల హక్కుల పరిరక్షణే లక్ష్యంగా ముందుకు సాగుతుందని తెలిపారు. రైతులకు ఉపయోగపడే విధంగా కార్యక్రమాలు చేపడుతూ, ప్రభుత్వానికి రైతుల సమస్యలను ఎప్పటికప్పుడు తెలియజేస్తామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఫర్టిలైజర్స్ అండ్ సీడ్స్ కంపెనీ ప్రతినిధులు ప్రకాష్, మల్లారెడ్డి, దయాకర్, కుమారస్వామి, గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.


## పూర్ణ చారి ఇంటింటి ప్రచారం



**పరకాల, జనవరి 25, (ప్రజా జ్యోతి):** రానున్న మున్సిపల్ ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఆదివారం రోజు పరకాల మున్సిపాలిటీలోని 9వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించిన తొమ్మిదవ వార్డు తాజా మాజీ కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణాచారి, బూత్ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, రాజు, బిక్షపతి, రాజయ్య, రవి,అనిల్, మరియు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## నియోజకవర్గంలో ముమ్మరంగా వివిధ అభివృద్ధి పనులు

- 80 కోట్లతో పట్టణంలో అభివృద్ధి పనులు
- మీడియా సమావేశంలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



**నర్సంపేట, జనవరి 25 (ప్రజా జ్యోతి) :** నర్సంపేట నియోజకవర్గంలో ముమ్మరంగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. నేడు పట్టణంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ నేడు మేము చేస్తున్న అభివృద్ధి పనులు వారే తెచ్చామని సిగ్గు లేకుండా చెప్పుకుంటున్నారని,సాధారణ ఎలక్షన్ లకు పది రోజులు మందు జీవో తెచ్చి ప్రజలను మభ్య పెట్టాలని చూస్తే తగిన గుణపాఠం ప్రజలు చెప్పారని, అయినా వారికి బుద్ధి రాలేదని అన్నారు .పట్టణంలో 80 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు, ప్రస్తుతం పనులు పురోగతిలో ఉన్నాయని అన్నారు.నియోజకవర్గంలో 3500 ఇండ్లు వివిధ దశలల్లో ఉన్నాయని,వారి హయాంలో 10 సంవత్సరాల్లో ఒక్క ఇల్లు ఐనా కట్టించారా అని అన్నారు. నూతన రేషన్ కార్డులు కూడా మంజూరు ఇచ్చామని,గత ప్రభుత్వంలో కనీసం రేషన్ కార్డులు కూడా ఇవ్వలేదని అన్నారు. గత ప్రభుత్వంలో ప్రతీ నెల జీతాలు కూడా ఇవ్వలేని దుస్థితికి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను తీసుకు వచ్చారని,అయిన కూడా నేడు ఒక్కొక్కటిగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని అన్నారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు,పట్టణ నాయకులు పాల్గొన్నారు.

# రువ్వుగట్టు దేవస్థానంలో నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం ప్రత్యేక పూజలు

నార్కట్ పల్లి, జనవరి 25 ( ప్రజా జ్యోతి):
ప్రముఖ ప్రసిద్ధ క్షేత్రం శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా నిర్వహించిన గణపతి పూజా కార్యక్రమంలో నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్వామివారిని దర్శించుకుని, నియోజకవర్గ ప్రజలంద



రికీ సుఖసంతోషాలు ఆరోగ్యం, శాంతి సమృద్ధిగా ఉండాలని ప్రార్థించారు. బ్రహ్మోత్సవాలు భక్తుల ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని పెంపొందించే మహత్తర కార్యక్రమాన్ని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అర్చకులు పోతులపాటి రామలింగేశ్వర శర్మ, ఆలయ చైర్మన్ వారాల రమేష్, ఆలయ ఈవో సాల్వాది మోహన్ బాబు,సర్పంచ్ నేతకాని కృష్ణయ్య, ఉప సర్పంచ్ జలంధర్ రెడ్డి, గడుసు శశిధర్ రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు బత్తుల ఉషయ్య, ఎస్సై పందిరి విష్ణు మూర్తి, శీను బాబు, పుల్లెంల అచ్చాలు గౌడ్, డైరెక్టర్లు ప్రజ్ఞాపురం సత్యనారాయణ, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# మైనారిటీ గురుకులాల్లో ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల

భువనగిరి,జనవరి 25 (ప్రజాజ్యోతి)
"భువనగిరి జిల్లాలోని అన్ని మైనారిటీ రెసిడెన్షియల్ సంస్థల్లో,5వ తరగతి,నుంచి ఇంటర్మీడియట్ వరకు ప్రవేశాలు ప్రారంభమ య్యాయని ఆర్ఎల్‌సీ నల్గొండ శ్రీకాంత్ గంద్ర తెలిపారు.ఈ సంస్థల్లో ఉచిత




విద్య,వసతి, ఇతర సౌకర్యాలు కల్పించబ డుతున్నాయని ఆయన తెలిపారు.గత 9 సంవత్స రాలుగా ఈ సంస్థలు విజయ వంతంగా నడుస్తున్నా యని, నాణ్యమైన విద్యను అందిస్తు న్నాయని ఆయన పేర్కొ న్నారు.యాదాద్రి భువనగిరి జిల్లాలో అలేర్ బాలికల భువనగిరి,చౌటుప్పల్ బాలుర మైనారిటీ రెసిడె న్షియల్ పాఠశాలలు ఉన్నాయని,ఈ మూడు పాఠశాలలూ విద్యా, క్రీడా రంగాల్లో రాణిస్తున్నా యని ఆయన తెలిపారు. ముస్లిం మైనారిటీ వర్గాల ప్రజలుఈ అవకాశాన్ని వినియోగిం చుకోవాలని ఆయన,విజ్ఞప్తి చేశారు. ప్రవేశాలకు సంబంధించి మరింత సమాచారం కోసం సంబంధిత ప్రిన్సిపాల్స్‌ను సంప్రదించాలని లేదా 7331170858 అనే నంబరుకు ఫోన్ చేయాలని ఆయన కోరారు."

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ఆలేరు జనవరి 25 (ప్రజా జ్యోతి)
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో విశ్వభారతి ఉన్నత పాఠశాలలో 2004..2005 సంవత్సరంలో పదవ తరగతి చదివిన విద్యార్థులు ఆదివారం ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు



గతంలో జరిగిన పాఠశాలలో జరిగిన సంఘటనలు తీపి జ్ఞాపకాలను ఇతర విషయాలను గుర్తుచేసుకొని సంతోషంగా ఆనందించారు. అనంతరం అప్పటి ఉపాధ్యాయులను ఆనాటి విద్యార్థులు శాలువతో ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయులతో విద్యార్థులు కలిసి సంక్షిప్త భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొప్పుల బాపురెడ్డి, రమాదేవి, అధ్యాపక బృందం బుచ్చిరెడ్డి ,సత్యనారాయణ ,ఉపేందర్ ,శ్రీను, శ్రీదేవి, నళిని, ఉమా, శేఖర్ ,సుజాత, లక్ష్మి విద్యార్థిని విద్యార్థులు, శివరాత్రి ప్రదీప్, బేతి మహేందర్, శ్రీను, యాట కిషోర్, బొడ్డు గౌతమ్, సుధాకర్ ,నరేష్ ,అరుణ కిరాణం, అనురాధ ,షబానా బేగం, స్వాతి ,రజిని, ప్రియ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే బొల్లం బేషరతుగా క్షమాపణ చెప్పాలి

## జిల్లా ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షులు కాంగ్రెస్ నాయకులు కారింగుల అంజన్ గౌడ్

కోదాడ టౌన్,జనవరి 25 (ప్రజా జ్యోతి):
ఉత్తమ్ దంపతులపై మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ చేసిన అనుచిత వ్యాఖ్యలు ఉపసంహరించుకొని బేషరతుగా క్షమాపణ చెప్పాలని జిల్లా ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు కారింగుల అంజన్ గౌడ్ పేర్కొన్నారు.ఆదివారం ఆయన మాట్లాడుతూ తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా దేశం కోసం సేవలం దించిన కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి పై వ్యక్తిగతంగా చేసిన వ్యాఖ్యలు రాజకీ యాలలో సరికావున్నారు. అభివృద్ధి తమ శ్వాసగా, కోట్ల రూపాయల నిధులతో ఉత్తమ్ పద్మావతి రెడ్డి దంపతులు కోదాడ, హుజూర్నగర్ నియోజకవర్గాలను అభివృద్ధి చేస్తున్నారని అటువంటి వ్యక్తులపై చౌకబారు విమర్శలు చేయడం సిగ్గుచేటు అన్నారు. ఇటువంటి



మాటలు రాజకీయాలలోకి రావాలనుకుంటున్న యువతపై చెడు ప్రభావాన్ని చూపిస్తాయి అన్నారు. బహిరంగ సభలో మాట్లాడేటప్పుడు నియంత్రణతో మాట్లాడాలని హితవు పలికారు.తక్షణమే మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ తన వ్యాఖ్యలను ఉపసంహరించుకుని క్షమాపణ చెప్పాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు.

# శవ రాజకీయాలు మానుకో - బొల్లం మల్లయ్యకు మునగాల కాంగ్రెస్ హెచ్చరిక"

మునగాల జనవరి 25 (ప్రజా జ్యోతి):– బొల్లం మల్లయ్య యాదవ్ వ్యాఖ్యలపై మునగాల మండల కాంగ్రెస్ పార్టీ నిరసన
మునగాల మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో టీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య





యాదవ్ చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ నిరసన కార్యక్రమం నిర్వహించారు.
ఈ సందర్భంగా జైపాల్ రెడ్డి మాట్లాడుతూ, కర్ల రాజేష్ మృతిని అడ్డం పెట్టుకొని శవ రాజకీయాలు చేయడం అత్యంత ఖండనీయమ న్నారు. గత ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి 50 వేల మెజారిటీతో తీర్పు ఇచ్చినా మల్లయ్య యాదవ్‌కు ఇంకా బుద్ధి రాకపోవడం దురదృష్టక రమన్నారు. పోలీస్ వ్యవస్థపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడటం సరికాదని హెచ్చరించారు.
టీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో దళితులను మోసం చేశారని, ఎస్సీ–ఎస్టీ అట్రాసిటీ కేసులు పెరిగాయని, సీఎం రిలీఫ్ ఫండ్‌లో అవినీతి జరిగిందని గుర్తు చేశారు. దళిత బంధు పేరుతో దళితులను మభ్యపెట్టిన ఘనత మీ ప్రభుత్వానికే దక్కుతుందని విమర్శించారు.
కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో దళితులకు న్యాయం జరుగుతోందని, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి ఉన్నారని తెలిపారు.
మంత్రి, ఎమ్మెల్యేలను విమర్శించే స్థాయి మల్లయ్య యాదవ్‌కు లేదని, ఇకనైనా శవ రాజకీయాలు మానుకోవాలని హెచ్చరించారు.
ఈ కార్యక్రమంలో భాగంగా బస్టాండ్ సెంటర్‌లో బొల్లం మల్లయ్య యాదవ్ దిష్టిబొమ్మను దహనం చేశారు.మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల జైపాల్ రెడ్డి, మునగాల గ్రామ సర్పంచ్ నల్లపాటి ప్రమీల శ్రీనివాస్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాసర్ల కోటేశ్వరరావు, కిసాన్ సెల్ అధ్యక్షులు బచ్చు అశోక్, మునగాల గ్రామ శాఖ అధ్యక్షులు కొమ్ము ఈదరావ్, బరాకతి గూడెం గ్రామ శాఖ అధ్యక్షులు సామెల్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తక్కెళ్ళపాటి సాయి, రేపాల లక్ష్మీనర సింహస్వామి దేవాలయ చైర్మన్ సారిక రామయ్య, మునగాల గ్రామ ఉపసర్పంచ్ కాసర్ల వెంకటేశ్వర్లు, ఐఎన్టీయూసీ అధ్యక్షులు కాసర్ల శ్రీనివాస్, విజయ రాఘవపురం సర్పంచ్ సుంకర పిచ్చయ్య, కలకోవా మాజీ ఎంపీటీసీ సభ్యులు గన్న నరసింహారావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉప్పుల జానకి రెడ్డి, ఓరుగంటి రవి, బెజవాడ సీతారాములు, దేవినేని రవి, దేవినేని నాగేశ్వరరావు,శెట్టి గిరి, గుండు నాగేశ్వరరావు, అక్కినపల్లి రవి, మేడిపల్లి సతీష్, యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు సోమపంగ గోపి, పనస విజయ్, లంజపల్లి శ్రీను, మండల కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# క్రీడాకారులు మంచి స్నేహభావం కలిగి ఉండాలి

## చిలుకు ఫౌండేషన్ చైర్మన్ సమాజాన్ని నిరోషా స్వామి

ఆలేరు జనవరి 25 (ప్రజా జ్యోతి)
గ్రామంలో ఉన్న యువత మంచి ఐక్యతతో టోర్నమెంట్ సక్సెస్ చేయడంతో పాటు క్రీడాకారులు మంచి స్నేహ భావం కలిగి ఉండాలని చిలుకు ఫౌండేషన్ చైర్మన్ చిలుకు నీరోషా స్వామి అన్నారు. శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని షారాజీపేట గ్రామంలో గ్రామస్థాయి క్రికెట్ పోటీలను నిర్వహించగా ఈ సందర్భంగా క్రికెట్ విజేతగా చేగువీర టీం మొదటి బహుమతి జై భీమ్ టీం ద్వితీయ బహుమతిగా గెలుపొందారు. ఫౌండేషన్ ఆధ్వర్యంలో వారికి శుభాకాంక్షలు తెలియజేసి క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. అనంతరం మాట్లాడుతూ



క్రీడలతో పాటు చదువులు ఉన్నత స్థాయిలో ఉండాలన్నారు. గ్రామంలో ఏ క్రీడ నిర్వహించిన తమ వంతు సహాయ సహకారం తప్పకుండా ఉంటదని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిరబోయిన వెంకటేష్, రచ్చ రామ్ నరసయ్య, మోరిగాడి అశోక్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.




# ప్రతి అక్షరం ప్రజల కోసం "ప్రజాజ్యోతి"

## – ఎస్ఐ-2 కె. లైలా

భూదాన్ పోచంపల్లి, జనవరి 25 (ప్రజాజ్యోతి)
ప్రతి అక్షరం ప్రజల శ్రేయస్సు కోసం కృషి చేయాలన్న సంకల్పంతో ప్రజాజ్యోతి పత్రిక పని చేస్తూనే ఉండాలని భూదాన్ పోచంపల్లి ఎస్ఐ–2 కె. లైలా అన్నారు. ఆదివారం రోజున 2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎస్ఐ–2 కె. లైలా చేతుల మీదుగా ఆవిష్కరించారు.
ఈ సందర్భంగా, ఆమె మాట్లాడుతూ ప్రజాజ్యోతి పత్రిక నిరంతరం ప్రజా సమస్యలపై కథనాలు ప్రచురించి, ప్రజల మన్ననలు పొందుతూ సమాజానికి సేవ చేయాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో పోచంపల్లి విలేకరి కొండమడుగు కృష్ణస్వామి, కానిస్టేబుల్‌లు అంకిత, సోని పాల్గొన్నారు.

# Dr ధైద నాగరాజు కు జన చైతన్య అవార్డు పురస్కారం

నార్కట్ పల్లి, జనవరి 25 ( ప్రజా జ్యోతి ):
అనాధల ఆకలికి చిరునామా, అత్యవసర రక్తదానానికి చిరునామా, ఊరులో ఓటర్ కీ నిజాయితీ నేర్పే చిరునామగా మారిన మనం "స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు డా ధైద నాగరాజు కీ జనయేత్రి ఫండేషన్ ఆధ్వర్యంలో మిర్యాలగూడ లో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనం లో ముఖ్య అతిధులు మిర్యాలగూడ డి స్ పి రాజశేఖర్ రాజు, ప్రపంచ రికార్డ్ బ్లడ్ డోనర్ సంపత్ కుమార్,రాష్ట్ర పతి అవార్డు గ్రహిత సజీదాఖాన్, సినీ హాస్య నటుడు సుమన్ శెట్టి ఆధ్వర్యంలో జానయేత్రి వ్యవస్థాపకులు డాక్టర్ మునీర్ అహ్మద్ షేరిప్ తమ సంస్థ ద్వారా డా ధైద నాగరాజు కీ శిల్డ్ తో సత్కరించారు.సభలో మునీర్ అహ్మద్ షేరిఫ్ మాట్లాడుతూ నార్కెట్ పల్లి మండల కేంద్రం లో



ఎన్నో సేవ కార్యక్రమలు నిర్వహించడంతో పాటు జనాలను ధర్మం, నిజాయితీ వైపు నడుపుతూ రాష్ట్ర ప్రజలను చేతన్య పరుతుస్తూ అందరికి ఆదర్శంగా నిలుస్తున్నాడు అని అన్నారు.మనం స్వచ్ఛంద సంస్థ ద్వారా 480రోజుల నుండి ఎందరో ఆనాధలకు బాటసారులకు ఆకలి కీ ప్రతిరూపంగా నిలుస్తున్నాడు.2000మందికి పైగా రక్తం ఇప్పిచ్చి ప్రాణాలను కాపాడిని వ్యక్తి,ఇంతే అభివృద్ధి కొనసాగాలని అనుకుంటే ప్రతివక్కరు మనం స్వచ్ఛంద సంస్థ కీ చేయూతను ఇస్తే సరిపోతుంది అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పలు స్వచ్ఛంద సంస్థ ల అధ్యక్షులు పాల్గొన్నారు.

# కోదాడ పట్టణ సీఐపై నోరు జార్చిన బొల్లం మల్లయ్య యాదవ్

## ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలంటూ ఉగ్ర నిరసన

## డీఎస్పీకి వినతిపత్రం రంగా థియేటర్ వద్ద మాజీ ఎమ్మెల్యే దిష్టిబొమ్మ దగ్ధం

కోదాడ టౌన్, జనవరి 25 (ప్రజా జ్యోతి):
కోదాడ పట్టణ సీఐ శివశంకర్‌పై అనుచిత, అవమానకర వ్యాఖ్యలు చేసి గిరిజన, ఎస్సీ, ఎస్టీ వర్గాల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీసిన మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్‌పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద తక్షణమే కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ ఆదివారం కోదాడ పట్టణంలో ఉగ్ర నిరసన చేపట్టారు. ఎల్‌హెచ్‌పీఎస్, గిరిజన యువత నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో, డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. అనంతరం పట్టణంలోని రంగా థియేటర్ సమీపంలో బొల్లం మల్లయ్య యాదవ్ దిష్టిబొమ్మను దగ్ధం చేసి ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా నాయకులు మండిపడ్డారు.ప్రజల రక్షణ కోసం పనిచేసే పోలీస్ అధికారిపై, పైగా ఎస్సీ, ఎస్టీ వర్గాలను కించపరిచేలా వ్యాఖ్యలు చేయడం అత్యంత దారుణమని విమర్శించారు. ప్రజాస్వామ్య దేశంలో ఇటువంటి మాటలు మాట్లాడే వ్యక్తులు ప్రజా జీవితంలో ఉండే అర్హత కోల్పోయారని ఘాటు వ్యాఖ్యలు చేశారు.రాజకీయ హోదా ఉందని చట్టాన్ని తుంగలో తొక్కడం సహించబోమని స్పష్టం చేశారు. బొల్లం మల్లయ్య యాదవ్‌పై వెంటనే అట్రాసిటీ కేసు నమోదు చేసి, కఠిన చర్యలు తీసుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని విస్తరిస్తామని హెచ్చరించారు.గిరిజనుల ఆత్మగౌరవంపై దాడి చేసిన ప్రతి ఒక్కరికి చట్టం గట్టి గుణపాఠం



చెప్పాల్సిందేనని, పోలీస్ శాఖకు అండగా నిలుస్తామని నాయకులు స్పష్టం చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో గిరిజన నాయకులు, యువజన సంఘాల ప్రతినిధులు, ఎల్‌హెచ్‌పీఎస్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని నినాదాలతో కోదాడ పట్టణాన్ని హోరెత్తించారు.

# మాజీ ఎమ్మెల్యే బొల్లం బేషరతుగా క్షమాపణ చెప్పాలి

కోదాడ టౌన్, జనవరి 25 (ప్రజా జ్యోతి):
ఉత్తమ్ దంపతులపై మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ చేసిన అనుచిత వ్యాఖ్యలు ఉపసంహరించుకొని బేషరతుగా క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ పార్టీ 30 వ వార్డు ఇంచార్జ్ బల్దూరి సుధాకర్ డిమాండ్ చేస్తూ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. తన ప్రాణాలను సైతం లెక్కచేయ కుండా దేశం కోసం సేవలందించిన కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి పై వ్యక్తిగతంగా చేసిన వ్యాఖ్యలు రాజకీయాలలో సరికావున్నారు. అభివృద్ధి తమ శ్వాసగా, కోట్ల రూపాయల నిధులతో ఉత్తమ్ పద్మావతి రెడ్డి దంపతులు కోదాడ, హుజూర్నగర్ నియోజకవర్గాలను అభివృద్ధి చేస్తున్నారని అటువంటి వ్యక్తులపై చౌకబారు విమర్శలు చేయడం సిగ్గుచేటు అన్నారు. ఇటువంటి మాటలు రాజకీయాలలోకి రావాలనుకుంటున్న యువతపై చెడు ప్రభావాన్ని చూపిస్తాయి అన్నారు. బహిరంగ సభలో మాట్లాడేటప్పుడు నియంత్రణతో మాట్లాడాలని హితవు పలికారు.తక్షణమే మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ తన వ్యాఖ్యలను ఉపసంహరించుకుని క్షమాపణ చెప్పాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు.



# ప్రజల్లో పట్టున్న నేతలకే పార్టీల గాలం?

## పార్టీల క్షేత్రస్థాయి సర్వేలు, అంతర్గత నివేదికలు

భూదాన్ పోచంపల్లి, జనవరి 25 (ప్రజాజ్యోతి)
మున్సిపల్ ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ రాజకీయ వాతావరణం వేడెక్కుతోంది. ఎప్పటిలానే పార్టీ కార్యాలయాల్లో చర్చలు, అంచనాలు, లెక్కలు మొదలయ్యాయి. అయితే ఈసారి చర్చల దిశ మాత్రం కాస్త భిన్నంగా ఉంది. ఇప్పటివరకు పార్టీ అనుబంధం, సీనియారిటీ, విధేయతకే పెద్దపీట వేసిన ప్రధాన రాజకీయ పార్టీలు ఇప్పుడు కొత్త మార్గాన్ని ఎంచుకుంటున్నట్లు సంకేతాలు కనిపిస్తున్నాయి. "ఈసారి గెలవగలిగేవారే కావాలి" అన్న మాట పార్టీ లోపల బలంగా వినిపిస్తోంది. గత ఎన్నికల్లో ఎదురైన అనుభవాలు పార్టీ నాయకత్వాలను లోతైన ఆలోచనలోకి నెట్టాయి. కేవలం పార్టీ గుర్తు ఉంటే సరిపోదు, ప్రజల్లో పట్టుండాలి, స్థానికంగా ప్రభావం ఉండాలి అన్న నిర్ధారణకు పార్టీలు వచ్చినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ప్రజల్లో మంచి పేరు, స్థానిక సమస్యలపై పట్టు, ఓటర్లతో నేరుగా సంబంధాలు ఉన్న నేతలపై ప్రత్యేక దృష్టి పెట్టారు. పార్టీతో దీర్ఘకాల అనుబంధం లేకపోయినా, ప్రజాభిమానంతో గెలిచే అవకాశాలు ఉన్న నేతలకు కూడా టికెట్ ఇచ్చే అంశంపై జోరుగా చర్చలు జరుగుతున్నాయి. ఇదే ఇప్పుడు పార్టీల వ్యూహాత్మక మార్పుకు కేంద్రబిందువుగా మారింది. ఇప్పటికే కొన్ని ప్రధాన పార్టీలు క్షేత్రస్థాయి సర్వేలు, అంతర్గత నివేదికల ఆధారంగా అభ్యర్థుల సామర్థ్యాన్ని అంచనా వేస్తున్నాయి. వార్డుల వారిగా ఆశావహుల అభ్యర్థుల వివరాలు సేకరించి ఎవరు నిజంగా ప్రజల్లో నిలబడి గెలిచే శక్తి కలిగి ఉన్నారు? ఎవరు కేవలం పేరుకే నేతలు? అన్న అంశాలపై స్పష్టత తెచ్చే ప్రయత్నం సాగుతోంది. దీంతో గెలిచే అవకాశాలు తక్కువగా ఉన్న నేతలకు ఈసారి టికెట్ దక్కకపోవచ్చన్న సంకేతాలు వెలువడుతున్నాయి. మొత్తానికి, రాబోయే మున్సిపల్ ఎన్నికలు పార్టీ గుర్తులకంటే వ్యక్తిగత బలాన్ని పరీక్షించబోయే పోరుగా మారుతున్నాయి. టికెట్ ఆశావహుల్లో ఉత్కంఠ పెరుగుతోంది. ఎవరి పేరు తుది జాబితాలో ఉంటుందోనన్న ఉత్కంఠతో రాజకీయ వర్గాలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నాయి. ముందు ముందు ఈ వ్యూహం పార్టీలకు ఎంతవరకు ఫలిస్తుందో చూడాల్సిందే.

# తాడిచెట్టు పైనుండి పడి గీత కార్మికుడు మృతి

ఆలేరు జనవరి 25 (ప్రజా జ్యోతి)
ప్రమాదవశత్తు తాడిచెట్టు పైనుండి కిందపడి అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన తెల్లవారుజామున జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం దిలావర్పూర్ గ్రామానికి చెందిన గీత కార్మికుడు సీస పాండరీ గౌడ్ (53) రోజు లాగానే ఉదయం తాడిచెట్టు ఎక్కి కళ్ళు గీస్తున్న సమయంలో కాలుజారి కింద పడటంతో



అక్కడికక్కడే మృతి చెందాడు. ప్రభుత్వం వారిని వెంటనే ఆదుకోవాలని కలుగీత కార్మిక సంఘం నాయకులు కొరూతున్నారు.

# బొల్లం తక్షణమే బహిరంగంగా క్షమాపణ చెప్పాలి

## బొల్లం వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం

## టిడిపి పట్టణ అధ్యక్షుడు జనపనేని కృష్ణ

కోదాడ టౌన్,జనవరి 25 (ప్రజా జ్యోతి):
మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి లపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బొల్లం మల్లయ్య యాదవ్ తక్షణమే బహిరంగంగా క్షమాపణ చెప్పాలని తెలుగుదేశం పార్టీ కోదాడ పట్టణ అధ్యక్షులు జనపనేని కృష్ణ డిమాండ్ చేశారు. ఆదివారం కోదాడ పట్టణంలోని



ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టిడిపి, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి మాట్లాడారు. సభ్య సమాజం తలదిం చుకునేలా మల్లయ్య యాదవ్ తన స్థాయిని మరిచి విమర్శించారని గతంలో ఏనాడు కూడా ఇటువంటి వ్యాఖ్యలను వినలేదన్నారు. రాజకీయ నాయకుడు అంటే విలువలతో కూడిన మాటలు మాట్లాడాలే కానీ వ్యక్తిగతంగా దూషణలు చేయడం సరికాదన్నారు. బొల్లం చేసిన వ్యాఖ్యలు తనకు ఎంతో బాధ కలిగించాయన్నారు. తాము తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు వేమూరి నాగేశ్వరరావు, పుల్లూరి శ్రీనివాసరావు, వేమూరి సురేష్, మీసాల భగత్, ఏర్పుల పాపారావు, పాషా, బ్రహ్మయ్య, అమర గాని కృష్ణ, గూడేపు చిరంజీవి, లింగయ్య, రాజేష్, సోమయ్య, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# మత్తులో ప్రయాణం మృత్యువుకు మార్గం

## కోదాడలో రోడ్డు భద్రత, డ్రగ్స్ నిర్మూలనపై అవగాహన

## నియమాలు పాటిద్దాం - ప్రాణాలు కాపాడుకుందాం

కోదాడ టౌన్, జనవరి 25 ( ప్రజా జ్యోతి):
మత్తు పదార్థాలు సేవించి వాహనాలు నడపడం వల్ల ఎంతోమంది అమాయకులు ప్రాణాలు కోల్పోతున్నారని ప్రభుత్వ ఉపాధ్యాయుడు,




సామాజిక కార్యకర్త రాచకొండ ప్రభాకర్ ఆవేదన వ్యక్తం చేశారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా కోదాడ పట్టణంలో రద్దీగా ఉండే పలు కూడళ్లలో ఆయన ప్రజలకు మైకు తో అవగాహన కల్పించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటించాలని కోరారు. ముఖ్యంగా యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనపై నిఘా ఉంచాలని సూచించారు. బాధ్యతాయుతమైన పౌరులుగా వ్యవహరించినప్పుడే ప్రమాద రహిత సమాజం సాధ్యమవుతుందని ఆయన స్పష్టం చేశారు.




# మున్సిపల్ ఛైర్మన్ పై పునరాలోచన చేస్తారా?







- వినయ్ రెడ్డి సతీమణి అనన్యరెడ్డి
- రంగంలోకిదించే ప్రయత్నం లోనాయకులు
- జనరల్ మహిళా రిజర్వ్ కావడంతో ఆలోచన
- ఇంచార్జ్ ఒదలో గెల్పించే అవకాశం !
- రాబోయే ఎమ్మెల్యే ఎన్నికల్లో ఎంతో ఉపయోగం
- అధిష్టాన్నాన్ని ఒప్పిస్తే గెలువు అనుకూలమే

**ఆర్మూర్,(ప్రజాజ్యోతి)** ఆర్మూర్,మున్సిపల్ ఎన్నికలు సమిపిస్తుండడంతో ఆర్మూర్ లో రాజకీయం వేడెక్కుతోంది ఛైర్మెన్ పదవి జనరల్ మహిళా రిజర్వ్ కావడం తో ఆశవహుళ్ళో పోటీ నెలకొంది 36 వార్డుల్లో పోటీ ఉండబోతుంది కాంగ్రెస్ పార్టీ టికెట్ లు టీపీసీసీ అధ్యక్షులు మహేష్ గౌడ్ ఆధ్వర్యంలోసర్వ్ చేపట్టి గెలిచే వారికే బిఫామ్ లు దాక్కే అవకాశం ఉంది కాంగ్రెస్ పార్టీ లో సభ్యత్వం ఉండి పార్టీకి ప్రజలకు సేవచేసేవారికి టికెట్ దక్కే అవకాశం ఉంది ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ గా కొనసాగుతున్న వినయ్ రెడ్డి,కూడా ఆర్మూర్ మున్సిపల్ పై పట్టున్న నాయకుడే కాబట్టి ఇప్పటి నుండే మున్సిపల్ లో పలు కార్యక్రమలతో బిజీగా ఉన్నారు.మున్సిపల్ పీఠం కాంగ్రెస్ వశం కావాలని వార్డులవారిగా ప్రజలాను మమేకం చేస్తున్నారు. ఎమ్మెల్యే గా పోటీ చేసి ఓటమి చెందినప్పటికి దిగులు చెందక పార్టీకి ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వం ప్రకటించిన పథకాలను ప్రజలకు చేరుస్తూ నిత్యం ప్రజల్లోనే ఉంటున్నారు. సిఎం సహాయనిది నుండి అధిక మొత్తం లో ప్రజలకు ఆర్థిక సహాయన్ని అందించారు. ఇంకా అధికారం ఉంటే ఆర్మూర్ అభివృద్ధి ఎంతో చెందేది అధికారం కావాలంటే వినయ్ రెడ్డి సతీమణిని ఆర్మూర్ మున్సిపల్ ఛైర్మెన్ గా రంగంలోకి దించే పునరాలోచన చేస్తారా?

**- కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల మదిలో మాట**

**- ఛైర్మెన్ స్థానం కష్టపడి గెలిపించుకుంటాం**

ఆర్మూర్ మున్సిపల్ ఛైర్మెన్ స్థానం గెలవడం ఇప్పుడు మన ముందున్న లక్ష్యం అసెంబ్లీ ఎన్నికల్లోకాంగ్రెస్ పార్టీనుంచిపోటీచేసి ఓటమి చెందినా వినయ్ రెడ్డి, ప్రస్తుతం ఆర్మూర్ లో అనాదికారికంగా కేవలం ఆయొక్క పార్టీనియోజకవర్గ ఇంచార్జ్ గా మాత్రమే కొనసాగుతున్నారు.అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ అయి నప్పటికీ వినయ్ రెడ్డి కి మాత్రం ప్రోటోకల్ వర్తించడం లేదు అది కార్యకర్తల కు నచ్చడం లేదు అధికారికంగా పనులు ప్రారంభోత్సవాలు చేయడానికి ఇంచార్జ్ ఆ పదవి సరిపోదు అధికారం కావాలంటే వినయ్ రెడ్డి సతీమణి ని మున్సిపల్ఎన్నికల్లో పోటీ చేయించి గెలిపించలని నాయకులు కార్యకర్తలు మనోవేదనలో ఉన్నారు. అధికార హోదా కోసం అలాగే రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే గా గెలవడానికి మరొక్కసారి కాంగ్రెస్ పార్టీని మళ్ళీ అధికారం లోకి తీసుకరావడానికి ఈ పదవి ఎంతో ఉపయోగంగా మరే అవకాశం ఉంది వచ్చిన అవకాశన్ని కళ్ళముందే వదులుకోకుండా వినయ్ రెడ్డి, ని ఒప్పించి అనన్య రెడ్డి,ని గెల్పించుకొని ఆర్మూర్ మున్సిపల్ ఛైర్మెన్ హోదాలో సిటుపై కూర్చోబెడతాం అని వినయ్ రెడ్డి,అభిమానా నాయకులు కార్యకర్తలు తమ ఆవేదన ను పంచుకన్నారు. ప్రస్తుతం ఆర్మూర్ లో పోటీ కి వార్డుల కోసం వెతుకుతున్న ఆశవహులు నోటిఫికేషన్ వస్తే తప్ప వార్డు లా వారీగా ఏ పార్టీ నుంచి ఎవరు పోటీ చేస్తున్నారో తెలిసే అవకాశం ఉంది నోటిఫికేషన్ కోసం ఆశవహులు ఎదురుచూస్తున్నారు.

## ప్రతిఒక్కరు ఓటుకొరకు నమోదు చేసుకోవాలి





**కమ్మర్‌పల్లి జనవరి 25,ప్రజా జ్యోతి.** జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా కమ్మర్ పల్లి మండలం కొనసాంధర్ పాఠశాల లో లో ఓటర్లు ప్లాడ్జ్ చేశారు. 18 సంవత్సరాలు నిండిన అందరు ఓటరుగా నమోదు చేసుకోవాల్ని ఓటు విలువ గురించి విద్యార్థుల వివరించారు.ఇందులో సర్పంచ్ రాకేష్, ఉప సర్పంచ్, హెచ్ఎం మదుపాల్ .ఉపాధ్యాయులు మరియు కార్యదర్శి పాల్గొల్పారు.

# పుట్టిన ఊరికి తిరిగొచ్చిన ఋణం

**- చదువుకున్న పాఠశాల అభివృద్ధికి రూ.15 లక్షలతో దువ్వూరి సంజీవరెడ్డి ఆదర్శ సేవ**





**నిజామాబాద్ రూరల్: జనవరి, 25 (ప్రజా జ్యోతి)** మనిషి ఎంత ఎత్తుకు ఎదిగినా... తన పుట్టిన ఊరు, మొదట అడుగులు వేసిన పాఠశాలను మరిచిపోకూడదని నిరూపించారు. సిరికొండ మండల కేంద్రానికి చెందిన మాజీ సర్పంచ్ దువ్వూరి నర్సయ్య కుమారుడు దువ్వూరి సంజీవరెడ్డి. చిన్ననాటి జ్ఞాపకాలు, చదువు ఇచ్చిన వెలుగు పట్ల కృతజ్ఞతతో ఆయన ముందుకొచ్చి, సిరికొండ జెడ్పిహెచ్ఎస్ సెకండరీ పాఠశాలలో విద్యార్థుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని రూ.15 లక్షల సొంత నిధులతో టాయిలెట్లు, బాత్రూముల నిర్మాణాన్ని చేపట్టడం ప్రశంసనీయంగా మారింది.

**బాల్యం నుంచి బిల్డర్ స్థాయి వరకు ప్రయాణం**

సంజీవరెడ్డి 1989--90 విద్యాసంవత్సరాల్లో సిరికొండ జెడ్పిహెచ్ఎస్ సెకండరీ పాఠశాలలో 8వ తరగతి వరకు విద్యనభ్యసించారు. ఆ తర్వాత 9వ, 10వ తరగతులు ప్రైవేట్ పాఠశాలలో నర్సింగ్‌లో పూర్తి చేశారు.

ఇంటర్మీడియట్‌ను గుంటూరులో, ఇంజినీరింగ్‌ను అనంతపురంలో పూర్తి చేసిన ఆయన, 2000 సంవత్సరం నుంచి 2016 వరకు సాఫ్ట్‌వేర్ రంగంలో విజయవంతంగా పనిచేశారు. అనంతరం బిల్డర్ రంగంలోకి అడుగుపెట్టి, ప్రస్తుతం హైదరాబాద్ మియాపూర్ పరిధిలోని కోకాపేట్ ప్రాంతంలో స్థిరపడి నిర్మాణ రంగంలో తనదైన ముద్ర వేస్తున్నారు.

**పాఠశాల సమస్యలు తెలిసి స్పందన**

సిరికొండ జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో విద్యార్థులకు తగిన టాయిలెట్, బాత్రూమ్ సదుపాయాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకున్న సంజీవరెడ్డి, ఈ సమస్యకు తక్షణమే స్పందించారు. ప్రభుత్వ సహాయం కోసం ఎదురు చూడకుండా, తన సొంత డబ్బులతోనే నిర్మాణ పనులు చేపట్టాలని నిర్ణయించుకున్నారు. ఈ పనులు ఆయన తండ్రి అయిన మాజీ సర్పంచ్ దువ్వూరి నర్సారెడ్డి గారి జ్ఞాపకార్థంగా చేపట్టడం విశేషంగా నిలిచింది.

**గణతంత్ర దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు సందేశం**

గణతంత్ర దినోత్సవం సందర్భంగా పాఠశాలలో విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడిన సంజీవరెడ్డి, "నేను ఈ స్థాయికి చేరుకున్నాను అంటే దానికి ప్రధాన కారణం చదువే. చదువు నన్ను నిలబెట్టింది. మీరు కూడా ఎలాంటి ఆటంకాలకు లోనుకాకుండా చదువును మధ్యలో వదలకుండా ఉన్నత విద్యను అభ్యసించాలి" అని సూచించారు. తల్లిదండ్రులకు గర్వకారణంగా మారేలా, తాము చదువుకున్న పాఠశాలకు మంచి పేరు తీసుకువచ్చేలా విద్యార్థులు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అలాగే భవిష్యత్తులో తామూ ఎదిగిన తర్వాత, తాము చదువుకున్న పాఠశాలలు, పుట్టిన గ్రామాలకు సహాయ సహకారాలు అందించాలని ఆయన ఆకాంక్ష వ్యక్తం చేశారు.

**గతంలోనూ అనేక సేవా కార్యక్రమాలు**

దువ్వూరి సంజీవరెడ్డి సేవలు పాఠశాలకే పరిమితం కావని గ్రామస్తులు చెబుతున్నారు. గతంలో శ్రీలంక రామలింగేశ్వర స్వామి ఆలయంలో భక్తుల సౌకర్యార్థం మహిళలకు 5, పురుషులకు 5 టాయిలెట్లు నిర్మించడంతో పాటు, బట్టలు మార్చుకునేందుకు ప్రత్యేక గదిని కూడా నిర్మించారు. ఈ సేవలు భక్తుల నుంచి విశేష ప్రశంసలు పొందాయి.

**చదువే మూలమని స్పష్టం**

గ్రామానికి సేవ చేయగలుగుతున్నానంటే దానికి మూలం చదువేనని సంజీవరెడ్డి స్పష్టం చేస్తున్నారు. "చదువు వల్లే నేను ఈ స్థాయిలో ఉన్నాను. ప్రతి విద్యార్థి చదువుతో ముందుకు వెళ్లాలి. అప్పుడే గ్రామాలు, సమాజం అభివృద్ధి చెందుతాయి" అని ఆయన పేర్కొన్నారు.

**గ్రామ ప్రజల హర్షం**

పుట్టిన ఊరును, చదువుకున్న పాఠశాలను మరిచిపోకుండా అభివృద్ధి పనులు చేపడుతున్న దువ్వూరి సంజీవరెడ్డి సేవలకు గణతంత్ర దినోత్సవం సందర్భంగా సిరికొండ గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి సేవలు యువతకు ఆదర్శంగా నిలుస్తాయని వారు అభిప్రాయపడ్డారు.

## బాధిత కుటుంబానికి అండగా ముత్యాల సునీల్ కుమార్



**మెండోరా: జనవరి/25 (ప్రజా జ్యోతి)** ఇటీవల జరిగిన ప్రమాదంలో చిట్టెడి చిన్న గంగారం మృతి చెందడంతో ఆ కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయింది. ఈ విషయం తెలుసుకున్న ముత్యాల సునీల్ కుమార్ వెంటనే స్పందించి బాధిత కుటుంబానికి అండగా నిలిచారు. కుటుంబ ఆర్థిక పరిస్థితిని గుర్తించిన ఆయన 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేసి మానవీయతను చాటారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బుట్టడి ప్రమోద్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గంగారెడ్డి, మోహన్ రెడ్డి, రాజన్న, అశోక్, రాజు, మౌలానా, శ్రీనివాస్ పాల్గొన్నారు. ముత్యాల సునీల్ కుమార్ చేసిన సహాయానికి బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## జాతీయస్థాయి హాకీ పోటీలకు తూంపల్లి విద్యార్థుల ఎంపిక

**- రాష్ట్రస్థాయిలో ప్రతిభ.. రాంచీలో జాతీయ పోరుకు సిద్ధం**



**నిజామాబాద్ రూరల్ జనవరి, 25 (ప్రజా జ్యోతి)** వనపర్తి జిల్లాలో ఈ నెల 7 నుంచి 9వ తేదీల వరకు నిర్వహించిన ఎస్ జి ఎఫ్ అండర్--17 రాష్ట్రస్థాయి బాల--బాలికల హాకీ టోర్నమెంట్‌లో సిరికొండ మండలంలోని తూంపల్లి గ్రామానికి చెందిన విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి హాకీ పోటీలకు ఎంపికయ్యారని. పిడి సడక్ నాగేష్ వెల్లడించారు.ఈ టోర్నమెంట్‌లో ఉత్తమ ప్రదర్శనతోకంచర్ల పవన్ రాధారపు రాజశ్రీ జాతీయస్థాయి హాకీ జట్టుకు ఎంపికైనట్లు తెలిపారు.రాంచీలో జాతీయ పోటీలుఎంపికైన ఈ జాతీయస్థాయి హాకీ పోటీలు ఈ నెల 27 నుంచి 31వ తేదీ వరకు ఝార్ఖండ్ రాష్ట్ర రాజధాని రాంచీలో జరగనున్నాయి. రాష్ట్రాన్ని ప్రాతినిధ్యం వహిస్తూ తూంపల్లి విద్యార్థులు జాతీయ వేదికపై తమ ప్రతిభ చాటేందుకు సిద్ధమవుతున్నారు. అభినందనల వెల్లువజాతీయస్థాయి పోటీలకు ఎంపికైన కంచర్ల పవన్, రాధారపు రాజశ్రీలనుసిరికొండ మండల ఎంఈఓ పి. రాములు,ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు ఏ. మనోహర్,ఉపాధ్యాయ బృందం,తూంపల్లి గ్రామ సర్పంచ్ జినుక రాజేందర్,ఉపసర్పంచ్ ఐనాల శ్రీకాంత్, ఏ ఏ పి సి ఛైర్మన్ లత, వీడిసి సభ్యులు గ్రామస్తులు ఘనంగా అభినందించారు.గ్రామానికి గర్వకారణంగ్రామ స్థాయి నుంచి జాతీయస్థాయి వరకు ఎదిగిన ఈ విద్యార్థులు భవిష్యత్ క్రీడాకారులకు ఆదర్శంగా నిలుస్తారని అభిప్రాయపడ్డారు. చదువుతో పాటు క్రీడల్లోనూ ముందుకు సాగితేనే సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని వారు పేర్కొన్నారు.

## జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా ప్రజాస్వామ్యానికి దంత వైద్యుడి సేవ

**మన ఓటు మన హక్కు, మన బాధ్యతగా ప్రచారం: డాక్టర్ జీవన్**



**బాన్సువాడ ఆర్ సి జనవరి 25(ప్రజా జ్యోతి)** ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు ప్రాముఖ్యతను ప్రజల కు చేరువ చేయడంలో రుక్మిణి మల్టీ స్పెషాలిటీ దంత వైద్య శాల ఌ ఇంప్లాంట్ సెంటర్ కీలక పాత్ర పోషిస్తోంది. వైద్య సేవలకే పరిమితం కాకుండా సామాజిక బాధ్యతను భుజా న వేసుకున్న ఈ దంత వైద్య శాల నిర్వాహకులు డాక్టర్ అచ్చు కట్ల జీవన్, పలు సంవత్సరాలుగా "మన ఓటు -- మన హక్కు, ఓటు మనందరి బాధ్యత" అనే నినాదంతో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. జాతీయ ఓటర్ దినోత్సవాన్ని పురస్క రించుకుని ఈసారి కూడా ప్రత్యేక కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఓటు వేసిన ప్రతి ఒక్కరికీ రుక్మిణి మల్టీ స్పెషాలిటీ దంత వైద్యశాలలో ఉచిత దంత పరీక్షలు నిర్వహిస్తూ ప్రజల్లో ఓటింగ్ పట్ల ఆసక్తిని పెంపొందించే ప్రయత్నం చేశారు. డాక్టర్ జీవన్ మాట్లాడుతూ, "ఓటు హక్కు అనేది కేవలం ఒక హక్కే కాదు, అది ప్రతి పౌరుడి బాధ్యత. ఓటు వేయడం ద్వారా మన భవిష్యత్తును మనమే నిర్ణయించుకుంటాం. యువతతో పాటు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటింగ్‌లో పాల్గొనాలి" అని తెలిపారు.వైద్య వృత్తితో పాటు సమాజ హితాన్ని దృష్టిలో పెట్టుకుని చేపడు తున్న ఈ తరహా కార్యక్ర మాలు ఆదర్శంగా నిలుస్తు న్నాయని పలువురు అభి ప్రాయపడ్డారు. ప్రజాస్వామ్య విలువలను ప్రజల్లోకి తీసుకె ళ్లేందుకు ఒకవైద్యుడు ముందుకురావడం అభినందనీయమని స్థానికులు కొనియాడారు. వైద్యం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుతూ, అవగాహన ద్వారా ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా డాక్టర్ జీవన్ చేపడుతున్న ఈ కార్యక్రమం జాతీయ ఓటర్ దినోత్సవానికి మరింత అర్థవంతతను చేకూర్చింది.

# రైతు భరోసా ఎప్పుడు..?

**- యాసంగిలో పెట్టుబడి కోసం రైతుల ఎదురుచూపులు**







**రాజంపేట జనవరి 25 (ప్రజా జ్యోతి)** రాజంపేట మండలంలో యాసంగి సాగు పనులు జోరుగా సాగుతున్నాయి. ఇప్పటికే ఆరుతడి పంటల విత్తనాలు పూర్తికాగా, వరినాట్లు కూడా ముగింపు దశకు చేరుకున్నాయి. అయితే సాగు పనులు ఉధృతంగా సాగుతున్న సమయంలో పెట్టుబడికి చేతిలో డబ్బులు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వానాకాలం సీజన్‌లో అధిక వర్షాలు, చీడపీడల ప్రభావంతో పంటలు దెబ్బతిని దిగుబడులు తగ్గడంతో రైతులు ఆర్థికంగా నష్టపోయారు. ఫలితంగా ప్రస్తుతం యాసంగి పంటల సాగుకు అవసరమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు కొనుగోలు చేయడానికి కూడా చేతిలో చిల్లిగవ్వ లేక అన్నదాతలు అరిగోస పడుతున్నారు. సాగు ఖర్చుల కోసం ఇప్పటికే బ్యాంకుల్లో పంట రుణాలు తీసుకున్న రైతులకు మరోసారి క్రాప్‌లోన్ లభించని పరిస్థితి ఏర్పడింది. చేసేదిలేక ప్రైవేటు అప్పులు, అధిక వడ్డీలకు డబ్బులు తెచ్చి దుక్కులు, ట్రాక్టర్ కిరాయిలు, కూలీల వేతనాలు చెల్లిస్తున్నారు. కొందరు రైతులు పంట చేతికి వచ్చాక డబ్బులు ఇస్తామంటూ ఎరువులు, విత్తనాలను అధిక ధరలకు అప్పుగా తెచ్చుకుంటున్నారు. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వం అందించే రైతు భరోసా సకాలంలో అందితే కొంతలో కొంతైనా ఊరట లభిస్తుందని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. గత వానాకాలం సీజన్‌లో ఎకరానికి రూ.6 వేల చొప్పున రైతు భరోసా అందించగా, ఈ యాసంగి సీజన్‌కు ఇప్పటికీ రైతుల ఖాతాల్లో జమ కాలేదు. సంక్రాంతి వరకు రైతు భరోసా అందజేస్తామని ప్రకటించినప్పటికీ ఇప్పటివరకు అమలు కాకపోవడంతో రైతుల్లో ఆందోళన నెలకొంది. యాసంగి సీజన్ ప్రారంభమై రెండు నెలలు గడుస్తున్నా పెట్టుబడి సాయం అందక రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. సాగు పనులు అత్యంత కీలక దశలో ఉన్నందున ప్రభుత్వం వెంటనే స్పందించి రైతు భరోసా నిధులను విడుదల చేయాలని మండల రైతులు కోరుతున్నారు. కోతి బాలరాజు, గడ్డమీది స్వామి (రైతులు) మాట్లాడుతూ, "వానాకాలం సీజన్‌లో నష్టపోయిన రైతులకు యాసంగి పెట్టుబడి కోసం డబ్బులు లేవు. ఈ సమయంలో రైతు భరోసా అందితేనే సాగు కొనసాగించగలుగుతాం. ప్రభుత్వం సత్వరం చర్యలు తీసుకోవాలి" అని విజ్ఞప్తి చేశారు.

# జాతీయ ఓటర్ దినోత్సవం



**మెండోరా: జనవరి/25 (ప్రజా జ్యోతి)** 16 వ జాతీయ ఓటర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం మెండోర మండల కేంద్రంలో గల తహసిల్దార్ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో కస్తూర్బా పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, కలిసి మెండోరాలో పలు వీధుల గుండా జాతీయ ఓటర్ దినోత్సవ అవగాహన ర్యాలీ నిర్వహించి ఓటరు ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ, భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కు పజాస్వామ్య వ్యవస్థకు ఊపిరి. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడంలో మనం భాగస్వాములవుదాం ఓటరు అవగాహన కలిగి ఉండడం ఎంతో ముఖ్యమైనది 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు కలిగి, తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ప్రజాస్వామ్యంలో ఓటు బలమైన ఆయుధమని అన్నారు. ఎన్నికల సమయంలో తమ ఓటు హక్కును నీతి నిజాయితీ నిబంధనతో ఓటు వేయాలని ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సిబ్బంది, కస్తూర్బా పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ ఓటర్ దినోత్సవం



**కామారెడ్డి ప్రతినిధి జనవరి 26. (ప్రజాజ్యోతి)** జాతీయ ఓటర్ దినోత్సవం 2026 సందర్భంగా నిజాం సాగర్ చౌరస్తా నుండి బస్ స్టాండ్ వరకు ర్యాలీ లో పాల్గొన్న అదనపు కలెక్టర్ విక్టర్, ఆర్డీఓ వీణ ఈ కార్యక్రమం లో పాల్గొన్న తహసిల్దార్ కామర్ రెడ్డి మున్సిపల్ కమిషనర్ డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ డిస్ట్రిక్ట్ ఆఫీసర్ ఆర్కే కాలేజీ, వివిధ కాలేజీల ప్రిన్సిపాల్స్, ఎన్సీసీ క్యాడెట్లు, పిడి మెప్మా,ఐకెపి మహిళలు, బీ.ఎల్.ఓ.లు, వివిధ విద్యార్థులు, వాకర్స్ అసోసియేషన్ పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదానికి మూగజీవి బలి.. తోటి జీవుల ఆవేదన

– వేగంగా నడుపుతున్న వాహనాలు.. గాల్లో కలిసిపోతున్న ప్రాణాలు





**నర్సాపూర్, జనవరి 25 (ప్రజాజ్యోతి)** మనుషుల వేగానికి మూగజీవాలు బలవుతున్నాయి. రోడ్లపై మితిమీరిన వేగంతో దూసుకుపోయే వాహనాలు మూగజీవాల పాలిట మృత్యుపాశాలుగా మారుతున్నాయి. తాజాగా ఆదివారం నర్సాపూర్ పట్టణ కేంద్రంలోని ప్రధాన రహదారిపై ఒక కోతి వాహనం ఢీకొని అక్కడికక్కడే మృతి చెందింది. రోడ్డు దాటే క్రమంలో గుర్తు తెలియని వాహనం బలంగా ఢీకొనడంతో ఆ కోతి ప్రాణాలు కోల్పోయింది. రోడ్డుపై నిర్జీవంగా పడి ఉన్న ఆ కోతిని చూసి తోటి కోతులు అక్కడే గుమిగూడాయి. తమ తోటి జీవి ఇక లేదన్న విషయాన్ని జీర్ణించుకోలేక, ఆవేదనతో రోడ్డు పక్కన మరియు కాంపౌండ్ వాల్ వద్ద కూర్చున్న దృశ్యం వెళ్ళే బాటసారులను కలచివేసింది.

**నియంత్రణ లేని వేగం**

గ్రామ శివార్లలో అటవీ ప్రాంతాలకు సమీపంలో వాహనదారులు వేగ పరిమితిని పాటించకపోవడమే ఇటువంటి ప్రమాదాలకు కారణమవుతోందని స్థానికులు ఆరోపిస్తున్నారు. మూగజీవాలు సంచరించే ప్రాంతాల్లో 'స్పీడ్ బ్రేకర్లు' ఏర్పాటు చేయాలని, వాహనదారులు మానవత్వంతో వ్యవహరించాలని కోరుతున్నారు.

## దైవచింతనతో మానసిక ప్రశాంతత

– ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి





**పటాన్ చెరు/ప్రజాజ్యోతి** ప్రస్తుత పోటీ ప్రపంచంలో మానసిక ప్రశాంతత కోసం ప్రతి ఒక్కరూ దైవచింతన అలవాటు చేసుకోవాలని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం పటాన్ చెరు డివిజన్ పరిధిలోని శాంతినగర్ హనుమాన్ మందిరంలో అఖండ హరి కీర్తన సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 24 గంటల అఖండ హరి కీర్తన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలలో భక్తి భావం, క్రమశిక్షణ పెంపొందించేలా ప్రతి సంవత్సరం అఖండ హరినామ సంకీర్తన కార్యక్రమం ఏర్పాటు చేయడం పట్ల నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, నిర్వహణ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### మండల కేంద్రంలో

## నూతన బోరలను ప్రారంభించిన ఎమ్మెల్యే

– కొనింటి మాణిక్ రావు, డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్





**జహీరాబాద్, జనవరి 25( ప్రజా జ్యోతి న్యూస్ )** నియోజకవర్గ పరిధిలోని ఝర సంఘం మండల కేంద్రంలో బుడగజంగం కాలనీ, కొనింటి రవి వ్యవసాయ క్షేత్రంలో నూతనంగా వేసిన బోరులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాణిక్ రావు ని డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్ ని గ్రామ ప్రజలు పూలమాలతో ఘనస్వాగతం పలికారు. గత ఎన్నో ఏళ్లుగా గ్రామంలో నీటి సమస్య అధికంగా ఉ ఒడడంతో బోరుకు మోటార్ బిగించి గ్రామానికి నీటి సరఫరా చేయడంతో గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వినోద బాల్ రాజ్, బొగ్గుల జగదీశ్వర్, ఉప సర్పంచ్ మమత అనిల్ పటేల్,మాలి పటేల్ సంతోష్ కుమార్, నాగేశ్వర్ సజ్జన్, మాలి పటేల్, ఎజాస్ బాబా, మాలి పటేల్ శ్రీనివాస్, తమ్మలి విజయ్ ప్రకాష్ సింగ్ కుమార్, మహమ్మద్ అజరు, గోపాల్ కుమారి, లక్ష్మీ కాంత్, ఉమేష్, ఠాగూర్ సంజు, గాజుల కృష్ణ, జావిద్ బూమ్ బూమ్, సద్దాం, సోషల్ మీడియా పింటు, దిగంబర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### బీఆర్ఎస్ పార్టీలో చేరిన

## సర్పంచ్ వార్డ్ మెంబర్‌లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు



**జహీరాబాద్, జనవరి 25( ప్రజాజ్యోతి న్యూస్)** ఝరసంఘం మండలం గంగా పూర్ గ్రామ సర్పంచ్ షాహదా బీ, ఉప సర్పంచ్ సుజాత, వార్డ్ మెంబర్ లు మొగలమ్మ, నాగలక్ష్మి, మలన్ బీ, గొల్ల యాదయ్య బాబు మియా సంజీవ్ కుమార్, పాషా, గోరేమియా షకీల్, బస్వరాజ్, కిష్టప్ప తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదివారం బీఆర్ఎస్ పార్టీలో శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు, డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్ సమక్షంలో చేరడం జరిగింది. వారికి గులాబీ కండువా లతో పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే చైర్మన్ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం, మాజీ ఆలయ చైర్మన్ నీల వెంకటేశం, నరసింహా గౌడ్, తుమ్మన్పల్లి సర్పంచ్ సోహిల్ మాజీ సర్పంచ్ లు బస్వరాజ్ పటేల్, ప్రభు పటేల్, నాయకులు సత్యం ముదిరాజ్, గ్రామ మాజీ సర్పంచ్ శివరాజ్ పాటిల్, ఉమేష్ పాటిల్, నజీమ్ పటేల్, మస్తాన్, ధనరాజ్, సామెల్, బక్కప్ప, నర్సింలు, గొల్ల అంజయ్య, బీరప్ప రమేశ్, మోసిన్, గోపాల్, సురప్ప, బాబు రావు, భీమ్ రావు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధికి సహకరిస్తాం



**సిద్దిపేట రూరల్, జనవరి 25,(ప్రజాజ్యోతి) :** గుర్రాలగొంది గ్రామాభివృద్ధికి తమ వంతు గా సహకారం అందిస్తామని గుర్రాలగొంది ఎంప్లాయిస్ యూనియన్ అసోసియేషన్ సభ్యులు అన్నారు. ఆదివారం రోజున నారాయణరావు పేట మండలం గుర్రాలగొంది గ్రామం లోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాల కు వాటర్ ప్యూరిఫయర్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2008 నుండి యూనియన్ నుండి గ్రామానికి సేవలు అందిస్తున్నామని, 2021 కరోనా తర్వాత మళ్లీ యూనియన్ ను కొత్తగా ఏర్పాటు చేశామని గ్రామ ప్రజలకు, పాఠశాల విద్యార్థులకు సహకారం అందిస్తూ అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బాలరాజ్, యూనియన్ అధ్యక్షుడు కోల రాజు, గౌరవ అధ్యక్షుడు గోపాలపురం శంకర్, ప్రధాన కార్యదర్శి మట్టే వెంకట్ రెడ్డి , సభ్యులు రాజేశం, హరిదాస్, శివయ్య, శ్రీనివాస్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## గెలవక ముందు ఒక లెక్క.. గెలిచాక మరొక్క లెక్క..

- – కారు స్టీరింగ్ ఎక్కడ తిరుగుతుంది
- – స్థానిక సంస్థలలో గెలుపొందిన సర్పంచులు ఎక్కడ మొగ్గు
- – వీరి వెనక ఎవరున్నారు గజ్వేల్ పార్టీ ఇన్చార్జ్ లేక ?
- – బిఆర్ఎస్ రహస్యమంతనాలతో కాంగ్రెస్ పార్టీలోకి చేరుతున్నారా వీరిపై పలువురి
- – మనోహరాబాదులో ఖాళీ అవుతున్న టిఆర్ఎస్ వంటేరు దారి ఎక్కడ?





**మనోహరాబాద్, జనవరి 25 ( ప్రజా జ్యోతి)** మెదక్ జిల్లా గజ్వేల్ నియోజకవర్గం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రాతినిధ్యం వహించిన మనోహరాబాద్ మండలంలో బి ఆర్ ఎస్ పార్టీ ఎందుకు ఖాళీ అవుతుందని పలువురు విమర్శిస్తున్నారు. టిఆర్ఎస్ పార్టీ బలోపేతం చేసిన వ్యక్తులు గెలిచిన కాంగ్రెస్ పార్టీలోకి చేరడంతో వీరి వెనక బలమైన కారణం ఉంటుందని పలువురు చెవులు కొరకుకుంటున్నారు. గెలవక ముందుకు ఒక లెక్క గెలిచాక మరొక లెక్క అన్న విధంగా బి ఆర్ ఎస్ పార్టీ పనిచేస్తుందని పలువురు పార్టీపై పెత్తనం చేస్తున్న వారిని విమర్శిస్తున్నారు. టిఆర్ఎస్ పార్టీని కాల్ చేయడానికి వంటేరు ఒంటరి అంటే ఎడారి అనే విధంగా జరుగుతుందా లేక వీరి వెనుక ఎవరైనా బలమైన కారణాలు ఉన్నాయని సందేశాలు పలువురు ప్రజలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. మనోహరాబాద్ ఎంపీపీ వంటేరుకు నమ్మిన బంటుగా ఉ ఒడి కాంగ్రెస్లోకి పోవడంతో మరొక్క మండలంలో వంటేరుకు నమ్మినబంటే సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు కావడంతో పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి బీఆర్ఎస్ లో ఉంటూ వంటేరు ప్రతాప్ రెడ్డి కాంగ్రెస్కు పనిచేస్తున్నాడని పలువురు ఆరోపణలు చేస్తున్నారు. టిఆర్ఎస్ వచ్చే ఎన్నికల్లో గెలుపొందేందుకు పార్టీ కృషి చేస్తుంటే బలోపేతం చేయాల్సింది పోయి ఇలా ఎందుకు చేస్తున్నారు.ఒంటేరు పై విమర్శలు ప్రజలు చేస్తున్నారు. ఉ ద్యమకారులను గుర్తించకుండా కార్యకర్తలని దూరం పెట్టి పార్టీ నష్టపోయింది అని తెలుసుకున్న టిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జితో పార్టీ నడిపిస్తున్న ఎడారిలో ఉంటే ఎద్దు పోకడ పోతున్నారని మాకు సరైన గుర్తింపు లేదని ఉద్యమకారులు కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా టిఆర్ఎస్ పార్టీ గజ్వేల్ నియోజకవర్గంలో మనోహరాబాద్ తూప్రాన్ మండలాలను గుర్తించి ఉద్యమకారుల పట్ల కార్యకర్తల పట్ల చిత్తశుద్ధితో పని చేయకపోతే టిఆర్ఎస్ వీడే పరిస్థితులు ఏర్పడుతున్నాయని పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

## ఓటు హక్కుతోనే బలమైన ప్రజాస్వామ్యం

– నర్సాపూర్‌లో 16వ జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమం..! – పాల్గొన్న నర్సాపూర్ ఆర్డీవో, ఎమ్మార్వో, పోలీస్ అధికారులు





**నర్సాపూర్, జనవరి 25 (ప్రజాజ్యోతి)** భారత ప్రజాస్వామ్య వ్యవస్థలో పౌరుడికి ఉన్న అత్యంత శక్తివంతమైన ఆయుధం ఓటు హక్కు అని, దానిని ప్రతి ఒక్కరూ బాధ్యతగా వినియోగించుకోవాలని నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్ పిలుపునిచ్చారు. ఆదివారం నర్సాపూర్ పట్టణ కేంద్రంలో 16వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఓటరు దినోత్సవ ముద్రగల టీ షర్ట్, టోపీలను ధరించి ఆర్డీవో కార్యాలయం నుండి ప్రధాన కూడలి వరకు భారీ అవగాహన ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు.

**'అధికారుల సమక్షంలో.. చైతన్యం'**

నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్, ఎమ్మార్వో శ్రీనివాస్, ఎస్సై రంజిత్ కుమార్ రెడ్డి, పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరగగా, దీనిని ఉద్దేశించి వారు మాట్లాడారు.. ఓటు అనేది కేవలం ఒక గుర్తు కాదని, దేశ భవిష్యత్తును నిర్ణయించే సాధనమని పేర్కొన్నారు. 18 ఏళ్ళు నిండిన ప్రతి యువతీ, యువకుడు ఓటరుగా నమోదు చేసుకోవడమే కాకుండా, ఎన్నికల సమయంలో ప్రలోభాలకు లొంగకుండా స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు వేయాలని సూచించారు.

**ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రతిజ్ఞ**

అధికారులందరూ కలిసి విద్యార్థులు సిబ్బందితో ఓటర్ల ప్రతిజ్ఞ చేయించారు. ఎస్సై రంజిత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. శాంతియుతమైన ఎన్నికల నిర్వహణలో ఓటర్ల పాత్ర కీలకమన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల విద్యార్థులు, యువత, పాల్గొన్నారు.

## క్రీడలతో క్రమశిక్షణ



**సిద్దిపేట రూరల్, జనవరి 25, (ప్రజాజ్యోతి):** క్రీడల ద్వారా క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెరుగుతాయని వ్యాపారవేత్త వంగ రాజేశ్వర్ రెడ్డి అన్నారు. సిద్దిపేట జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి మౌంటెన్ బైక్ సైక్లింగ్ పోటీలకు ఎంపికలు సిద్దిపేట రూరల్ మండలం ఇర్కోడు లో రెండు రోజుల పాటు నిర్వహించారు. ఆదివారం కార్యక్రమానికి వంగ రాజేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సైక్లింగ్ వంటి క్రీడలు యువతకు శారీరక దృఢత్వంతో పాటు మానసిక స్థైర్యాన్ని పెంపొందిస్తాయని, ఆరోగ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. . యువ క్రీడాకారులను సమాజం ప్రోత్సహించాలని, తన వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అథ్లెటిక్స్ కమిటీ చైర్మన్ మ్యాక్స్ వెల్ ట్రావర్, జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు బండారుపల్లి శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి జంగపల్లి వెంకటనర్సయ్య, మార్క రామదాసు గౌడ్, రాజు, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా రథసప్తమి వేడుకలు





**సిద్దిపేట, జనవరి 25, (ప్రజా జ్యోతి) :** భారతీయ యోగ విద్య నేడు ప్రపంచానికి దిక్సూచిగా మారిందని అసోసియేషన్ అధ్యక్షుడు తోట అశోక్ అన్నారు. సిద్దిపేట కోమటి చెరువు రూబీ నెక్లెస్‌పై సూర్యదేవునికి సామూహిక సూర్య నమస్కారాలతో రథసప్తమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వ్యాస మహర్షి యోగ సొసైటీ, సిద్దిపేట జిల్లా యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఈ కార్యక్రమం జరిగింది. ప్రముఖ యోగా గురువు తోట సతీష్, సంధ్యల నేతృత్వంలో ఆదిత్య శ్లోకంతో ప్రారంభమై సూక్ష్మయోగ అనంతరం లయబద్ధంగా సూర్య నమస్కారాలు నిర్వహించారు. పిల్లలు, మహిళలు, వాకర్స్ సహా అన్ని వర్గాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సమావేశంలో వైద్యులు ప్రణీత్ మాట్లాడుతూ యోగా కాలుష్యాన్ని దూరం చేసి ఆరోగ్యాన్ని పెంపొందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నిమ్మ శ్రీనివాస్ రెడ్డి, విజయ, సాయి, చిప్ప ప్రభాకర్, కొమరవెల్లి అంజయ్య, విక్రం రెడ్డి , మంకాల నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## టీజీ ఎస్సీ స్టడీ సర్కిల్‌లో ఉచిత శిక్షణ





**సిద్దిపేట, జనవరి 25, (ప్రజాజ్యోతి) :** ఉద్యోగ పోటీ పరీక్షలకు సిద్దిపేట టీజీ ఎస్సీ స్టడీ సర్కిల్‌లో ఐదు నెలల పాటు ఉచిత ఫౌండేషన్ కోర్సు శిక్షణ అందిస్తున్నట్లు మై భారత్, మేర యువ భారత్ జిల్లా యువజన అధికారి రంజిత్ రెడ్డి తెలిపారు. డిగ్రీ పూర్తి చేసి వార్షిక ఆదాయం మూడు లక్షల లోపు ఉ న్న ఎస్సీ, బీసీ, ఎస్టీ అభ్యర్థులు ఈ నెల 9 నుంచి 30 వరకు ఆన్లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు చేసిన వారికి ఫిబ్రవరి 8న ఎంట్రన్స్ పరీక్ష నిర్వహించి, మెరిట్ ఆధారంగా వంద మందిని ఎంపిక చేసి ఉచిత రెసిడెన్షియల్ శిక్షణ ఇస్తామని తెలిపారు. వివరాలకు 91822 20112 నంబర్‌ను సంప్రదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్టడీ సర్కిల్ కో ఆర్డినేటర్ డా. శ్రీకాంత్ , యూత్ ప్రోగ్రాం అధికారి కిరణ్ కుమార్, అధ్యాపకులు డా. సువర్ణదేవి, రమశ్రీ, తిరుపతి, లింగమూర్తి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### గణతంత్ర దినోత్సవం

## భారత జాతికి మహా పర్వం







**సిద్దిపేట, జనవరి 25: (ప్రజాజ్యోతి)** గణతంత్ర దినోత్సవం భారత జాతికి గర్వకారణమని అంతర్జాతీయ చిత్రకారుడు రుస్తుం అన్నారు. భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని సిద్దిపేటలోని రుస్తుం ఆర్ట్ గ్యాలరీలో స్వతంత్ర భారత జాతీయ పతాకం క్యాన్వాస్ చిత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో త్యాగాల ఫలితంగా లభించిన స్వాతంత్ర్యాన్ని కాపాడుకుంటూ ఐక్యత, సహజీవనం, అభివృద్ధి లక్ష్యాల వైపు ప్రతి పౌరుడు ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు. భారత జెండా గౌరవాన్ని నిలబెట్టేలా అందరూ ఐక్యంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎఫ్ అధ్యక్షురాలు జులేఖ రుస్తుం, అసిస్టెంట్ ప్రొఫెసర్ రుబీనా రుస్తుం, సాధిక్ మహ్మద్, నహీం రుస్తుం, మహ్మద్ రహీం తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మ కమిటీ చైర్మన్ పట్లోళ్ల శంకర్ రెడ్డికి ఘనంగా సన్మానం

◆ శుభాకాంక్షలు తెలిపిన యువ నాయకుడు తలారి నరేందర్



**బషీరాబాద్ జనవరి 25 ప్రజా జ్యోతి :** తాండూర్ నియోజకవర్గం ఆత్మ కమిటీ చైర్మన్ గా బషీరాబాద్ మండలం రెడ్డి ఘనపూర్ గ్రామానికి చెందిన పట్లోళ్ల శంకర్ రెడ్డి ప్రమాణస్వీకారం చేసిన సందర్భంగా రెడ్డి ఘనపూర్ గ్రామానికి చెందిన యువ నాయకుడు తలారి నరేందర్ ఆధ్వర్యంలో ఘనంగా శాలువాతో సత్కరించారు. గ్రామ సర్పంచ్ తలారి బసంత్ నారాయణ రెడ్డి పోచప్ప సుదర్శన్ మల్లేష్ శివకుమార్ నితిన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంలో ఆత్మ కమిటీ చైర్మన్ పట్లోళ్ల శంకర్ రెడ్డి మాట్లాడుతూ ఆత్మ కమిటీ చైర్మన్ పదవి వచ్చినందుకు మా గ్రామం తరపు నుంచి యువ నాయకుడు నరేందర్, సర్పంచ్ బసంత్ ఆధ్వర్యంలో ఘనంగా శాలువాతో సత్కరించినందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు. ఆత్మ కమిటీ వ్యవసాయానికి సంబంధించింది కాబట్టి నేను వ్యవసాయ కుటుంబంలోని పుట్టాను తాండూర్ నియోజకవర్గంలో నాలుగు మండలాలలో వ్యవసాయదారులకు విత్తనాలే కాని ఎరువులు సబ్సిడీ యంత్రాలు ఎటువంటి సమస్య రాకుండా చూసుకుంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో యువకులు తదితరులు పాల్గొన్నారు

## రిలే నిరహార దీక్షా శిబిరంలో రూ.3.50 లక్షల విలువైన ఎల్ఓసీ అందజేత

కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్



**బోయిన్‌పల్లి, జనవరి 25 (ప్రజా జ్యోతి) :** కంటోన్మెంట్ నియోజకవర్గ పరిధిలోని పికెట్ రాంనగర్ ప్రాంతానికి చెందిన రవి గౌడ్ సతీమణి రమ్య అనారోగ్యానికి గురై శస్త్రచికిత్స నిమిత్తం నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆమె ఆపరేషన్‌కు అవసరమైన ఖర్చుల కోసం ఎమ్మెల్యే కార్యాలయం ద్వారా ప్రభుత్వానికి దరఖాస్తు చేయగా, ప్రభుత్వం మంజూరు చేసిన రూ.3 లక్షల 50 వేల విలువైన ఎల్?ఓసీని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ ఆదివారం అందజేశారు.కంటోన్మెంట్ బోర్డును రాష్ట్ర ప్రభుత్వ మున్సిపల్ కార్పొరేషన్?లో విలీనం చేయాలనే డిమాండ్?తో కార్ఖానాలోని డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద కొనసాగుతున్న రిలే నిరహార దీక్షా శిబిరంలోనే రమ్య కుటుంబ సభ్యులకు ఈ ఎల్?ఓసీని ఎమ్మెల్యే శ్రీగణేష్ అందజేయడం విశేషం.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్యం, సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, అవసరంలో ఉన్న ప్రతి కుటుంబానికి అండగా నిలుస్తామని తెలిపారు. దీక్షా శిబిరం వేదికగానే ఈ సహాయం అందించడం ద్వారా ఆయన మానవతా దృక్పథాన్ని చాటుకున్నారని స్థానికులు ప్రశంసించారు.

## మాల బస్తి వాసులతో కార్పొరేటర్ ముద్దం నరసింహా యాదవ్ మర్యాదపూర్వక భేటీ

- నాలుగోసారి భారీ మెజారిటీతో గెలిపిస్తాం: బస్తీ వాసుల హామీ
- స్మశాన వాటిక మౌలిక సదుపాయాల కోసం వినతిపత్రం అందజేస్తున్న బస్తీ వాసులు





**బోయినపల్లి, జనవరి 25.(ప్రజా జ్యోతి) :** ఓల్డ్ బోయినపల్లి 119 డివిజన్ పరిధిలోని మాల బస్తి వాసులు హ్యాట్రిక్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. మూడుసార్లు కార్పొరేటర్?గా బోయినపల్లి డివిజన్ అభివృద్ధికి ఆయన చేసిన సేవలు మరువలేనివని బస్తీ వాసులు ఈ సందర్భంగా ప్రశంసించారు. రాబోయే ఎన్నికల్లో నాలుగోసారి కూడా భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా మాల బస్తిలోని స్మశాన వాటిక ఇంకా అసంపూర్తిగా ఉందని, అక్కడ వెయిటింగ్ హాల్, వాచ్?మన్ ఏర్పాటు చేయడంతో పాటు ఇతర మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరుతూ బస్తీ వాసులు కార్పొరేటర్?కు వినతిపత్రం అందజేశారు.దీనికి స్పందించిన కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్, ఇంజినీరింగ్ విభాగంతో చర్చించి అవసరమైన పనులను త్వరితగతిన పూర్తి చేయిస్తానని హామీ ఇచ్చారు. ప్రజల సమస్యల పరిష్కారమే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాల బస్తీ వాసులు ప్రదీప్ కుమార్, సత్యనారాయణ, రామారావు, రాజు, మధుసూదన్, నర్సింగ్ రావు, చంటి, సాయి, శ్రీధర్, మల్లేశ్వరి, కళావతి, యశోద, సరళ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ భావన స్థలాన్ని కబ్జా చేసేందుకు ప్రయత్నించలేదు - గోష్క అశోక్



**మేడ్చల్, జనవరి 25 (ప్రజాజ్యోతి) :** జిహెచ్ఎంసి మేడ్చల్ సర్కిల్ పరిధి ఇంద్రానగర్ కాలనీలోని అంబేద్కర్ భవన స్థలాన్ని కబ్జా చేసేందుకు యత్నిస్తున్నారని స్థానిక కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. గత పాలకులు 1993లో దళితుల అభ్యున్నతి కోసం 345 గజాల స్థలాన్ని కేటాయించినట్లు స్థానికులు తెలిపారు. ఇందులో 80 గజాల స్థలంలో భవన నిర్మాణం ఉండగా, మిగతా ఖాళీ స్థలాన్ని కాలనీవాసులు పలు శుభకార్యాలకు వాడుకుంటున్నామని చెప్పారు. పలువురు నకిలీ డాక్యుమెంట్లతో స్థలాన్ని కబ్జా చేసే ప్రయత్నం చేస్తున్నా ఆరోపించారు. ఇదే విషయమై గోష్క అశోక్ ఆదివారం మీడియాతో మాట్లాడుతూ.. తాను ఎవరి స్థలాన్ని కబ్జా చేసేందుకు యత్నించడం లేదని స్పష్టం చేశారు. గతంలో మహమ్మద్ జమాల్ చేసినటువంటి గ్రామకంఠం లే అవుటులోని ప్లాట్ నంబర్ 2 పార్ట్ బి ని 2023లో కొనుగోలు చేశామని అశోక్ తెలిపారు. ప్లాట్ నెంబర్ 1ని అప్పటి పాలకులు స్థానిక దళితుల కోసం ఇచ్చిన మాట వాస్తవమేనని, కానీ అందులోని కొంత స్థలం రోడ్డు కటింగ్ లో పోయిందని అన్నారు. తాను న్యాయబద్ధంగా కొనుగోలు చేసిన స్థలంలోకి వెళ్లేందుకు మాత్రమే ప్రయత్నిస్తున్నాను తప్ప, నకిలీ డాక్యుమెంట్ సృష్టించి ఎలాంటి కబ్జా చేయడం లేదని స్థానికులు చేసిన ఆరోపణలను ఖండించారు. న్యాయబద్ధంగా పోరాటం చేస్తానని గోష్క అశోక్ పేర్కొన్నారు.

# ప్రజలే కేంద్రంగా గణతంత్రం

### ప్రజా సేవే పరమావధిగా పాలన - శ్రీ రాజ్‌నాథ్ సింగ్



"భారత్ ప్రస్థానంలో తొలి దశ మాత్రమే పూర్తయింది. ఇక ఈ రెండో దశలో ప్రగతి పథంలో పురోగమిస్తున్న దేశానికీ, ప్రజలకూ విశ్రాంతికి తావు లేదు"... 1952 మే 16న దేశ ప్రజలు ఎన్నుకున్న తొలి పార్లమెంటునుద్దేశించి ప్రసంగిస్తూ, ఆ మహత్తర ఘట్టం చారిత్రక ప్రాధాన్యాన్ని చాటేలా భారత తొలి రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ చెప్పిన మాటలివి. మరో దశకు ఇది ఆరంభం మాత్రమేనని సభ్యులకు గుర్తుచేశారాయన. రాజకీయ స్వాతంత్ర్యాన్నీ, రాజ్యాంగపరమైన సార్వభౌమత్వాన్నీ సాధించినప్పటికీ.. గణ తంత్ర లక్ష్యాలను ఇంకా చేరుకోలేదన్న సూక్ష్మాన్ని బలంగా చెప్పారాయన. డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ మాటల్లో చెప్పాలంటే.. "మన ప్రజల జీవితాల్లో కొంత మేరకైనా సంతోషాన్ని నింపడం, వారి బాధల భారాన్ని తగ్గించడమే" దేశం ముందున్న అసలైన కర్తవ్యం. ఈ బాధ్యతే కొత్తగా ఆవిర్భవించిన మన గణతంత్రానికి ఓ నైతిక ప్రయోజనాన్ని నిర్దేశించింది.

ఈ నైతిక బాధ్యతను ప్రజాస్వామ్య పాలనకు మూలస్తంభంగా నిలపడం ద్వారా.. ప్రభుత్వానికీ, ప్రజలకూ మధ్య సరికొత్త బంధాన్ని డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ ఆవిష్కరించారు. దాంతో కేవలం 'పాలితులు ఉండే దేశం'గానే కాకుండా, ప్రజా గణతంత్రంగా భారత్ ఆవిర్భవించింది. ఇక్కడ అందరూ సమానంగా తమ గళాన్ని వినిపించొచ్చు. రాజ్యాంగ బద్ధులై దేశాభివృద్ధి ప్రస్థానంలో సహచర ప్రయాణికులుగా భారతీయులంతా కలిసి సాగుతారు. కాబట్టి భారత గణతంత్రం కేవలం స్వాతంత్ర్యం నుంచి పుట్టినది మాత్రమే కాదు.. అది అత్యంత వాస్తవిక ప్రజాస్వామ్యాన్ని నెలకొల్పిన చేతనతో కూడిన రాజ్యాంగబద్ధమైన సంకల్ప ఫలితం.

సాధారణంగా ప్రజాస్వామ్యాన్ని "ప్రజల చేత, ప్రజల కోసం ఎన్నికైన ప్రజా ప్రభుత్వం"గా అభివర్ణిస్తారు. ఆ వ్యవస్థ మూల తత్వాన్ని అత్యంత కచ్చితంగా ఆవిష్కరించే మాట ఇది. రాజ్యాంగాన్ని ఆమోదించుకోవడంతో 'ప్రజా ప్రభుత్వం' సూత్రం కార్యరూపం దాల్చింది. ఇది సార్వభౌమాధికారాన్ని ప్రజలకు కట్టబెట్టడమే కాకుండా, ప్రభుత్వ అధికారాలకు రాజ్యాంగబద్ధమైన పరిమితులను కూడా విధించింది. 1952లో జరిగిన తొలి సార్వత్రిక ఎన్నికల్లో 'ప్రజల చేత' అన్న సూత్రం ఆచరణలోకి వచ్చింది. నేపథ్యాలతో నిమిత్తం లేకుండా, వయోజనులైన భారతీయులందరికీ సార్వత్రిక ఓటు హక్కు ద్వారా రాజకీయాభిప్రాయాన్ని వెల్లడించే స్వేచ్ఛ లభించింది.

ఇక ప్రజా సేవ, ప్రజా సంక్షేమం కోసం పనిచేస్తూ.. 'ప్రజల కోసం' అన్న మూడో సూత్రాన్ని సాకారం చేయడం ప్రభుత్వ బాధ్యతే. ప్రభుత్వ ప్రతి చర్యకూ సామాజిక - ఆర్థిక న్యాయం, అణగారిన - వెనుకబడిన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా ఉండాలి. ప్రజా సంక్షేమాన్ని పెంపొందించేలా, ఓ సామాజిక క్రమాన్ని నిర్వహించాలని కూడా రాజ్యాంగం ప్రభుత్వాన్ని నిర్దేశిస్తోంది.

పాలన ద్వారా ప్రజలకు ఏ మేరకు సేవలందుతున్నాయన్నదే ప్రజాస్వామ్య గణతంత్ర విజయానికి గీటురాయి. ప్రజాస్వామ్య ఔన్నత్యం అవిచ్ఛిన్నంగా కొనసాగాలంటే కేవలం విధివిధానాలు మాత్రమే సరిపోవు. ప్రభుత్వ పనితీరే దానికి ప్రాతిపదిక. సామాజిక అవసరాలకు అనుగుణంగా స్పందించడం, అసమానతలను తగ్గించడం, మానవ గౌరవాన్ని కాపాడడంలో ప్రభుత్వ సమర్థతే దీనికి ఆయువుపట్టు. అత్యంత బలహీన వర్గాల ప్రజలతో వ్యవహరించే తీరే ఓ గణతంత్ర రాజ్యపు శక్తికి కొలమానం.

భారతీయ రాజకీయ చింతన ఎల్లప్పుడూ మానవ కేంద్రిత కోణంలోనే ప్రజాస్వామ్యాన్ని ఆవిష్కరించింది. ప్రాచీన భారతదేశంలో 'యోగక్షేమం' అనే భావన ప్రతి వ్యక్తి సంక్షేమాన్నీ, రక్షణనూ కాంక్షించింది. మహాత్మాగాంధీ 'సర్వోదయ' సిద్ధాంతం ప్రజలందరి అభ్యున్నతినీ.. ముఖ్యంగా సమాజంలో అట్టడుగున్న వ్యక్తి ఉన్నతినీ స్వప్నించింది. దీనదయాళ్ ఉపాధ్యాయ ప్రవచించిన 'ఏకాత్మ మానవవాదం'.. అభివృద్ధికి సంబంధించి ఒక సంపూర్ణమైన, మానవుడే కేంద్రంగా ఉన్న విధానాన్ని ఆవిష్కరించింది.

ప్రస్తుత ప్రభుత్వ పాలనకు దార్శనిక సూత్రం 'సబ్ కా సాత్, సబ్ కా వికాస్'. ప్రజలే కేంద్రంగా సాగే, సమ్మిళిత పరిపాలన పట్ల అచంచలమైన సైద్ధాంతిక నిబద్ధత ఇందులో ప్రతిధ్వనిస్తోంది. అత్యంత బలహీన, అణగారిన వర్గాల అభ్యున్నతికి పెద్దపీట వేస్తూ క్రియాశీలకంగా పనిచేస్తున్న అంకిత భావం వల్లే.. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని గత 12 ఏళ్ల పాలన అద్భుతమైన ఫలితాలను అందించింది. సైద్ధాంతిక దృక్పథాన్ని ప్రత్యక్ష కార్యాచరణగా మార్చడం ద్వారా.. సమాజంలోని ప్రతి మూలనూ, ప్రతి వర్గాన్నీ చేరే సమ్మిళిత వృద్ధిని ప్రభుత్వం అందించింది. రాజ్యాంగంలోని నాలుగో భాగం ప్రకారం.. సముచితమైన, గౌరవప్రదమైన పని వాతావరణాన్ని కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. ఈ రాజ్యాంగ నిర్దేశానికి అనుగుణంగా, 29 కార్మిక చట్టాలను నాలుగు సమగ్ర కార్మిక నియమావళులుగా క్రమబద్ధీకరించడం ద్వారా.. కార్మికుల హక్కులను, వారి సంక్షేమాన్ని పెంపొందించేందుకు ఓ సమర్థమైన వ్యవస్థను ప్రభుత్వం రూపొందించింది.

**'ప్రజల కోసం' సమ్మిళిత అభివృద్ధిని ప్రోత్సహించేలా..** గత దశాబ్ద కాలంగా సామాజిక-ఆర్థిక న్యాయానికి ప్రభుత్వం అధికంగా ప్రాధాన్యమిచ్చింది. ప్రపంచ బ్యాంకు 'స్ప్రింగ్ 2025 పావర్టీ అండ్ ఈక్విటీ బ్రీఫ్' ప్రకారం.. గత దశాబ్ద కాలంలో భారత్?లో 17.1 కోట్ల మంది ప్రజలు తీవ్రమైన పేదరికం నుంచి బయటపడ్డారు. నిశ్చయాత్మక కార్యాచరణను ముందుకు తీసుకెళ్లడం లక్ష్యంగా.. ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు ప్రభుత్వం విద్యా సంస్థలు, ఉద్యోగాల్లో రిజర్వేషన్లను కల్పించింది.

చారిత్రకంగా వివక్షకు గురైన వర్గాలకు ఆత్మగౌరవాన్నీ, సమానత్వాన్నీ, నిజమైన న్యాయాన్నీ అందించడం లక్ష్యంగా.. దివ్యాంగుల హక్కుల చట్టం-2016, ముస్లిం మహిళల (వివాహ హక్కుల రక్షణ) చట్టం- 2019 వంటి ప్రగతిశీల చట్టాలను ప్రభుత్వం రూపొందించింది.

ప్రజలే కేంద్రంగా సాగుతున్న పాలనకు అత్యంత శక్తిమంతమైన ఉదాహరణల్లో 'స్వచ్ఛ భారత్ మిషన్' ఒకటి. 'ప్రజల కోసం' అనే ప్రజాస్వామ్య సూత్రాన్ని క్షేత్రస్థాయిలో ఈ కార్యక్రమం ఆచరణలోకి తెచ్చింది. ఇది కేవలం పారిశుధ్య కార్యక్రమం మాత్రమే కాదు.. మానవ గౌరవం, ప్రజారోగ్యం, మహిళా భద్రత, సామాజిక సమ్మిళితత్వం కేంద్రంగా సాగిన దేశవ్యాప్త ప్రజా ఉద్యమం. రోజువారీ జీవితంపై తీవ్ర ప్రభావం చూపుతున్నప్పటికీ, ప్రభుత్వాలు దశాబ్దాలుగా నిర్లక్ష్యం చేసిన సమస్యను 'స్వచ్ఛ భారత్' పరిష్కరించింది. ప్రజలే సారథులుగా ఉన్న ఈ కార్యక్రమం.. ఈ శతాబ్దపు అతిపెద్ద విజయవంతమైన ప్రజా ఉద్యమంగా నిలిచింది.

అవకాశాల్లోనూ, హోదాలోనూ సమానత్వాన్ని ప్రజలందరికీ అందించాలంటే.. నిరుపేదలు, దివ్యాంగులు, వృద్ధులు, వ్యక్తిగత విషాదాన్నీ/ దుర్భాగ్యాన్నీ ఎదుర్కొంటున్న వారి సంక్షేమంపై శ్రద్ధ వహించడం అత్యావశ్యకం. ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ అన్న యోజన కింద 80 కోట్లకు పైగా ప్రజలకు ఉచిత ఆహారాన్ని అందించడం ఇందుకు ఉదాహరణ.

ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన.. కేవలం ఒక పాలసీ మాత్రమే కాదు, అత్యంత కష్టకాలంలో లక్షలాది భారతీయ కుటుంబాలకు లభించిన ఆత్మగౌరవం, ఆశ. ఈ పథకం లబ్ధిదారుల్లో 53 శాతం మంది మహిళలు, 72 శాతానికి పైగా గ్రామీణ భారతీయులు ఉన్నారు. దేశవ్యాప్తంగా జీవిత బీమా సౌకర్యాన్ని ఇది సామాన్యులకు మరింత చేరువ చేసింది.

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చిన 'ఆత్మనిర్భర భారత్'.. ఒక ఆర్థిక నినాదంగా మాత్రమే కాదు.. స్వావలంబనను వ్యక్తి స్థాయికి విస్తరించే లక్ష్యం. ముద్ర యోజన, స్కిల్ ఇండియా మిషన్ వంటి కార్యక్రమాల ద్వారా.. ప్రజలు స్వశక్తిపై నమ్మకంతో, పారిశ్రామిక వేత్తలుగా ఎదిగి, స్వయంసమృద్ధి సాధించేలా సాధికారత నడిపించడంపై ప్రభుత్వం ప్రధానంగా దృష్టి సారించింది. స్వావలంబనే వ్యక్తిగత స్వయం ప్రతిపత్తికి మూలాధారం. ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమాలు ఆ దిశగా నిశ్చయాత్మకమైన ఉత్తేజాన్నిచ్చాయి.

అలాగే గౌరవప్రదమైన, అందుబాటు ధరల్లో వైద్య సదుపాయాలను అందించడం ద్వారా.. ఆయుష్మాన్ భారత్ ప్రజల స్వేచ్ఛా పరిధిని విస్తరించింది. మరోవైపు జన్?ధన్ యోజన కోట్లాది మంది పేదలను వ్యవస్థీకృత బ్యాంకింగ్ రంగంలోకి తీసుకొచ్చింది. నిర్దయులైన వడ్డీ వ్యాపారులపై ఆధారపడే దుస్థితి నుంచి వారిని విముక్తం చేసింది. దశాబ్దాలుగా సంస్థాగత మద్దతుకు దూరంగా ఉన్న వారి ఆర్థిక భద్రతనూ, వ్యక్తిగత గౌరవాన్నీ పునరుద్ధరించింది.

**'ప్రజల కోసం' సాగుతున్న పరిపాలనలో..** లోక్‌సభ, రాష్ట్ర శాసనసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించే 'నారీ శక్తి వందన్ అధినియం' లో కూడా ఈ ప్రజాస్వామిక ఆవశ్యకత శక్తిమంతంగా వ్యక్తమవుతోంది.

సార్వభౌమాధికారానికి మూలమైన సామాజిక ప్రాతిపదికను మరింత విస్తృతపరచడం ద్వారా.. 'ప్రజా ప్రభుత్వం' అన్న సూత్రాన్ని ఈ సంస్కరణ మరింత బలోపేతం చేసింది. ప్రాతినిధ్య సంస్థలను సామాజిక వైవిధ్యానికి ప్రతిబింబాలుగా మార్చడం ద్వారా.. 'ప్రజల చేత' అనే సూత్రాన్ని మరింత సుసంపన్నం చేసింది. మరీ ముఖ్యంగా జీవితానుభవాలే ప్రాతిపదికగా రూపొందిన దృక్పథమిది. పాలన పరంగా సత్ఫలితాలనిస్తూ.. 'ప్రజల కోసం' అనే సూత్రాన్ని ఈ నిర్ణయం మరింత ముందుకు తీసుకెళ్తోంది. కాబట్టి భారత ప్రజాస్వామ్య ప్రస్థానమన్నది ఒక స్థిరమైన రాజ్యాంగ విజయం మాత్రమే కాదు.. అది నిరంతర జాతీయ కృషి. రాజ్యాంగమూ, ఎన్నికలు ప్రజాస్వామ్యానికి ఒక ఛత్రాన్ని నిర్మిస్తాయి. అయితే బాధ్యతాయుత పరిపాలన, నైతికతతో కూడిన నాయకత్వం, ప్రజల ఆకాంక్షలతో నిరంతర అనుసంధానం ఉంటేనే గణతంత్రం వర్ధిల్లుతుంది. 'ప్రజల కోసం' పాలనకు ప్రభుత్వం స్పష్టంగా కట్టుబడి ఉంటేనే ప్రజాస్వామ్యం నిజంగా పురోగమిస్తుంది.

కేవలం వ్యవస్థల మనుగడే కాదు.. ప్రజల వాస్తవ జీవిత పరిస్థితులకు అనుగుణంగా పరిపాలనను నిరంతరం మలచుకోవడమే గణతంత్రానికి బలం. మన స్వాతంత్ర్యాన్ని.. అందరికీ గౌరవంగా, అవకాశంగా, సామాజిక న్యాయంగా రూపుదిద్దాలన్న రాజ్యాంగ హామీని పునరుద్ధరించాల్సిన బాధ్యత ప్రతి తరం పైనా ఉంది. భారత గణతంత్రమన్నది పూర్తయిన ప్రాజెక్టు కాదు.. అది మనందరి ఉమ్మడి బాధ్యత. ప్రజల భాగస్వామ్యంతోనే అది నిలబడుతుంది. ప్రభుత్వం తన పౌరులకు ఎంత నమ్మకంగా సేవలందిస్తోందన్నదే దానికి ప్రామాణికం.

నేడు పాలనకు ప్రజలే కేంద్రంగా ఉన్నారు. సామాజిక న్యాయాన్ని బలోపేతం చేస్తూ, ఆర్థిక సమ్మిళితత్వాన్ని పెంపొందిస్తూ, 'సంక్షేమం ప్రాతిపదికగా ప్రజాస్వామ్య గణతంత్రం' అన్న రాజ్యాంగ లక్ష్యాన్ని సాకారం చేస్తూ... నేడు భారత గణతంత్రం ముందుకు సాగుతోందని ఈ 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా నిశ్చయంగా చెప్పొచ్చు.

(రచయిత కేంద్ర రక్షణ శాఖ మంత్రి)

## క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన సర్పంచ్





- జిపికె భాను ప్రసాద్ క్రికెట్ మెమోరియల్ టోర్నమెంట్‌కు మంచి స్పందన
- విజేతగా నిలిచిన ఈగల్ జట్టు
- పదివేల నగదు బహుమతిని అందజేసిన నిర్వాకులు
- క్రీడాలు మానసికోల్లాసాన్ని పెంచుతాయి
- గ్రామ సర్పంచ్ సుదర్శన్ రెడ్డి

**తాండూరు జనవరి 25 ప్రజా జ్యోతి :** తాండూరు మండలం చంద్ర వంచ గ్రామానికి చెందిన గడ్డమిడి పెద్దకుర్వ భాను ప్రసాద్ గత కొంతకాలం క్రితం మృతి చెందారు. దీంతో మృతుడి సోదరుడు గడ్డ మీది పెద్ద కుర్వ శివకుమార్ తన తమ్ముడి జ్ఞాపకార్థం క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించాలనే లక్ష్యంతో గడ్డమీది పెద్ద కుర్వ భాను ప్రసాద్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహించేందుకు ఏర్పాటు చేశారు. దీంతో ఆదివారం రోజు గ్రామ సర్పంచు సుదర్శన్ రెడ్డి చేతుల మీదుగా క్రికెట్ టోర్నమెంట్ను ప్రారంభించారు. ఎంతో ఉత్సాహంతో ఉత్కంఠ భరితంగా కొనసాగిన క్రికెట్ టోర్నమెంటులో ఈగల్ జట్టు విజేతగా నిలిచింది. అనంతరం విజేతలకు బహుమతులు అందజేయడం కోసం గడ్డమీది పెద్ద కురువ శివకుమార్ తన తోటి స్నేహితుల సమక్షంలో విన్నర్ జట్టుకు రూ 10వేల నగదు బహుమతి, రన్నర్ చెట్టుకు రూ 5 వేల నగదు బహుమతి అందజేసినట్లు చెప్పారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చంద్రవంచ గ్రామ శివారులోని ఓ మైదానంలో నిర్వహించిన గడ్డమిడి పెద్దకుర్వ భాను ప్రసాద్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్‌లో అద్భుతమైన ఆటతీరుతో విజయం సాధించిన ఎ-11 జట్టుకు హృదయపూర్వక అభినం దనలు తెలుపుతున్నట్లు చెప్పారు. అలాగే క్రీడలలో గెలుపు ఓటములు సహజమేనని ఎవరు గెలిచినా ఓడిన స్నేహపూరితంగా ఉండాలని సూచిం చారు. గెలుపొందిన జట్టు మరింత బాధ్యతతో ముందుకు వెళుతుందని గుర్తు చేశారు. ఓటమి చెందిన జట్లు మరింత అనుభవంతో ముందుకు వెళ్లాల్సిన అవకాశం ఉంటుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో క్రికెట్ క్రీడాకారులు, స్థానిక యువకులు అభిమానులు గ్రామస్తులు ఉన్నారు.

## జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా ప్రతిజ్ఞ చేసిన ఎమ్మార్వో



**యాలాల్ జనవరి 25 ప్రజాజ్యోతి :** మండల కేంద్రం లోని తహసీల్దార్ కార్యాలయంలో జాతీయ ఓటర్ వస్తావం సందర్భంగా శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది, వివిధ శాఖల ఉద్యోగులతో కలిసి ఓటర్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో వెంకటస్వామి మాట్లాడుతూ, ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు ఎంతో విలువైనదని, ప్రతి అర్హుడైన పౌరుడు తప్పనిసరిగా ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు.భారత ఎన్నికల సంఘం సూచనల మేరకు ఓటరు నమోదు ప్రక్రియను సక్రమంగా నిర్వహిస్తూ, పారదర్శక ఎన్నికలకు సహకరించాలని పిలుపునిచ్చారు. అనంతరం బాధ్యతాయుతంగా ఓటు హక్కును వినియోగిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది,స్థానిక అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ ఓటర్ దినోత్సవం





**మోమిన్ పేట జనవరి 25 (ప్రజా జ్యోతి) :** మోమిన్‌పేట మండల కేంద్రంలో తాసిల్దార్ కార్యాలయం ఎదుట జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ రవీందర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో కీలకమని, ప్రతి అర్హుడైన పౌరుడు తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకుని ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. యువత ఓటు హక్కుపై అవగాహన పెంచుకొని దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు ఓటు హక్కు పై అవగాహన నిర్వహించడంతో పాటు ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. జాతీయ ఓటు దినోత్సవ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది ఆర్ఐ గోవర్ధన్, అలవేలు, మౌనిక, జి పి ఓ లు వెంకట్ రెడ్డి, మాణిక్ రెడ్డి, బాలరాజ్, ప్రభాకర్, నాయకులు అప్సర్ షరీఫ్, రవి నాయక్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన మీర్ తాహిర్ అలీ



**పరిగి, జనవరి 25 (ప్రజాజ్యోతి):** పరిగి మున్సిపల్ ప్రజలందరికీ, అలాగే 13వ వార్డు ప్రజలకు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా కౌన్సిలర్ గా పోటీ చేస్తున్న మీర్ తాహిర్ అలీ 77వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాజ్యాంగ విలువలు, ప్రజాస్వామ్య స్ఫూర్తిని ప్రతి పౌరుడు గౌరవించాల్సిన అవసరం ఉందన్నారు. దేశ అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని తెలిపారు. పరిగి మున్సిపల్ పరిధిలో ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం బిఆర్ఎస్ పార్టీ నిరంతరం పనిచేస్తుందని ఆయన తెలిపారు.

## మృతి చెందిన కుటుంబానికి ఆర్థిక సాయం

• అందజేసిన సర్పంచ్ రేణుక దేవి కిషన్ రావు



**యాలాల్ జనవరి 25 ప్రజా జ్యోతి :** మండలం పరిధిలోని దేవనూర్ గ్రామానికి చెందిన దండు.బాలప్ప అనారోగ్య కారణాలతో మృతి చెందగా, విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ రేణుక దేవి కిషన్ రావు మృతుని కుటుంబాన్ని పరామర్శించారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను ఓదార్చి, తనవంతు సహాయంగా ఆర్థిక సాయాన్ని అందజేశారు. సర్పంచ్ మాట్లాడుతూ, కుటుంబ పెద్దను కోల్పోయిన బాధ తీరనిదని,ఇలాంటి సమయంలో గ్రామ పాలకులుగా బాధిత కుటుంబానికి అండగా నిలవడం తమ బాధ్యత అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శంకర్ నాయక్, బొడ్కు.మల్లేశం, గుడ్ల, చంద్రయ్య, మెట్లికృష్ణ, మెట్లి.సూర్యప్రకాష్, నరేష్, ఆశప్ప, మొగులు, నర్సిములు తదితరులున్నారు.

# జాతీయ హాకీ టోర్నమెంట్ కు విద్యార్థి ఎంపిక

## తెలంగాణ టీం కోచ్ గా పిఈటి విక్రమ్

చొప్పదండి, జనవరి 25 (ప్రజా జ్యోతి): ఝార్ఖండ్ రాష్ట్రం లోని రాంచి పట్టణంలో ఈ నెల 27నుండి 31వ తేది వరకు జరిగే ఎస్ జి ఎఫ్ జాతీయ స్థాయి అండర్ –17 బాలుర హాకీ



టోర్నమెంట్ కు చొప్పదండి మండలం రుక్మాపూర్ సైనిక్ స్కూల్ విద్యార్థి కె. చరణ్(9వ తరగతి) ఎంపికయ్యాడు.కాగా ఇదే పాఠశాలకు చెందిన పిఈటి విక్రమ్ ఇదే టోర్నమెంట్ కు తెలంగాణ టీం కోచ్ గా ఎంపికయ్యారు. పి ఈ టి విక్రం ను,చరణ్ ను పాఠశాల డైరెక్టర్ కర్నల్ రాజాదత్త, ప్రిన్సిపాల్ వి. లింగయ్య, ఆర్మీ జె సి ఓ ధర్మరాజు, వైస్ ప్రిన్సిపాల్ లు శ్రీనివాస్, ప్రమోద్ రాజు అభినందించారు.

# మంచినీటి పైప్‌లైన్ నిర్మాణానికి భూమిపూజ

కరీంనగర్ బ్యూరో,జనవరి 26 (ప్రజాజ్యోతి): కరీంనగర్ నగరంలోని 45వ డివిజన్ మంకమ్మ తోటలోని రోడ్డు నంబర్–4లో 7 లక్షల రూపాయల సాధారణ నిధులతో చేపట్టనున్న 300 మీటర్ల మంచినీటి పైప్‌లైన్ నిర్మాణ పనులకు ఆదివారం మాజీ



మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ భూమిపూజ చేశారు.ఈ సందర్భంగా డివిజన్ వాసులు ఎమ్మెల్యే గంగుల కమలాకర్‌కు ఘన స్వాగతం పలికారు. అనంతరం కొబ్బరికాయ కొట్టి పనులను అధికారికంగా ప్రారంభించారు. పనులు నాణ్యతతో పాటు నిర్ణీత గడువులో పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు ఎమ్మెల్యే సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు దిండిగాల మహేశ్, గుగ్గిళ్ల జయశ్రీ–శ్రీనివాస్, మైనార్టీ నగర శాఖ అధ్యక్షుడు సౌకత్ అలీ, అర్బన్ బ్యాంక్ మాజీ డైరెక్టర్ కర్ర సూర్యశేఖర్, సుడా మాజీ డైరెక్టర్ నేతి రవివర్మ, నాయకులు మెతుకు సత్యం, బీఆర్ఎస్ పార్టీ యువజన విభాగం ప్రతినిధులు వొద్నాల రాజు, ఎడబోయిన శ్రీనివాస్ రెడ్డి, రవీందర్, శ్రీనివాస్, మిడిదొడ్డి నవీన్, నందెల్లి చిన్న, మహేష్, అంజలి తదితరులు పాల్గొన్నారు. అలాగే డివిజన్ వాసులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# ఘనంగా వార్షిక పోలీస్ డీమొబిలైజేషన్ పరేడ్


కరీంనగర్ క్రైం,జనవరి 25,ప్రజాజ్యోతి: కరీంనగర్ పోలీస్ కమిషనర్ పరేడ్ గ్రౌండ్ లో ఆదివారం వార్షిక డీ–మొబిలైజేషన్ పరేడ్ ను ఘనంగా నిర్వహించారు,ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం హాజరయ్యారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం



నిర్వహించే ఈ అన్యువల్ మొబిలైజేషన్ కార్యక్రమం ద్వారా సిబ్బందికి వృత్తిపరమైన శిక్షణను పునరుద్ధరించడం జరుగుతుందని తెలిపారు. బేసిక్ ఇండక్షన్ ట్రైనింగ్ పూర్తయిన తర్వాత, ఇలాంటి వార్షిక శిక్షణా తరగతులు పోలీసుల్లో మరింత నైపుణ్యాన్ని, ఆత్మవిశ్వాసాన్ని నింపుతాయని, దీనివల్ల ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలు అందించవచ్చని పేర్కొన్నారు. గత నాలుగు వారాలుగా జరిగిన ఈ శిక్షణా కాలంలో సిబ్బందికి క్షేత్రస్థాయి విధులకు సంబంధించిన పలు కీలక అంశాలపై తర్ఫీదు ఇచ్చారన్నారు. వివిధ రకాల తుపాకుల వినియోగం, మెయింటెనెన్స్‌పై ప్రత్యేక శిక్షణ, ఖైదీలను కోర్టులకు లేదా ఇతర ప్రాంతాలకు తీసుకెళ్లే సమయంలో పాటించాల్సిన భద్రతా నియమాలు తెలిపినట్లు పేర్కొన్నారు,ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీలు వెంకటరమణ, భీంరావు, ఆర్.ఐ. పరిపాలన రజినీకాంత్ కమిషనరేట్ పరిధిలోని పలువురు ఉన్నతాధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ బిజెపికి ఓటు వేయడం వృధానే..

కరీంనగర్ టౌన్, జనవరి 25 (ప్రజాజ్యోతి) కార్పొరేషన్ ఎన్నికల్లో బీఆర్ఎస్ బిజెపి ఓట్లు వేయడం వృధానేనని వారికి ఓటు వేస్తే కరీంనగర్ అభివృద్ధి కుంటుపడుతుందని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. కరీంనగర్ అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యమవుతుందని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో మేమంతా కలిసి కరీంనగర్ ను అత్యుత్తమంగా తీర్చిదిద్దుతామని తెలిపారు.
ఆదివారం 64 డివిజన్లో గందె కల్పన ఆధ్వర్యంలో జరిగిన జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి వెలిచాల రాజేందర్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు.



అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాజేంద్ర రావు మాట్లాడుతూ కార్పొరేషన్ ఎన్నికల్లో బీఆర్ఎస్ బిజెపికి ఓటు వేస్తే మురిగిపోతుందని పేర్కొన్నారు. గల్లీ గల్లీలో సమస్యల పరిష్కారం కాంగ్రెస్‌తోనే సాధ్యమవుతుందని పారిశుద్ధ పనులు రోడ్ల నిర్మాణం డ్రైనేజీల నిర్మాణం తాగునీటి సరఫరా పోలీస్ పరంగా రెవెన్యూ పరంగా సమస్యలు పరిష్కారం కాంగ్రెస్‌తోనే సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ప్రజలంతా కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ అభ్యర్థులను ఆశీర్వదించి అండగా నిలిచి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. తద్వారా కరీంనగర్ నగరాన్ని తెలంగాణ రాష్ట్రంలోనే అత్యద్భుతంగా తీర్చిదిద్దుకుందామని రాజేందర్ రావు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలో ఉంది గనుక సమస్యలన్నీ కాంగ్రెస్‌తోనే పరిష్కారం అవుతాయని ప్రజలంతా కాంగ్రెస్ అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నగర కాంగ్రెస్ అధ్యక్షుడు వైద్యుల అంజన్ కుమార్ అర్బన్ బ్యాంక్ చైర్మన్ కర్ర రాజశేఖర్ కాంగ్రెస్ నాయకులు గందే కల్పన విశ్వేశ్వరరావు చక్రధర్ రావు కాంగ్రెస్ నాయకులు డివిజన్ ప్రతినిధులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కరీంనగర్ జిల్లా కలెక్టర్‌కు రాష్ట్ర స్థాయి విశిష్ట గౌరవం

## ఎన్నికల నిర్వహణలో ఉత్తమ కృషికి అవార్డు

కరీంనగర్ బ్యూరో,జనవరి 25 (ప్రజాజ్యోతి) జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన రాష్ట్ర స్థాయి వేడుకల్లో కరీంనగర్ జిల్లాకు మరో విశిష్ట గౌరవం దక్కింది. ఎన్నికల నిర్వహణలో వినూత్న కార్యక్రమాలు, ఓటర్ల అవగాహన, సిబ్బంది శిక్షణ మరియు సామర్థ్యాభివృద్ధి రంగాల్లో చూపిన ఉత్తమ ప్రతిభకు గాను కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతిని రాష్ట్ర స్థాయి అవార్డు వరించింది.హైదరాబాద్‌లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా కలెక్టర్ పమేలా సత్పతి ఈ అవార్డును స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల యంత్రాంగం చేసిన కృషిని రాష్ట్ర స్థాయిలో గుర్తించడం కరీంనగర్ జిల్లాకు గర్వకారణంగా నిలిచింది.కలెక్టర్ పమేలా సత్పతి దిశా నిర్దేశంలో ఎన్నికల ప్రక్రియలో కీలకమైన ఎన్నికల అధికారులు, సహాయక అధికారులు, పోలింగ్ సిబ్బంది, పరిశీలకులకు సమగ్ర శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. ఎన్నికల నిబంధనలు, విధివిధానాలపై స్పష్టమైన అవగాహన కల్పించడంతో పాటు, సిబ్బంది నైపుణ్యాలను మెరుగుపరచి పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించేలా పలు చర్యలు చేపట్టారు. అదేవిధంగా, ఓటర్లలో ప్రజాస్వామ్య విలువలపై అవగాహన పెంచేలా వినూత్న కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడం ద్వారా ప్రజల్లో ఎన్నికలపై నమ్మకాన్ని పెంపొందించడంలో జిల్లా ఎన్నికల యంత్రాంగం కీలక పాత్ర పోషించింది. ఈ సమిష్టి కృషే ఈ రాష్ట్ర స్థాయి అవార్డుకు ప్రధాన కారణంగా నిలిచింది.ఈ సందర్భంగా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ, "జిల్లా ఎన్నికల యంత్రాంగం, అధికారులు, సిబ్బంది అందరి సమష్టి కృషి వల్లే ఈ గౌరవం దక్కింది. ఎన్నికల నిర్వహణలో భాగస్వాములైన ప్రతి ఒక్కరికీ ఈ అవార్డును అంకితం చేస్తున్నాను" అని తెలిపారు. ఎన్నికల విధుల్లో పాల్గొన్న ప్రతి అధికారికి ఆమె అభినందనలు తెలియజేశారు.







ఈ అవార్డు జిల్లా ఎన్నికల యంత్రాంగం ప్రజాస్వామ్య విలువలకు కట్టుబడి, సుశిక్షిత సిబ్బందితో సమర్థవంతంగా ఎన్నికలు నిర్వహించగల సామర్థ్యాన్ని ప్రతిబింబిస్తోందని అధికారులు ఆనందం వ్యక్తం చేశారు.

# సుల్తానాబాద్ మున్సిపల్ 1వ వార్డులో రూ.1.31 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

## కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపిస్తే మరింత అభివృద్ధి

## ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు

సుల్తానాబాద్, జనవరి 25 (ప్రజా జ్యోతి) సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని 1వ వార్డులో రూ.1 కోటి 31 లక్షల వ్యయంతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు శనివారం శంకుస్థాపన చేశారు. అలాగే పెద్దమ్మ ఆలయ ప్రాంగణంలో కాంపౌండ్ వాల్ నిర్మాణానికి కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఈర్ల స్వరూప శేఖర్‌ను భారీ మెజార్టీతో గెలిపిస్తే సుగ్లాంపల్లి 1వ వార్డును అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. గత పాలకుల నిర్లక్ష్యంతో వెనుకబడిన ఈ వార్డును అభివృద్ధి పథంలోకి తీసుకురావడమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. వార్డులో తాగునీరు, డ్రైనేజీ వ్యవస్థ, సీసీ రోడ్లు, ఇతర మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి దశలవారీగా అభివృద్ధి పనులు చేపడతామని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పట్టణాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. అదేవిధంగా 1వ వార్డులో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తున్న దుగ్యాల సంతోష్ రావును ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. పార్టీలో ఆయన సేవలకు తగిన గుర్తింపు, సముచిత ప్రాధాన్యత ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్,



మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపల ప్రకాష్ రావు, గాజుల రాజమల్లు, ఉట్ల వరప్రసాద్, సాయిరి మహేందర్, పన్నాల రాములు, తిరుపతి కంకణాల సంతోష్‌లతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు, వార్డు వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ వేళ కోరుట్లలో రాజకీయ చలనం

## జోరుగా టికెట్ ఆశావహుల పైరవీలు

## కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో అసంతృప్తి చర్చ

కోరుట్ల,జనవరి 25 ప్రజాజ్యోతి మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ సమయం సమీపిస్తున్న నేపథ్యంలో కోరుట్ల పట్టణంలో రాజకీయ కార్యకలాపాలు వేగం పుంజుకున్నాయి. వార్డు వార్డుకు ఆశావహుల సంఖ్య పెరుగుతుండటంతో, టికెట్ ఎవరికి దక్కుతుందనే అంశం ప్రధాన చర్చగా మారింది. రాజకీయ పార్టీలకు చెందిన ఆశావహులు తమ అవకాశాలను మెరుగుపర్చుకునే ప్రయత్నంలో భాగంగా స్థానిక నాయకులు, పార్టీ పెద్దలను కలుస్తూ పైరవీలు ప్రారంభించారు. కొందరు అభ్యర్థులు గతంలో చేసిన సేవలను ప్రస్తావిస్తూ టికెట్ కోసం ప్రయత్నాలు సాగిస్తుండగా, మరికొందరు వేరే పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో అడుగుపెట్టినా అవకాశం దక్కుతుందనే ఆశతో రంగంలోకి దిగుతున్నారు.ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీలో టికెట్ పంపకాలపై అసంతృప్తి స్వరాలు వినిపిస్తున్నాయి. గతంలో జరిగిన కొన్ని ఎన్నికల్లో పార్టీ కోసం దీర్ఘకాలంగా పనిచేసిన కార్యకర్తలకు ప్రాధాన్యం ఇవ్వకుండా, ఇటీవల పార్టీలో చేరిన వారికి టికెట్లు ఇస్తారని ఉదాహరణలు ఉన్నాయన్న అభిప్రాయం కొంతమంది కార్యకర్తల్లో వ్యక్తమవుతోంది. పార్టీ కష్టకాలంలో పనిచేసిన వారిని గుర్తించి, వారికే అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందని కాంగ్రెస్ శ్రేణులు అభిప్రాయపడుతున్నాయి. ఇదే సమయంలో, అన్ని అంశాలను పరిశీలించి సమతూకంతో నిర్ణయాలు తీసుకోవాల్సిన బాధ్యత పార్టీ అధిష్టానంపై ఉందని రాజకీయ పరిశీలకులు అంటున్నారు.
మొత్తంగా మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ సమయం దగ్గర పడుతున్న కొద్దీ కోరుట్ల పట్టణంలో టికెట్ ఆశావహుల సందడి పెరుగుతుండగా, పార్టీల్లో అంతర్గత చర్చలు మరింత ఊపందుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# చొప్పదండిలో జాతీయ ఓటర్ల దినోత్సవం

చొప్పదండి, జనవరి 25 (ప్రజా జ్యోతి): భారత ఎన్నికల సంఘం స్థాపన దినోత్సవాన్ని పురస్కరించుకుని చొప్పదండిలో ఆదివారం జాతీయ ఓటర్ల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం జనవరి 25న జాతీయ ఓటర్ల




దినోత్సవాన్ని జరుపుకుంటారు. యువ ఓటర్లు రాజకీయ ప్రక్రియలో పాల్గొనేలా ప్రోత్సహించడానికి భారత ప్రభుత్వం ఈ కార్యక్రమం ఏర్పాటు చేసింది. మొదటగా 2011 జనవరి 25న నిర్వహించారు. తాహసిల్దార్ కార్యాలయం నుండి ఎన్టీఆర్ చౌరస్తా వరకు విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం మానవహారం ఏర్పాటుచేసి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ పి. నవీన్ కుమార్ ,మండల విద్యాధికారి మోహన్, సోషల్ వెల్ఫేర్ అధికారి సత్యం, ఎన్నికల నాయబ్ తహశీల్దార్లు కమ్రోద్దీన్, మన్మిత్ సింగ్, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు త్రిపాల్ సింగ్, రహీమ్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి టెండర్లపై సిబిఐ చే విచారణ జరిపించాలి

## సిఎంను కాపాడుతున్న బిజెపి

## కప్పి పుచ్చుకోవడానికే మా నాయకులపై సిట్ విచారణ

గోదావరిఖని , జనవరి 25(ప్రజా జ్యోతి) రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఒరిస్సాలోని సింగరేణికి సంబంధించిన నైని బొగ్గు బ్లాక్ టెండర్లపై సిబిఐ చే విచారణ జరిపించాలని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ డిమాండ్ చేశారు. ఆదివారం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలోని టీబీజీకేఎస్ కేంద్ర కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ తో కలిసి మాట్లాడారు.కాంగ్రెస్ పార్టీ రెండేళ్ల పాలనలో అనేక కుంభకోణాలు జరిగాయని,ప్రశ్నించిన వారిని కేసుల పేరుతో వేధిస్తున్నారని ఆరోపించారు.నైనీ బొగ్గు బ్లాకును ముఖ్యమంత్రి బంధువుకు కట్టబెట్టే ప్రయత్నం చేయడం వాస్తవం కాదా అని ప్రశ్నించారు.ఈ విషయంపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ముఖ్యమంత్రిని,ప్రభుత్వాన్ని కాపాడే ప్రయత్నం చేస్తున్నారని ఆక్షేపించారు.టెండర్ల ప్రక్రియ పారాదర్శకంగా జరుగుతుందని ప్రకటించిన భట్టి విక్రమార్క ఎందుకు రద్దు చేశారని కొప్పుల ప్రశ్నించారు.బిజెపి కూడా సమీక్షల పేరుతో కంటి తడుపు చర్యలు చేపట్టిందని విమర్శించారు.కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కూడా ముఖ్యమంత్రిని కాపాడే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.బిఆర్ఎస్ హయాంలో మైనస్ టెండర్లు కేటాయించామని,దీనివల్ల




ఆర్థికంగా ఎలాంటి నష్టం వాటిల్ల లేదని గుర్తు చేశారు.కాంగ్రెస్ హయాంలో ఎక్కువ రేటుతో కోడ్ చేయడం వల్ల వేలకోట్ల డబ్బును దోచుకున్నారని మాజీ మంత్రి దుయ్యబట్టారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు చిత్తశుద్ధి ఉంటే సిబిఐచే విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.అవసరమైతే 2014 నుంచి జరిగిన టెండర్ల ప్రక్రియ పై కూడా విచారణకు సిద్ధమని సవాల్ విసిరారు. రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో రెండేళ్లపాటు కూల్చివేతలు విధ్వంసం పాలన జరిగిందని మండిపడ్డారు కార్పొరేషన్ ఎన్నికలలో ఓటర్లు ఓటు ద్వారా కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలని కొప్పుల ఈశ్వర్ పిలుపునిచ్చారు విలేకరుల ఈ సమావేశంలో నాయకులు పిటి స్వామి,కౌశిక హరి,గోపు ఐలయ్య యాదవ్,మూల విజయ రెడ్డి,చిలకలపల్లి శ్రీనివాస్,మురళీధర్ రావు,పర్లపల్లి రవి,బొడ్డు రవీందర్, పాముకుంట్ల భాస్కర్,కృష్ణవేణి,జెవి రాజు,సంధ్యారెడ్డి,అంజలి పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలోకి భారీగా వలసలు

చొప్పదండి ,జనవరి 25 ( ప్రజా జ్యోతి): చొప్పదండి పట్టణ కేంద్రానికి చెందిన పలువురు కరీంనగర్ ఇందిరా భవన్ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి కండువా కప్పి



పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. రాబోవు మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేయాలని అందరికీ సముచిత స్థానం కల్పిస్తామని ఆయన హామీ ఇచ్చారు. పార్టీలో వడ్లూరి సరిత–శ్రీనివాస్ దంపతులు, వడ్లూరి రాజయ్య, సింహాచలం తులసి –ప్రభాకర్ దంపతులు చేరారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నిజానపురం చందు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు పురం రాజేశం, ముద్దం తిరుపతి గౌడ్, పెరుమాండ్ల గంగయ్య గౌడ్, కొట్టె అశోక్, వల్లాల కృష్ణహరి, ముద్దసాని రంగన్న, మునిగాల సుధాకర్ , మునిగాల చందు, గుంటి స్వరూప, పిట్టల వెంకటేష్, లింగంపల్లి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కు తప్పక వినియోగించుకోవాలి

## జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్.శివకుమార్

కరీంనగర్ బ్యూరో, జనవరి 25 (ప్రజాజ్యోతి) ప్రజాస్వామ్య దేశంలో సామాన్య పౌరుడి




ఆయుధం ఓటుహక్కు అని.. ఎన్నికల వేళ ప్రలోభాలకు లొంగకుండా ఓటు హక్కును తప్పక వినియోగించుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్.శివకుమార్ అన్నారు. జాతీయ ఓటరు దినోత్సవం పురస్కరించుకొని కలెక్టరేట్ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ ప్రజాస్వామ్య పరిరక్షణలో పాలకులను ఎన్నుకోవడంలో ప్రతి ఓటు ఎంతో కీలకమైందని అన్నారు. ఓటు హక్కును తప్పక వినియోగించుకోవాలని, అప్పుడే ప్రజాస్వామ్యం మరింతగా పరిడవిల్లుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ఓటర్ ప్రతిజ్ఞ చేశారు. ఉత్తమ సేవలు అందించిన ఏఈఆర్ఓలు, ఈఆర్ఓలు, టెక్నికల్ మేనేజర్లు, బీఎల్వోలకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి చేతుల మీదుగా సర్టిఫికెట్లు ప్రదానం చేశారు.
యువ ఓటర్లకు గుర్తింపు కార్డులు అందించారు. పలువురు సీనియర్ సిటిజన్లను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఓటు హక్కు ప్రాధాన్యతను వివరిస్తూ విద్యార్థులు పలు ప్రదర్శనలు ఇచ్చారు.
ర్యాలీని ప్రారంభించిన అడిషనల్ కలెక్టర్ జాతీయ ఓటర్ దినోత్సవ సందర్భంగా జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియం నుంచి భగత్ సింగ్ చౌరస్తా మీదుగా కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు. అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్ ఈ ర్యాలీని ప్రారంభించారు.ఓటును మించి ఏది లేదు– నేను కచ్చితంగా ఓటు వేస్తాను అనే నినాదంతో ర్యాలీ తీశారు. కరీంనగర్ క్రీడా పాఠశాల విద్యార్థులు, స్కౌట్, గైడ్స్ విద్యార్థులు, కలెక్టరేట్, రెవెన్యూ సిబ్బంది ఇతర శాఖల సిబ్బంది ర్యాలీలో పాల్గొన్నారు.
ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి మహేశ్వర్, జిల్లా క్రీడా శాఖ అధికారి శ్రీనివాస్ గౌడ్, బీసీ సంక్షేమ అధికారి అనిల్ ప్రకాష్, డీవైఎస్ఓ శ్రీనివాస్, జిల్లా యువజన అధికారి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# రామలింగేశ్వర స్వామి ఆలయ నూతన కమిటీ ఎన్నిక

కోనరావుపేట: జనవరి.25(ప్రజాజ్యోతి) కొనరావుపేట మండలం నిజామాబాద్ గ్రామంలో గుడిపేట రామలింగేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి కొరకై ఆదివారం నాడు ఆలయ ఆవరణలో



సర్వసభ్య సమావేశం నిర్వహించి నూతనంగా ఆలయ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఇందులో ఆలయ ధర్మకర్తలు తాళ్ళపెల్లి తిరుపతి గౌడ్,రాజేశం గౌడ్,అధ్యక్షులు కొండం దేవరెడ్డి,ఉపాధ్యక్షులు ఈర్ల పర్ష రాములు,తాళ్ళపెల్లి తిరుపతి గౌడ్, ప్రధాన కార్యదర్శి ఎగ్గె మహేందర్,కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాస్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్,శ్రీనివాస్, గౌరవ సభ్యులుగా
ప్రభాకర్, రవి ,నాగరాజు, శివకృష్ణ ,మల్లేశం, అంజయ్య, భాస్కర్ రెడ్డి, లను ఎన్నుకున్నారు

# ఉత్తమ బీఎల్ఓగా పామర్తి నాగేశ్వరి







**సత్తుపల్లి జనవరి25(ప్రజా జ్యోతి)** ఉత్తమ బూత్ లెవెల్ ఆఫీసర్ గా పామర్తి నాగేశ్వరి రేగళ్ళపాడు అంగన్వాడి టీచర్ గా ఉత్తమ అవార్డు ఎంచుకున్నట్లు సత్తుపల్లి తాసిల్దార్ సత్యనారాయణ ఆమెకు ఆదివారం స్థానిక జేవియర్ డిగ్రీ కళాశాలలో అవార్డు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేషనల్ ఓటర్స్ దినోత్సవం సందర్భంగా బిఎల్వోలు 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు పై అవగాహన కల్పించి, ఓటు మన బాధ్యత,మన హక్కు దాని విలువను అందరికీ వివరించడంలో ఆమె ఉత్తమ అవార్డు ఎంచుకుందని, 100% మ్యాపింగ్ పూర్తిచేసి రేగళ్లపాడు గ్రామపంచాయతీని ఆదర్శంగా ఉంచిందని అభినందించారు. అంతేకాకుండా గతంలో కూడా ఉత్తమ అంగన్వాడీ టీచర్ గా అవార్డు అందుకున్న ఆమెను సేవలపై కొనియాడారు. ఈ విధంగా ఉత్తమ అవార్డు పొందటంపై సిడిపిఓ మెహర్ ఉన్నిస బేగం, సూపర్వైజర్ రజిని, గ్రామస్తులు ఆమెను అభినందించారు.

# మంత్రి తుమ్మలను కలిసిన బెటాలియన్ పోలీసులు

– బెటాలియన్ బదిలీల సమస్యను పరిష్కరించండి మంత్రి తుమ్మలకు వినతి



**సత్తుపల్లి జనవరి25(ప్రజా జ్యోతి)** మండల పరిధిలోని గంగారం గ్రామంలో గల 15 బెటాలియన్ పోలీసులు, తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆయన స్వగృహమైన గండుగులపల్లి లో ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారికి ఎన్నో సంవత్సరాల నుంచి బదిలీల సమస్య లేదని,మాకు బదిలీ అవకాశాన్ని కల్పించాలని ఆయనకు విన్నవించారు. వారి సమస్యను పరిశీలించిన మంత్రి తుమ్మల ప్రస్తుతం బదిలీల అంశం ప్రభుత్వ పరిశీలనలో ఉందని, ఈ సమస్యను ఉన్నతాధికారులతో మాట్లాడి సాధ్యమైనంత త్వరగా పరిష్కారం లభించేలా చూస్తానని వారికి భరోసా ఇచ్చారు. మంత్రి స్పందన పట్ల పోలీస్ సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తూ, ఆయనకు కృతజ్ఞతలు తెలిపి, శాలువాతో అభినందించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# ఘనంగా ఓటర్ దినోత్సవ ర్యాలీ




**కారేపల్లి, జనవరి 25 ప్రజా జ్యోతి :** జాతీయ ఓటర్ దినోత్సవ సందర్భంగా సింగరేణి మండల కేంద్రం కారేపల్లి లో ఆదివారం అధికారులు, విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. కస్తూర్బా విద్యాలయం నుండి ప్రారంభమైన ర్యాలీ పోలీస్ స్టేషన్ మీదుగా బస్టాండ్ సెంటర్ చేరుకొని మానవహారం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా నూతన ఓటర్లతో తమ ఓటు హక్కును ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా, నిజాయితీగా ఓటు వేస్తామని, ప్రజాస్వామ్యాన్ని కాపాడతామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ అనంతుల రమేష్, ఎస్సై బైరు గోపి, సర్పంచ్ మేదరి వీర ప్రతాప్ (టోనీ) లు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు ఎంతో విలువైనదని దానిని తప్పనిసరిగా వినియోగించుకోవాలని కోరారు. 18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరు తమ ఓటును నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ దుగ్గిరాల జయరాజు, డీటి, పి. కృష్ణయ్య, ఆర్ఐ జగదీశ్ ఎస్ ఓ ఝాన్సీ సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

# మున్యాతండాలో ట్యాంకర్ ద్వారా నీటి సరఫరా



**కారేపల్లి, జనవరి 25 ప్రజా జ్యోతి :** సింగరేణి మండలం రావోజీతండా గ్రామ పంచాయతీలో గత రెండు రోజులుగా మిషన్ భగీరథ నీటి సరఫరా నిలిచింది. శివారు గ్రామమైన మూన్య తండాలో నీటి సరఫరాకు అంతర్గత పైప్ లైన్ లేకపోవడంతో ప్రజలు ఇబ్బంది పడ్డారు. దీంతో స్పందించిన సర్పంచ్ భూక్య లాలు పంచాయితీ ప్రజల దాహోర్తిని తీర్చడానికి రంగం లోకి దిగారు. పంచాయతీ ద్వారా వాటర్ ట్యాంకును తెప్పించి గ్రామస్తులకు నీటి సరఫరాను చేయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా సమస్య తెలిసిన వెంటనే పరిష్కారం చేయిస్తున్నట్లు తెలిపారు.

# గణతంత్ర దినోత్సవం ఘనమైనది: డాక్టర్ కొండలరావు



**ఖమ్మం మధిర: జనవరి 25 ప్రజా జ్యోతి** గణతంత్ర దినోత్సవం ఘనమైనదని, రాజ్యాంగం ద్వారా భారతదేశం ప్రజాస్వామ్య దేశంగా పరిణవిల్లిందని, రిటైర్డ్ డి ఎం హెచ్ ఓ, డాక్టర్ ఆదిమల్లు కొండలరావు అన్నారు. ఆదివారం అయిన ప్రజా జ్యోతి తో మాట్లాడుతూ, ఎందరో త్యాగదనుల ఫలితంగా దేశానికి స్వతంత్రం వచ్చిందన్నారు. భారతదేశానికి రాజ్యాంగాన్ని అందించిన పితామహుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు. సుమారు మూడు సంవత్సరాలు శ్రమించి రచించిన రాజ్యాంగం దేశ సార్వభౌమత్వాన్ని, సమగ్రతను ప్రజాస్వామ్యాన్ని కాపాడిందన్నారు. ప్రజల అభీష్టం మేరకు పరిపాలించే హక్కులను రూపొందించారని తెలిపారు. గణతంత్రం అంటే ప్రజలు పాలించే దేశమని అర్థం అన్నారు. మానవ హక్కులతో పాటు చరాచర జీవరాశుల హక్కులను కూడా కాపాడే విధంగా రాజ్యాంగంలో సూత్రీకరించారని తెలిపారు. మహోన్నత మేధా సంపతి కలిగిన అంబేద్కర్ రచించిన రాజ్యాంగం అమూల్యమైందని అన్నారు ప్రజలందరూ రాజ్యాంగబద్ధంగా సుఖంగా జీవించాలని డాక్టర్ కొండలరావు ఆకాంక్షించారు. ఆయన మధిర, బనిగళ్లపాడు ఆసుపత్రులలో డాక్టర్ గా పనిచేశారు. అనంతరం ఖమ్మం, నల్లగొండ జిల్లాల డిఎంహెచ్ ఓ గా పనిచేసి నల్లగొండలో రిటైర్ అయ్యారు. మధిరలో ఆసుపత్రి నిర్మించి, వైద్య వృత్తిని కొనసాగిస్తున్నారు. ఈ సందర్భంగా ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఎత్తిన మువెన్నల జెండా సగర్వంగా ఎగిరింది



**ఖమ్మం వైరా జనవరి 25 ప్రజా జ్యోతి** దేశభక్తుల త్యాగ ఫలితంగా భారతదేశ్యానికి స్వాతంత్రం సిద్ధించింది. మహనీయుల పోరాట ఫలితంగా రెండు శతాబ్దాల బ్రిటిష్ సామ్రాజ్యవాద పాలన అంతమైంది. గణతంత్రం వైభవాన్ని చాటిచెప్పింది. ప్రజాస్వామ్య రాజ్యాంగ పీఠిక ఏడున్నర దశాబ్దాలు పూర్తిచేసుకుని ఎనిమిదో దశాబ్దంలోకి చెరువలో ఉంది. ఈ సుదీర్ఘ గణతంత్రంలో ప్రజలకు జరిగిన ప్రయోజనాలను చూస్తే, మెరుగైన సమాజం ఏర్పడ్డది. దేశ వనరులతో పోల్చుకుంటే అభివృద్ధి జరగాల్సినంత జరగలేదనేది నిజం. బడుగు, బలహీన వర్గాలకు విస్తృతమైన ఆర్థిక ప్రయోజనాలు చేకూర్చాల్సిన అవసరం ఉంది. 18వ శతాబ్దం మధ్యయుగంలో వ్యాపార నిమిత్తం బతుకుతెరువు కోసం వచ్చిన ఆంగ్లేయులు భారతదేశంలో రాజుల మధ్య ద్వేషాలను గమనించి ఒక్కొక్కటిగా రాజ్యాలను కొల్లగొడుతూ భారతదేశాన్ని అంతిమంగా అస్తగతం చేసుకున్నారు. దేశ ఆక్రమణకు వ్యతిరేకంగా అనేకమంది స్వాతంత్ర యోధులు పోరాడారు. 20వ శతాబ్దం మొదటి దశలో ఉద్యమం మరింత ఊపొందుకొని స్వాతంత్ర దిశగా పయనించింది, గాంధీ నెహ్రూ అహింస మార్గం వైపు ఉద్యమించారు. సుభాష్ చంద్రబోస్ అల్లూరి సీతారామరాజు, భగత్ సింగ్, ఆజాద్ లాంటి యోధులు తిరుగుబాటు ఉద్యమాలు నిర్వహించారు. అనివార్యంగా 1947లో ఆగస్టు 15 స్వతంత్రం వచ్చినప్పటికీ, మూడేళ్ల పాటు దేశానికి రాజ్యాంగం లేదు. ప్రత్యేక రాజ్యాంగం రూపొందించాలని, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ని డ్రాఫ్టింగ్ కమిటీ చైర్మన్గా నియమించడం జరిగింది. ఆయన నాయకత్వంలో అనేక దేశాల రాజ్యాంగాలను పరిశీలించి మెరుగైన ప్రజాస్వామ్యం రాజ్యాంగాన్ని నిర్మించడం జరిగింది. ఈ రాజ్యాంగాన్ని 1950 జనవరి 26 భారత ప్రభుత్వ ఆమోదించింది. జనవరి 26 ఎంచుకోవటానికి కారణం,1929లో కాంగ్రెస్ పార్టీ లాహోర్లో సంపూర్ణ స్వతంత్రం అనే నినాదం ప్రకటించింది. స్వాతంత్రం తర్వాత ఆ తేదీనే రాజ్యాంగ దినోత్సవంగా మనం జరుపుకుంటున్నాం గణతంత్రం అంటే ప్రజలు పాలించే దేశమని అర్థం. ప్రజలకి హక్కులు తెచ్చి పెట్టిన రోజు ఈ రోజునే రాష్ట్రపతి చేతుల మీదుగా ఎర్రకోట మీద జెండా ఎగరేస్తారు. స్వాతంత్ర దినోత్సవం రోజున ప్రధాని జెండ ఎగురవేస్తారు, గణతంత్ర దినోత్సవం రోజు రాష్ట్రపతి ప్రజలకు ప్రజ పాలన వచ్చిన దినంగా మువ్వెన్నల జెండా ఎర్రకోట మీద సగర్వంగా ఎగురవేస్తారు.

# అన్నపురెడ్డిపల్లిలో 108 సేవలు కరువు.. అధికారుల నిర్లక్ష్యమే కారణం!

– మండలానికి అంబులెన్స్ మంజూరు.. కానీ సేవలు మాత్రం గల్లంతు
– ఈ నెలలోనే 4--5 ప్రమాదాలు.. సమయానికి రాక ప్రాణనష్టం
– 'ఏజెన్సీ ప్రజల ప్రాణాలు విలువలేవా?' అంటూ మండలంలో ఆగ్రహం



**అన్నపురెడ్డిపల్లి, జనవరి 25, ప్రజాజ్యోతి :** భద్రాద్రి జిల్లా అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో అత్యవసర సేవలు అందించాల్సిన 108 అంబులెన్స్ వ్యవస్థ పూర్తిగా విఫలమవుతోందని ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మారుమూల ఏజెన్సీ ప్రాంతమైన ఈ మండలంలో రవాణా సదుపాయాలు సరిగా లేకపోవడంతో అత్యవసర సమయంలో అంబులెన్స్ అందక ప్రజలు ప్రాణాల కోసం పోరాడాల్సిన పరిస్థితి ఏర్పడింది. మండలానికి మంజూరైన 108 అంబులెన్స్ ఉన్నప్పటికీ సమయానికి అందుబాటులో ఉండడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. అత్యవసర పరిస్థితుల్లో 30 నుంచి 40 కిలోమీటర్ల దూరం వెళ్లి వైద్యం పొందాల్సిన దుస్థితి నెలకొంది. అంబులెన్స్ సేవలు అందక ఇటీవల పలువురు ప్రమాద బాధితులు ప్రాణాలు కోల్పోయిన ఘటనలు ప్రజలను కలచివేశాయి. నిన్న అన్నపురెడ్డిపల్లి మండలానికి చెందిన ఓ గ్రామస్తుడు ప్రమాదానికి గురై తీవ్రంగా గాయపడగా, అంబులెన్స్ సమయానికి రాకపోవడంతో చికిత్స ఆలస్యమై మృతి చెందినట్లు స్థానికులు చెబుతున్నారు. ఈ ఘటనతో మండలవ్యాప్తంగా తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. ఇదొక్కటే కాదని ఈ నెలలోనే నాలుగు నుంచి ఐదు రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకున్నాయని, వాటిలో కూడా అంబులెన్స్ సమయానికి రాక బాధితుల ప్రాణాలు ప్రమాదంలో పడ్డాయని ప్రజలు వాపోతున్నారు. అంబులెన్స్ కోసం ఎదురు చూస్తూ గాయపడిన వారు రోడ్లపైనే విలవిలలాడిన పరిస్థితులు ఉన్నాయని చెబుతున్నారు. అంబులెన్స్ సిబ్బందిని ప్రశ్నించగా కొత్తగూడెం నుంచి వరంగల్, ఖమ్మం వంటి దూర ప్రాంతాలకు రోగులను తరలించాల్సి రావడంతో మండలంలో అంబులెన్స్ ఖాళీగా ఉండడం లేదని సమాధానం ఇచ్చినట్లు తెలిసింది. కానీ మారుమూల ఏజెన్సీ మండలాన్ని ఖాళీ చేసి ఇతర ప్రాంతాలకు అంబులెన్స్ పంపడం ఎంతవరకు సమంజసమని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. మండల కేంద్రంలో ప్రజలు, వృద్ధులు, గర్భిణీలు, విద్యార్థులు ఉన్నారని, ఎప్పుడు ఏ అత్యవసరం వస్తుందో తెలియని పరిస్థితి ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో 2500 మందికి పైగా విద్యార్థులు వసతి గృహాల్లో చదువుతున్న నేపథ్యంలో అత్యవసర సేవలు నిరంతరం అందుబాటులో ఉండాల్సిన అవసరం ఉందని ప్రజలు పేర్కొంటున్నారు. గతంలో గురుకుల పాఠశాలలో ఫుడ్ పాయిజన్ ఘటనలో పలువురు విద్యార్థులు అస్వస్థతకు గురైనప్పుడు అత్యవసరంగా అంబులెన్స్లు ఏర్పాటు చేసి చికిత్సకు తరలించిన సందర్భాన్ని గుర్తు చేస్తున్నారు. అలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. కావున మండలానికి మంజూరైన 108 అంబులెన్స్ను దూర ప్రాంతాలకు తరలింపుల పేరుతో బయటకు పంపకుండా స్థానిక ఏజెన్సీ ప్రజలకు అందుబాటులో ఉంచాలని అధికారులు తక్షణమే చర్యలు చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ప్రజల ప్రాణాలతో చెలగాటమే అవుతుందని మండలవాసులు హెచ్చరిస్తున్నారు.

### రాష్ట్ర విద్యాశాఖ అధికారుల

# ప్రశంసలు పొందిన కాంప్లెక్స్ హెచెం శైలకుమారి









**సత్తుపల్లి జనవరి25(ప్రజా జ్యోతి)** ఫౌండేషన్ లిటరసీ అండ్ న్యూమరసీ (ఎఫ్ ఎల్ ఎన్)అంశంపై శనివారం హైదరాబాదులో టీశాట్ చానల్ లో చర్చలో పాల్గొన్న సత్తుపల్లి స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు ఆర్.శైలకుమారి, విద్యాశాఖ కార్యదర్శి యోగితారాణా, స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ నవీన్ నికోలస్ ల ప్రత్యేక ప్రశంసలు అందుకున్నారు. ఇరువురు అధికారులతో పాటు ప్యానెల్ చర్చలో ఖమ్మం జిల్లా నుండి ఏకైక స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలుగా శైలకుమారి పాల్గొన్నారు. క్షేత్రస్థాయిలో పాఠశాలలను పరిశీలిస్తున్నప్పుడు ఎఫ్ ఎల్ ఎన్ అమలులో ఎదురౌతున్న అనుభవాలను సోదాహరణంగా విశ్లేషణ చేస్తూ అధికారులకు వివరించారు. విద్యార్థులకు కలుగుతున్న ప్రయోజనాలు, సమస్యలను వివరిస్తూ వాటికి పరిష్కారాలను కూడా చర్చలో పాల్గొన్న శైలకుమారి వివరించారు. విద్యాశాఖ కార్యదర్శి యోగితారాణా,స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ నవీన్ నికోలస్ స్పందిస్తూ క్షేత్ర స్థాయిలో పాఠశాలలను పర్యవేక్షిస్తూ ఉపాధ్యాయులు విద్యార్థులతో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మమేకమైనప్పుడే సత్ఫలితాలను విద్యారంగంలో పొందగలమని శైలకుమారిని ప్రశంసించారు. శాలువా జ్ఞాపికలతో అభినందించారు. ఖమ్మం జిల్లా నుండి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయినిగా చర్చలో పాల్గొని అనేక అంశాలను రాష్ట్ర విద్యాశాఖ అధికారుల దృష్టికి తీసుకొని వెళ్ళిన శైలకుమారిని సత్తుపల్లి ఎంఈఓ ఎన్.రాజేశ్వరరావు, మండల పరిధిలో గల కాంప్లెక్స్ హెచెంలు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు శైలకుమారి కి అభినందనలు తెలిపారు.

# ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం

– ప్రజాస్వామ్యానికి ఓటు ఆయువుపట్టు
– తహశీల్దార్ సంధ్యారాణి





**ప్రజా జ్యోతి చంద్రుగొండ జనవరి 25** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలంలో ఆదివారం జాతీయ ఓటర్ల దినోత్సవం-2026 పురస్కరించుకుని మండల కేంద్రంలో నీ రెవిన్యూ కార్యాలయ ప్రాంగణంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది, స్థానిక యువత, విద్యార్థులతో కలిసి, ర్యాలీ నిర్వహించారు. అనంతరం మానవహారం గా ఏర్పడి నిర్భయంగా కుల మత వర్గాలకు అతీతంగా ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా ఎన్నికల్లో ఓటు వేస్తామని అందరూ కలిసి ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ... భారత ఎన్నికల సంఘం ఆవిర్భవించిన రోజును పురస్కరించుకుని ప్రతి ఏటా ఓటర్ల దినోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 2026 సంవత్సరానికి గాను ఓటు కంటే మిన్న ఏదీ లేదు. నేను ఖచ్చితంగా ఓటు వేస్తాను అనే నినాదంతో ప్రజల్లో చైతన్యం కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. 18 ఏళ్లు నిండిన ప్రతి యువతీ, యువకుడు, ఓటరుగా నమోదు చేసుకోవాలని, ఓటు విలువను గుర్తించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ ఇంచార్జ్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ రఘు, ఏఎస్సై పాపయ్య, కానిస్టేబుల్స్ రాంబాబు, శివ, జూనియర్ అసిస్టెంట్లు, జిపిఓ లు, రెవెన్యూ సిబ్బంది, స్థానిక పౌరులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

### జాతీయ సదస్సు బ్రోచర్‌ను

# ఆవిష్కరించిన మంత్రి శ్రీనివాసరెడ్డి



**నేలకొండపల్లి, జనవరి 25 ప్రజా జ్యోతి:** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కాలేజీ లో మార్చి 6,7 తేదిలలో భౌతిక శాస్త్ర శ్రీ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించనున్న జాతీయ సదస్సు బ్రోచర్ ను రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆవిష్కరించారు. ఆదివారం క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఎకోస్ ఆఫ్ ది పాస్ట్, బీమ్స్ ఆప్ లైట్ ఎక్స్ ప్లోరింగ్ ది సైంటిఫిక్ పినామినా బీహైండ్ తెలంగాణ అర్కిటెక్చర్ అనే అంశం పై మార్చి 6,7 తేది లలో జాతీయ స్థాయి లో సదస్సు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్. ఆలేటి పరంజ్యోతి, ఆకాడమిక్ కో-ఆర్డినేటర్ డాక్టర్ ఎస్. శ్రీనివాసరావు, ఎస్.రమేష్. నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందు డిఎస్పీగా సారంగపాణి



**ఇల్లందు, జనవరి 25, ప్రజాజ్యోతి:** రాష్ట్ర వ్యాప్తంగా ఆదివారం జరిగిన డిఎస్పీల బదిలీలలో భాగంగా హైదరాబాద్ టిజిపీఏ లో ఏసీపీగా విధులు నిర్వహిస్తున్న సాదుల సారంగపాణి ని ఇల్లందు డిఎస్పీగా బదిలీ చేశారు. ప్రస్తుతం ఇల్లందు డిఎస్పీగా పనిచేస్తున్న ఎన్ చంద్రభాను ను హైదరాబాద్ డిజిపి ఆఫీస్ కు బదిలీ చేశారు. సాదుల సారంగపాణి ఇల్లందు పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ, సీఐ గా విధులు నిర్వహించారు.

# గీతా ఆశ్రమంలో ఘనంగా వసంత పంచమి వేడుకలు

మేడ్చల్, జనవరి 25(ప్రజజ్యోతి): మేడ్చల్ కండ్లకోయ లోని గీతా ఆశ్రమంలో వసంత పంచమి వేడుకలు ఘనంగా జరిగాయి. ముఖ్యం గా శ్రీ కృష్ణ సంగీత, నృత్య



పాఠశాల విద్యార్థుల నృత్యాలు చూపరులను ఆకట్టుకున్నాయి. విద్యార్థులు స్కందిని, వైష్ణవి, శ్రేష్ఠ, పరుణ్య, శ్రీనితి, లిఖిత చేసినటు వంటి నృత్యాలు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో రాజ్యలక్ష్మి, జ్యోతి. లత, తదితరులు పాల్గొన్నారు.


## శుభాంశు శుక్లాకు అశోక చక్ర

అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఎస్)ను సందర్శించి తొలి భారతీయుడిగా రికార్డుకెక్కిన గ్రూప్ కెప్టెన్ శుభాంశు శుక్లాకు భారతదేశ అత్యున్నత శౌర్య పురస్కారమైన అశోక చక్ర వరించింది. ఈ నెల 26న దిల్లీలో జరగనున్న గణతంత్ర వేడుకల్లో ఈ అవార్డు ప్రదానం చేయనున్నట్లు తెలుస్తోంది. గత ఏడాది జూన్‌లో శుక్లా అంతరిక్షంలోకి వెళ్లిన రెండో భారతీయుడిగా, యాక్సియమ్-4 మిషన్‌లో భాగంగా ఐఎస్ఎస్‌పై అడుగుపెట్టిన మొదటి వ్యక్తిగా నిలిచారు. గతేడాది నిర్వహించిన యాక్సియం-4 మిషన్‌లో భాగంగా భారత వ్యోమగామి శుభాంశు శుక్లా విజయవంతంగా అంతరిక్ష యాత్ర పూర్తి చేసిన ఘనతను సాధించారు. యాక్సియం-4 మిషన్‌లో భాగంగా పెగ్గీ విట్సన్ (అమెరికా), స్లావోస్జ్ ఉజ్నాన్స్‌కీ-విస్నియెస్కీ (పోలండ్), టిబర్ కపు (హంగరీ)లతో కలిసి ఐఎస్ఎస్‌కు వెళ్లిన శుభాంశు అంతరిక్షంలో అనేక రకాల ప్రయోగాలు చేశారు. ఖగోళంలోని జీరో గ్రావిటీ పరిస్థితుల్లో మానవ కండరాలకు కలిగే నష్టంపై ఆయన అధ్యయనం చేశారు. 'ఖగోళంలో మానవ జీర్ణ వ్యవస్థ ఎలా పనిచేస్తుంది' వంటి అంశంపై ఒక వీడియోను చిత్రీకరించారు. అంతరిక్షంలో వ్యోమగాముల మానసిక ఆరోగ్యంపై కూడా ఆయన అధ్యయనం చేశారు.

## గణతంత్ర వేడుకలకు ముస్తాబైన దేశ రాజధాని

### కట్టుదిట్టమైన భద్రతా వలయం ఏర్పాటు

గణతంత్ర వేడుకలకు దేశ రాజధాని ముస్తాబైంది. ఎర్రకోట వద్ద జరగనున్న వేడుకల నిమిత్తం దిల్లీ పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా వలయాన్ని ఏర్పాటు చేశారు. భద్రత కోసం సుమారు 10,000 మంది పోలీసు సిబ్బందిని మోహరించడమే కాకుండా, మునుపెన్నడూ లేని విధంగా ఏఐ ఆధారిత నిఘా పరికరాలను రంగంలోకి దించారు. ఈ వేడుకకు హాజరయ్యే ప్రతి ఒక్కరి రక్షణను దృష్టిలో ఉంచుకుని ఈ కఠినమైన భద్రతా ప్రోటోకాల్స్‌ను అమలు చేస్తున్నట్లు దిల్లీ అదనపు పోలీస్ కమిషనర్ దేవేశ్ కుమార్ మహ్లా వెల్లడించారు. ఈ ఏడాది భద్రతా ఏర్పాట్లలో టెక్నాలజీ కీలక పాత్ర



పోషించనుంది. క్షేత్రస్థాయిలో ఉన్న పోలీసులకు ఏఐ సాయంతో పనిచేసే ప్రత్యేక కళ్లద్దాలను అందించారు. ఇవి ఫేషియల్ రికగ్నిషన్ సిస్టమ్‌తో అనుసంధానమై ఉంటాయి. ఇవి నేరగాళ్లు, అనుమానితులు, నిందితుల డేటాబేస్‌తో అనుసంధానమై ఉంటాయి. కిక్కిరిసిన ప్రదేశాల్లో కూడా ఎవరైనా అనుమానితులు కనిపిస్తే, ఈ అద్దాల ద్వారా పోలీసులు వారిని వెంటనే గుర్తించడానికి వీలుండేలా ఈ అద్దాలను రూపొందించారు. అలాగే, దిల్లీ పరిసర ప్రాంతాలతో పాటు పరేడ్ జరిగే మార్గాల్లో మొత్తం 3,000కు పైగా హై-టెక్ కెమెరాలను అమర్చారు. వీటిని పర్యవేక్షించడానికి 150 మంది సిబ్బందితో కూడిన 30 కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేశారు. వీటి సాయంతో ఇవి 24 గంటలు నిరంతరం పర్యవేక్షించనున్నారు. ఉత్తర, మధ్య దిల్లీలోని భవనాలపై వేల సంఖ్యలో నిఘా పాయింట్లను ఏర్పాటు చేశారు. ఎత్తైన భవనాలపై నుంచి పోలీసులు నిరంతరం నిఘా ఉంచనున్నారు. అంతేకాకుండా, సరిహద్దు రాష్ట్రాల పోలీసులతో కూడా సమన్వయ సమావేశాలు నిర్వహించి, సమాచారం మార్పిడి, భద్రతపై చర్చించినట్లు అధికారులు వెల్లడించారు. గణతంత్ర వేడుకలు వేళ కేంద్రం భారత అజేయమైన సైనిక శక్తిని ప్రపంచానికి చాటిచెప్పనుంది. ఈ ఏడాది పరేడ్‌లో ఆయుధాలు తొలిసారిగా కనువిందు చేయనున్నాయి. ఈ వేడుకల్లో బ్రహ్మోస్, ఆకాశ్ క్షిపణి వ్యవస్థలు, అత్యాధునిక 'అర్జున్' యుద్ధ ట్యాంకులు, శత్రువులను సుదూరం నుంచే చిత్తుచేసే 'సూర్యాస్త్ర' రాకెట్ లాంచర్ వ్యవస్థను కేంద్రం ప్రదర్శించనుంది. ఉపరితలం నుంచి ఉపరితలానికి 300 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను ఛేదించగల 'సూర్యాస్త్ర' రాకెట్ లాంచర్ వ్యవస్థను మొదటిసారిగా ప్రదర్శించనున్నారు. ఆర్టిలరీ విభాగంలో కొత్తగా ఏర్పాటు చేసిన శక్తిబాన్ రెజిమెంట్ డ్రోన్లు, కౌంటర్-డ్రోన్ వ్యవస్థలను పరేడ్‌లో ప్రదర్శించనున్నారు. కొత్తగా ఏర్పాటైన భైరవ్ లైట్ కమాండో బెటాలియన్ కూడా తొలిసారిగా కవాతులో పాల్గొంటుంది. లద్దాఖ్ ప్రాంతానికి చెందిన జంస్కార్ గుర్రాలు, బాక్ట్రియన్ ఒంటెలు గణతంత్ర వేడుకల్లో భాగం కానున్నాయి. ఈసారి ఆర్మీ తన ప్రదర్శనను ఫేజ్డ్ బ్యాటిల్ అరే ఫార్మేషన్ పద్ధతిలో నిర్వహించనుంది. గత ఏడాది మే నెలలో భారత సైన్యం చేపట్టిన 'ఆపరేషన్ సింధూర్'లో కీలక పాత్ర పోషించిన ఆయుధాల నమూనాలను ఒక ప్రత్యేక ట్యాబ్‌లో ప్రదర్శించనున్నారు. జాతీయ భద్రతా సవాళ్లను భారత్ ఎంత దీటుగా ఎదుర్కొన్నదో ఈ ప్రదర్శన చాటిచెప్పనుంది. ఈ ఆపరేషన్‌లో బ్రహ్మోస్ క్షిపణులు శత్రువుపై విరుచుకుపడగా, ఆకాశ్, ఎస్-400 వ్యవస్థలు రక్షణ కవచంగా నిలిచాయి.

# నాంపల్లి అగ్నిప్రమాదంలో ఐదుగురు మృతి

మొదటిపేజీ తరువాయి..

మార్చురీకి తరలించారు. సహాయక చర్యలను డీసీపీ శిల్పవల్లి పర్యవేక్షించి సిబ్బందికి తగు సూచనలు చేశారు. అయిన వారు విగతజీవులా కనిపించడంతో కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. చిన్నారులు ప్రణీత్, అఖిల్ అమ్మమ్మ, నాన్నమ్మలు లబోదిబోమంటున్నారు. మొన్నటివరకు తమతోనే కలిసి సరదాగా గడిపారని ఇంతలోనే ఇలాజరిగిపోయిందని కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. హబీబీ,ఇంతియాజ్, బీబీల కుటుంబ సభ్యులు శోక సంద్రంలో మునిగిపోయారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం రూ.5లక్షల చొప్పున పరిహారం ప్రకటించింది.శనివారం మధ్యాహ్నం నుంచి నిరంతరాయంగా సహాయక చర్యలు సాగాయి. ఇవాళ ఉదయం సెల్లార్‌లో గుంత తవ్వి రెస్క్యూ బృందంలోనికి వెళ్లారు. ఇందుకోసమే సెల్లార్‌కు జేసీబీ సాయంతో రంధ్రాలు చేశారు. లోపల పొగ అంతా బయటకు వెళ్లిన తరువాత సహాయక బృందాలు సెల్లార్‌లో గాలించాయి. భవనం లోపల చిక్కుకున్నవారిని రక్షించేందుకు సుమారు 200 మంది సిబ్బంది శ్రమించారు. వీరిలో ఎన్డీఆర్ఎఫ్, డీఆర్ఎఫ్, హైడ్రా, ఫైర్, పోలీస్, జీహెచ్ఎంసీ విభాగాల సిబ్బంది ఉన్నారు.అగ్నిప్రమాద బాధితులకు ప్రభుత్వం



రూ.5లక్షల చొప్పున పరిహారం ప్రకటించిందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. అగ్నిప్రమాదం అత్యంత దురదృష్టకరమని, ఘటనలో ఐదుగురు మరణించడం బాధాకరమన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఫర్నీచర్ దుకాణం యజమాని నిర్లక్ష్యం కారణంగానే ప్రమాదం జరిగిందని ఆయన తెలిపారు. మృతుల కుటుంబాలకు అన్ని విధాల ఆదుకుంటామని తెలిపారు.అంతకుముందు భవనంలో చిక్కుకుపోయిన తమ వారి ఆచూకీ చెప్పాలంటూ ఐదుగురు బాధితుల బంధువులు ఆందోళనకు దిగారు. ఓ దశలో వారు గోడ పగులగొట్టి లోనికి వెళ్లేందుకు ప్రయత్నించారు. పోలీసులు, అధికారులు వారిని అతికష్టంగా నిలువరించి నచ్చచెప్పారు. సెల్లార్‌లో దట్టంగా పొగ వ్యాపించడంతో సహాయచర్యలకు ఆటంకం కలుగుతోందని వివరించారు.

మరోవైపు నిన్నటి నుంచి మంటలతో భవనం దృఢత్వంపై అధికారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. భవనం దృఢత్వాన్ని పరిశీలించేందుకు ఘటనాస్థలికి జేఎన్టీయూ ఇంజినీరింగ్ బృందం రానుంది. వారు భవనాన్ని తనిఖీ చేసి నివేదిక ఇవ్వనున్నారు.ర్నీచర్ షాప్ యాజమానికి భవనంలోని రెండు సెల్లార్లలో భారీగా ఫర్నిచర్‌ను నిల్వ ఉంచడం వలన ప్రమాదం తీవ్రత పెరిగిపోయిందని పోలీసులు, ఫైర్ సెఫ్టీ అధికారులు భావిస్తున్నారు. పార్కింగ్ కోసం ఉపయోగించాల్సిన సెల్లార్లలో ఫర్నిచర్ ఎందుకు నిల్వచేయాల్సి వచ్చింది ఇందుకు అనుమతి ఉందా అనే కోణంలో విచారణ జరుపుతున్నారు. భవనం సెల్లార్‌లో మంటలు ఎలా వ్యాపించాయి కారణాలేంటి? అనే అంశాలపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. నిబంధనలు పాటించకపోవడం వల్లనే ఇలాంటి ప్రమాద ఘటనలు చోటుచేసుకుంటున్నాయని అగ్నిమాపక దళం డీజీ విక్రమ్‌మాన్ సింగ్ తెలిపారు.

# సాక్షాత్తు దొంగే రేవంత్ రెడ్డి

మొదటిపేజీ తరువాయి..

కుంభకోణాన్ని సమర్థించుకునేందుకు సంబంధం లేనీ కాగితాలతో మసిపూసి మారేడు కాయ చేశారు' అని తప్పుబట్టారు. 'సైనిక్ స్కూల్‌లో బట్టలు ఆరబెట్టే మిషన్ కోసం పెట్టిన నిబంధనను తెచ్చి రూ.వేల కోట్ల సింగరేణి ఓబీ కాంట్రాక్టులకు ముడిపెట్టడం హాస్యాస్పదం. ఇది ప్రజలను తప్పుదోవ పట్టించడమే' అని మాజీ మంత్రి హరీశ్ రావు స్పష్టం చేశారు. సింగరేణి కుంభకోణంపై బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యాలయం తెలంగాణ భవన్‌లో మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు కీలక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చారు. 'జనవరిలో సైట్ విజిట్ లేకుండా 7 శాతం తక్కువకు టెండర్లు ఖరారైతే మే నెలలో ఆ నిబంధన పెట్టి అంచనా రేట్ల కంటే ఎక్కువకు ఎందుకు కట్టబెట్టారు?' అని ప్రశ్నించారు. 'సింగరేణికి వచ్చిన రూ.6,900 కోట్ల లాభాలను దాచిపెట్టి కార్మికుల బోనస్‌లో కోత విధించారు. ఆ డబ్బును రేవంత్ రెడ్డి తన సోకులకు, ఢిల్లీకి కప్పం కట్టడానికి వాడుకుంటున్నారు' అని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు ఆరోపించారు. 'కాంగ్రెస్ పాలనలో జాబ్ క్యాలెండర్ లేదు కానీ.. రేవంత్ రెడ్డి కుంభకోణాల క్యాలెండర్ మాత్రం పక్కాగా అమలవుతోంది. ఈ మొత్తం కుంభకోణంపై తక్షణమే సిట్టింగ్ జడ్జి లేదా సీబీఐ విచారణ



జరిపించాలి' అని మాజీ మంత్రి హరీశ్ రావు డిమాండ్ చేశారు. 'రేవంత్ రెడ్డి దొంగ, రేవంత్ రెడ్డి బావమరిది ఈ కుంభకోణంలో మొదటి లబ్ధిదారుడు. సాక్షాత్తు ముఖ్యమంత్రే ఈ అవినీతికి సూత్రధారి, పాత్రధారి అని మేం చెప్తుంటే... ఇంకా రేవంత్ రెడ్డితో మాట్లాడితే ఏం వస్తుంది?' అని ప్రశ్నించారు. బొగ్గు కుంభకోణంపై స్పష్టమైన సమాధానం ఇవ్వకుండా మాటల గారడీతో, నాలుగు కాగితాలు చూపి మసిపూసి మారేడు కాయ చేసే ప్రయత్నం భట్టి విక్రమార్క చేశారని మాజీ మంత్రి హరీశ్ రావు విమర్శించారు. సైట్ విజిట్ సర్టిఫికెట్‌పై భట్టి విక్రమార్క అబద్ధాలను వండి వార్చారని తెలిపారు. 'సింగరేణి కాలరీస్ అనేది తెలంగాణ ప్రజల ఆస్తి. ఇది ఏ ఒక్క మంత్రికో, ప్రభుత్వానికో, కొద్దిమంది కాంట్రాక్టర్లకో చెందిన సంస్థ కాదు. సింగరేణిలో పారదర్శకత, పోటీ, న్యాయం అనే మౌలిక సూత్రాలతో నడుస్తున్నది. సింగరేణి టెండర్ ప్రక్రియను చూస్తే ఈ మూడు సూత్రాలకు మంగళం పాడారు అని స్పష్టమవుతున్నది' అని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ విధానాలన్నీ పక్కనపెట్టి అవసరమైన చోట వారి అనుకూలమైన విధానాలను మార్చుకున్నారని ఆరోపించారు. సింగరేణి కుంభకోణానికి ఎవరు బాధ్యులు? ఎంత నష్టం జరిగింది? లబ్ధి పొందిన వారు ఎవరు? ఈ మూడు కీలక ప్రశ్నల్లో ఒక్కదానికైనా భట్టి విక్రమార్క సమాధానం చెప్పకుండా దాటివేశారు' అని మాజీ మంత్రి హరీశ్ రావు విమర్శించారు. 'సింగరేణి కుంభకోణంపై దేశవ్యాప్తంగా చర్చ జరుగుతున్నది. రేవంత్ రెడ్డి, ఆయన బావమరిది బాగోతం బయటపడకుండా కాపాడే ప్రయత్నం భట్టి విక్రమార్క చేస్తున్నారు. రేవంత్ రెడ్డిని బొగ్గు కుంభకోణం నుంచి బయటపడేసేందుకు విఫల ప్రయత్నాలు చేస్తున్నారు. తమ అనుయాయులకు టెండర్లు దక్కేలా విధానాలు మార్చారు' అని ఆరోపించారు. '2025 మే తర్వాత ఓబీ రిమూవల్ కాంట్రాక్టర్లకు ఏ టెండర్ వచ్చినా.. సైట్ విజిట్ సర్టిఫికెట్ ఎవరికి ఇవ్వాలన్నా ఈయనే రింగ్ మాస్టర్ సృజన్ రెడ్డి. ఇంత స్పష్టంగా నేను బయటపెట్టినా కూడా కుంభకోణం జరగలేదని భట్టి గారు బుకాయించడం శోచనీయం. ఒక నైని గోల్డ్ బ్లాక్ టెండర్ రద్దు చేయడమే కాదు సైట్ విజిట్ సర్టిఫికెట్ తో ఖరారైన టెండర్లన్నీ రద్దు చేయాలి' అని మాజీ మంత్రి హరీశ్ రావు డిమాండ్ చేశారు. 'సైట్ విజిట్ సర్టిఫికెట్ అనేది లోపభూయిష్టమైనది. ఇందులో అవినీతి జరుగుతున్నదని స్పష్టంగా ప్రజలకు అర్థమైంది. మీకు పారదర్శకత్వం ఉంటే, నిజాయితీ ఉంటే సైట్ విజిట్ సర్టిఫికెట్ మీద జరిగిన ఓబీ వర్క్స్, సోలార్ పవర్ ప్లాంట్స్, మిగతా అన్ని టెండర్లను క్యాన్సిల్ చేయాలి' అని కాంగ్రెస్ ప్రభుత్వానికి హరీశ్ రావు సవాల్ చేశారు.

# ఓటర్లు ప్రజాస్వామ్యానికి ఆత్మ

మొదటిపేజీ తరువాయి..

నగరం వారిని అభినందించడానికి ఐక్యంగా ఉండాలి. యువ ఓటర్లను ప్రోత్సహించి ఓటు వేసేలా చేయడం ద్వారా అవగాహన పెరుగుతుంది. కనుక 18 ఏళ్లు నిండిన తర్వాత యువత ఓటరుగా నమోదు చేసుకోవాలని ప్రధాని మోదీ సూచించారు.నదుల గురించి మోదీ మాట్లాడుతూ.. ఉత్తరప్రదేశ్‌లోని అజమ్‌గఢ్ గుండా ప్రవహించే తంసా నదికి ప్రజలు కొత్త జీవితాన్ని ఇచ్చారని అన్నారు. అయోధ్యలో ఉద్భవించి గంగానదిలో కలిసే ఈ నది ఒకప్పుడు ఈ ప్రాంత ప్రజల జీవనానికి కేంద్రబిందువుగా ఉండేది. అయితే, కాలుష్యం నది ప్రవాహానికి అంతరాయం కలిగించింది. స్థానికులు తంసా నదిని పునరుద్ధరించడానికి ప్రచారాన్ని ప్రారంభించారు. నదిని శుభ్రం చేయడం, దాని ఒడ్డున ఫలాలను ఇచ్చే చెట్లను నాటుతున్నారు. స్థానిక ప్రజలు ఈ పనిలో పాల్గొని నది కోసం శ్రమించి పనిని విజయవంతం చేస్తున్నారని మోదీ కొనియాడారు.ప్రపంచంలో భారతదేశం నేడు మూడవ అతిపెద్ద స్టార్టప్ పర్యావరణ వ్యవస్థగా అవతరించిందని ప్రధాని మోదీ అన్నారు.



స్టార్టప్ ఇండియా యొక్క ఈ అద్భుతమైన ప్రయాణంలో హీరోలు మన యువ స్నేహితులు. వారి కంఫర్ట్ జోన్ల నుండి బయటపడటం ద్వారా వారు చేసిన ఆవిష్కరణలు చరిత్రలో నమోదు అవుతున్నాయి. AI, స్పేస్, న్యూక్లియర్ ఎనర్జీ, సెమీకండక్టర్స్, మొబిలిటీ, గ్రీన్ హైడ్రోజన్, బయోటెక్నాలజీ, మీరు దానిని పేరు పెట్టండి, మరియు ఆ రంగంలో పనిచేసే భారతీయ స్టార్టప్‌ను మీరు కనుగొంటారు.2026 సంవత్సరంలో తొలి "మన్ కీ బాత్" కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం జిల్లా ప్రజలపై ప్రశంసల జల్లులు కురిపించారు. ఈరోజు (జనవరి 25) మన్‌కీ బాత్‌లో భాగంగా ప్రధాని మోదీ పలు అంశాలను ప్రస్తావిస్తూ దేశ ప్రజలకు సందేశం ఇచ్చారు. ఇది 2026 సంవత్సరంలో తొలి "మన్ కీ బాత్" అని ప్రధాని మోదీ పేర్కొన్నారు. రేపు, జనవరి 26న యావత్ భారతావని గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటుంది. ఆ రోజున మన దేశంలో రాజ్యాంగం అమల్లోకి వచ్చింది. జనవరి 26న మన రాజ్యాంగ వ్యవస్థాపకులకు నివాళులు అర్పించే అవకాశాన్ని కల్పిస్తుంది.ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం జిల్లా గురించి మన్‌కీ బాత్ లో మోదీ ప్రస్తావించారు. అనంతపురం తీవ్రమైన కరువుతో ఇబ్బంది పడుతోందని, అక్కడ నేల కారణంగా, నదుల ప్రవాహం లేని కారణంగా నీటి కొరతకు దారితీసిందన్నారు. ఈ సమస్యను పరిష్కరించడానికి, స్థానికులు జలాశయాలను పునరుద్ధరించే కార్యక్రమం చేపట్టారు. ఏపీ ప్రభుత్వ మద్దతుతో, "అనంత నీరు రక్షణ ప్రాజెక్ట్" ప్రారంభించారు. ఈ ప్రయత్నం ఫలితంగా 10 కి పైగా జలాశయాలను పునరుద్ధరించారు. 7,000 కి పైగా చెట్లు నాటారని మోదీ పేర్కొన్నారు. వర్షపాతం తక్కువగా ఉండటంతో ప్రజలు నీటి సమస్య ఎదుర్కొంటుంటారని.. అయితే జిల్లా ప్రజలు ఎంతగానో శ్రమించి జలాశయాలను పునరుద్ధరించేకోవడం ఇతర ప్రాంతాలకు నిదర్శనమని ప్రశంసించారు.

# నైనీ సమస్యను పరిష్కరిస్తాం

మొదటిపేజీ తరువాయి..

నేతలతో భేటీ అయ్యారు. అనంతరం కొత్తగూడెం క్లబ్‌లో జరిగిన బీజేపీ మునిసిపల్ ఎన్నికల విజయసంకల్ప సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ సింగరేణి కార్మికుల రక్తం తాగుతున్నాయని మండిపడ్డారు. కేసీఆర్ కుటుంబమంతా సింగరేణిని దోచుకుందని ఆరోపించారు. బ్యాంకుల నుంచి అప్పు తెచ్చి కార్మికులకు జీతాలిచ్చే పరిస్థితికి కేసీఆర్ అవినీతి



పాలనే కారణమని విమర్శించారు. ఫుట్‌బాల్ ఆటగాడు మెస్సీ వస్తే రూ.10 కోట్లు సింగరేణి నుంచి ఖర్చు పెట్టారని, ఫుట్‌బాల్‌కు సింగరేణికి ఏం సంబంధమని ప్రశ్నించారు. సంస్థకు చెందిన రూ.51 కోట్లను ప్రభుత్వం వాడుకొని తిరిగి ఇవ్వకపోవడంతో సింగరేణి ఆర్థిక సంక్షోభంలోకి వెళ్లిందన్నారు. సింగరేణి ప్రైవేటీకరణ జరుగుతోందని కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారని, అది ఎప్పటికీ జరగదని కిషన్‌రెడ్డి అన్నారు. సింగరేణిలో ఖర్చు తగ్గించుకుని, ఉత్పత్తిని పెంచుకోవాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. 35వేల మంది కాంట్రాక్టు కార్మికుల జీతాలు పెంచడంతోపాటు, సింగరేణికి రావాల్సిన బకాయిల వసూళ్ల విషయంపై ముఖ్యమంత్రికి లేఖ రాస్తానని హామీ ఇచ్చారు. కాగా, ఖమ్మం ఎంపీ రఘురామరెడ్డి కొత్తగూడెంలో విమానాశ్రయ ఏర్పాటు అంశంపై కిషన్‌రెడ్డితో చర్చించారు. కోల్ ఇండియా తరహా వేతన చట్టాన్ని అమలు చేయాలని కాంట్రాక్ట్ కార్మిక సంఘాల నాయకులు కిషన్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఎక్కడిక్కడ తెలంగాణను దోచుకున్నారని కిషన్‌రెడ్డి విమర్శించారు.

# జన సంద్రమైన మేడారం

మొదటిపేజీ తరువాయి..

జంపన్న వాగులో పుణ్య స్నానాలు ఆచరించి వన దేవతలకు చీర, సారె, పసుపు, కుంకుమలు సమర్పించి బంగారం మొక్కులు చెల్లించుకుంటున్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన పార్కింగ్ స్థలంలోనే కాకుండా అడవుల్లో మేకలు, కోళ్లను కోసుకొని చెట్ల కింద విడిది ఏర్పాటు చేసుకుంటున్నారు. అటవీ ప్రాంతంలో స్వచ్ఛమైన ప్రకృతి అందాలను ఆస్వాదిస్తూ సంతోషంగా కుటుంబాలతో సేద తీరుతున్నారు. భక్తులు బస్సులు, కార్లు, డీసీఎంలు ఇలా ప్రైవేటు వాహనాల్లో ఒకేసారి రావడంతో తాడ్వాయి-మేడారం దారిలో ట్రాఫిక్ ఏర్పడి నెమ్మదిగా కదులుతున్నాయి. మరో రెండు రోజుల్లో వనదేవతల మహాజాతర వైభవంగా ప్రారంభం కానుంది. జాతరకు ముందే భక్తుల రద్దీ యథావిధిగా కొనసాగుతూనే ఉంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు అమ్మవారి గద్దెలను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర్, ఎస్పీ సుధీర్ రాంనాథ్ రేయింబవళ్లు అక్కడే ఉండి ఏర్పాట్లను పరిశీలిస్తున్నారు. క్యూలైన్లలో భక్తులు ఇబ్బందులు పడకుండా అధికారులు చర్యలు చేపట్టారు. జాతరకు వచ్చే బాలింతలు పిల్లలకు పాలిచ్చేందుకు ప్రత్యేక గదులను ఏర్పాటు చేశారు. జంపన్నవాగు పొడువునా వాటర్ ట్యాపులు, మహిళలు దుస్తులు మార్చుకునేందుకు ప్రత్యేక గదులను ఏర్పాటు చేశారు. వాగులో జలాలు కలుషితం కాకుండా నిరంతరం క్లోరినేషన్ చేపడుతున్నారు. ఇక మేడారంలో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన ఆర్టీసీ బస్టాండ్‌ను మంత్రి సీతక్కతో కలిసి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. మహా జాతరకు భక్తుల రద్దీ మరింత పెరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో 4 వేల స్పెషల్ బస్సులను రాష్ట్ర నలుమూలల నుంచీ నడుపుతున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. అవసరాన్ని బట్టి బస్సులు సంఖ్యను పెంచేందుకు రవాణా శాఖ సిద్ధంగా ఉందని వెల్లడించారు. మహాజాతరకు వచ్చే మహిళలు ఉచిత బస్సులను వినియోగించుకోవాలని మంత్రి సీతక్క పిలుపునిచ్చారు. మహాజాతరకు మరో రెండు రోజులే సమయం ఉండడంతో అధికారులు తుది ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. పారిశుధ్య నిర్వహణ నుంచి నిరంతర నీటి సరఫరా వరకూ ఎక్కడా ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967